RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 323 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, ఫిబ్రవరి, 26, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

కాంగ్రెస్ మాజీ ఎంపీకి

## జీవిత ఖైదు

సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో సంచలన తీర్పు..



తెలంగాణ పత్రిక బ్యూరో : ఫిబ్రవరి25 ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ఢిల్లీ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు విధించింది. మరణ శిక్షను కోర్టు తిరస్కరించింది.అల్లర్ల సమయంలో సరస్వతీ విహార్ ప్రాంతంలో జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్‌ను హతమార్చారన్న కేసులో ఇటీవల దోషిగా తేల్చిన కోర్టు, మంగళవారం శిక్ష ఖరారు చేసింది.సజ్జన్ కుమార్,ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఈ కేసులు కాకుండా,ఆయనపై మరో రెండు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య అనంతరం చెలరేగిన సిక్కు వ్యతిరేక అల్లర్లలో సజ్జన్ కుమార్ కేవలం భాగస్వామి మాత్రమే కాదని,అతడు ఒక బృందానికి నాయకత్వం వహించినట్లు కోర్టు ప్రాథమికంగా నిర్ధారించింది.



సీఎం రేవంత్ రెడ్డి సభలు

## గ్రాండ్ సక్సెస్

- పట్టభద్రుల్లో విశ్వాసం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
- నరేందర్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకనే
- నలు దిక్కులా కప్పేసిన కాంగ్రెస్ దండు
- పట్టభద్రుల్లో బలంగా పాతుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రసంగాలు
- చేసింది ధైర్యంగా చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని రికార్డులు బ్రేక్ చేసిన రేవంత్

12లో..

## మఖానా సూపర్ ఫుడ్..



- తనకు ఇష్టమైన 'సూపర్ ఫుడ్' గురించి చెప్పిన ప్రధాని మోదీ
- మఖానా అహారంలో భాగమయ్యేలా చూసుకుంటానని వెల్లడి
- దేశ వ్యాప్తంగా చాలా మంది ప్రజల అల్పాహారం మఖానా

**భాగల్‌పుర్,ఫిబ్రవరి,25:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకు ఇష్టమైన సూపర్ ఫుడ్ గురించి వివరించారు. బీహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తనఆహారపు అలవాట్ల గురించి మోదీ వివరించారు. మఖానా (తామర విత్తనాలు) సూపర్ ఫుడ్ అని అన్నారు. అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని పేర్కొన్నారు. తాను365 రోజుల్లో 300రోజులు మఖానాను అహారంలో భాగంగా చేసుకుంటానని చెప్పారు. దేశ వ్యాప్తంగా కూడా చాలా మంది ప్రజలు అల్పాహారంగా మఖానాను తీసుకుంటున్నారన్నారు.
అందుకు అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కోసం బీహార్‌లో మఖానా బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన విషయాన్ని ప్రధానిమోదీ గుర్తు చేశారు. మఖానా బోర్డు ప్రకటించినందుకు కృతజ్ఞతగా, సభలో ప్రధాని మోదీని మఖానాతో తయారు చేసిన దండతో సత్కరించారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

27న టీచర్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్



తెలంగాణపత్రిక బ్యూరో,ఫిబ్రవరి25: కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రు లు,టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది.గత 15 రోజులుగా ప్రచారాన్ని హెూరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంది.పట్టభద్రుల స్థానంలో బీజేపీ,కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ట్రయాంగిల్ వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారం చేశారు పార్టీ అగ్రనేతలు,కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా, బీజేపీ అభ్యర్థికి మద్దతుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ పలువురు ఎంపీలు,ఎ మ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3, 55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అధికారులు. ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## జయలలిత 77వ జయంతి

పోయస్ గార్డెన్ లోని ఆమె నివాసానికి వెళ్లి నివాళి అర్పించిన రజనీ
జయ కీర్తి ప్రతిష్టలు కలకాలం నిలిచిపోతాయని వ్యాఖ్య..



చెన్నై,ఫిబ్రవరి,25: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలిత 77వ జయంతి సందర్భంగా నిన్న చెన్నైలోని పోయస్ గార్డెన్‌లో ఉన్న ఆమె నివాసానికి సూపర్ స్టార్ రజనీకాంత్ వెళ్లారు. ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జయలలిత మేనకోడలు, మేనల్లుడితో ఆయన కాసేపు ముచ్చటించారు. అనంతరం మీడియాతో రజనీకాంత్ మాట్లాడుతూ... సినీ పరిశ్రమలో జయలలిత ఎంతో బిజీగా ఉన్నప్పుడే ఆమెతో నటించే అవకాశం తనకు వచ్చిందని చెప్పారు.

సరిహద్దు అధికారులకు

## వీసాలు రద్దు..

కెనడా కీలక నిర్ణయం..

వేలాదిమంది భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి,25: కెనడా తన ఇమిగ్రేషన్ నిబంధనల్లో చేసిన కీలక మార్పులు వేలాదిమంది భారతీయ విద్యార్థులపై ప్రభావం చూపనున్నాయి. కెనడా తాజా 'ఇమిగ్రేషన్ అండ్ రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్' జనవరి 31 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిబంధనల ప్రకారం సరిహద్దు అధికారులకు ఎలక్ట్రిక్ ట్రావెల్ ఆథరైజేషన్ (ఈటీఏఎస్), తాత్కాలిక రెసిడెంట్ వీసా (టీఆర్‌వీఎస్) వంటి తాత్కాలిక రెసిడెంట్ డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం వచ్చింది. ఈ కొత్త నిబంధనలతో భారత్ సహా విదేశీ విద్యార్థులు, ఉద్యోగులు,తాత్కాలిక రెసిడెంట్ విజిటర్లు తీవ్ర ఇబ్బందులు పడనున్నారు. భారతీయ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఎక్కువగా కెనడాను ఎంచుకుంటారు. భారత విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం కెనడాలో 4.27 లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. సవరించిన నిబంధనలు కెనడా ఇమిగ్రేషన్ బోర్డర్ అధికారులకు మరిన్ని అధికారాలు కల్పించాయి. వీరు ఈటీఏఎస్, టీఆర్‌వీఎస్, వర్క్ పర్మిట్లు, స్టడీ పర్మిట్లను ప్రత్యేక పరిస్థితుల్లో రద్దు చేయవచ్చు. అంటే, తప్పుడు సమాచారం ఇచ్చారని, క్రిమినల్ రికార్డు ఉందని, లేదంటే గడువు ముగిసిన తర్వాత వారు కెనడా విడిచి వెళతాడన్న నమ్మకం లేనప్పుడు సరిహద్దు అధికారులు వారిని అనర్హులుగా ప్రకటించవచ్చు. కెనడా తాజా నిర్ణయంతో దాదాపు 7 వేల అదనపు తాత్కాలిక రెసిడెంట్ వీసాలు వర్క్ పర్మిట్లు, స్టడీ పర్మిట్లు రద్దయ్యే అవకాశం ఉంది. విదేశీయులు, ముఖ్యంగా భారతీయుల పర్మిట్లు రద్దయితే చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## కుప్పకూలిన బ్రిడ్జి..

## దక్షిణ కొరియాలో ఇద్దరి మృతి


నలుగురు కార్మికులకు గాయాలు - మరో ముగ్గురి ఆచూకీ కోసం గాలింపు

శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని అనుమానం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,25:** దక్షిణ కొరియాలో నిర్మాణంలో ఉన్న ఓ బ్రిడ్జి అకస్మాత్తుగా కూలిపోయింది. ఈదు ర్ఘటనలో ఇద్దరు కార్మికులు మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమ యంలో అక్కడ పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు గల్లం తయ్యారు. వారి ఆచూకీ కోసం రెస్క్యూ బృందాలు శిథి లాల కింద గాలిస్తున్నారు. బ్రిడ్జి కూలుతున్న దృశ్యాలు అక్కడున్న ఓ కారులోని డ్యాష్ బోర్డు కెమెరాలో రికార్డయ్యాయి. కొరియా స్థానిక మీడియా సంస్థలు ఈ వీడియోను ప్రసారం చేశాయి.



## ఎయిర్‌పోర్ట్స్ అథారిటీలో అసిస్టెంట్ జాబ్స్



**తెలంగాణ పత్రిక బ్యూరో,ఫిబ్రవరి25:** ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో భారీ వేతనంతో పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) వెస్టర్న్ రీజియన్ పరిధిలోని నాన్-ఎగ్జిక్యూటివ్ (సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్) పోస్టుల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ రిక్రూట్మెంట్ ద్వారా మొత్తం 206 పోస్టులను భర్తీచేయనున్నారు. భర్తీ కానున్న పోస్టుల్లో సీనియర్ అసిస్టెంట్ (అధికారిక భాష)2, సీనియర్ అసిస్టెంట్ (ఆపరేషన్స్)4,సీనియర్ అసిస్టెంట్ (ఎలక్ట్రానిక్స్) 21,సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్)11,జూనియర్ అసిస్టెంట్ (ఫైర్ సర్వీసెస్) 168 పోస్టులున్నాయి.సీనియర్ అసిస్టెంట్ పోస్టులకుపోటీపడే అభ్యర్థులుసంబంధిత రంగంలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. జూనియర్అసిస్టెంట్ (ఫైర్‌సర్వీసెస్) పోస్టులకు పోటీపడేవారు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. చెల్లుబాటు అయ్యేడ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.అభ్యర్థులు మార్చి 24,2025నాటికి గరిష్టంగా 30సంవత్సరాలవయసు కలిగిఉండాలి.ఈ పోస్టులకురాతపరీక్ష,డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగాఎంపిక చేస్తారు.


## తెలుగు తప్పనిసరి..

సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి
పాఠశాలల్లో తెలుగును తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
తొమ్మిదో తరగతికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు
పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు

హైదరాబాద్,ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించా లని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లోనూ తెలుగును తప్ప నిసరిగా బోధించాలని ఆదేశించింది. తొమ్మిదో తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడా లని విద్యాశాఖకు సూచించింది.

## బెంగళూరులో ఘోరం..!

- ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాలికపై కానిస్టేబుల్ అత్యాచారం..
- హెూటల్ కు తీసుకెళ్లి, మద్యం తాగించి ఘోరం
- వీడియోలతో బెదిరింపులకు పాల్పడ్డ కానిస్టేబుల్
- పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసిన పోలీసులు



**చెన్నై,ఫిబ్రవరి,25:** ఓ యువకుడు తనపై అత్యాచారం చేశాడని, న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ కు వెళ్లిందో బాలిక. ఫిర్యాదు తీసుకుని చర్యలు తీసుకోవాల్సిన కానిస్టేబుల్ ఆమెపై అత్యాచారం చేసిన ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. ఆ దారుణాన్ని వీడియో తీసి బ్లాక్ మెయిల్ చేయడంతో ఎవరికీ చెప్పుకోలేక కుమిలిపోయిందా బాలిక. గతేడాది జులైలో జరిగిన దారుణం తాజాగా బాధితురాలి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు యువకుడితో పాటు కానిస్టేబుల్‌పై పోక్సో కేసు నమోదు చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.
బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. స్నేహం పేరుతో దగ్గరైన విక్కీ అనే యువకుడు తనపై పలుమార్లు అత్యాచారంచేశాడని బాధిత బాలిక మైకో లేఔట్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లింది.
ఈ క్రమంలో ఆ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహి స్తున్న అరుణ్ సదరు బాలికకు సహాయం చేస్తానని నమ్మబలికాడు.
అనంతరం మాయమాటలు చెప్పి, ఓ హెూటల్‌కుతీసుకువెళ్లి మద్యం తాగించాడు.
ఆ మ త్తులో బాలికపై అఘాయిత్యం చేశాడు. ఆపై వీడియోలు తీసి ఈ దారుణాన్ని ఎవరికైనా చెబితే వాటిని ఇంటర్ నెట్‌లో పెడతానంటూ బెదిరించాడు.
దీంతో బాలిక భయాందోళనలకు గురై మౌనంగా ఉండిపోయింది. గతేడాది జులైలో ఈ దారుణం జరగగా ఇటీవల బాధితురాలు ఆ విషయాన్ని తన తల్లికి చెప్పింది. దీంతో మైకో లేఔట్ పోలీస్ స్టేషన్ లో బాధితురాలి తల్లి ఫిర్యాదుచేసింది. ఈఫిర్యాదు ఆధారంగా ప్రాథమికవిచారణ జరిపిన పోలీసులు విక్కీతో పాటుకానిస్టేబుల్ అరుణ్‌ను అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు.



అధికారులకు, పాఠకులకు, ప్రకటన కర్తలకు, బందుమిత్రులకు, మరియు శ్రేయోభిలాషులకు

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

- ఎడిటర్: తెలంగాణ పత్రిక

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణి

- ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు తప్పకుండ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ కోర్డినేటర్లు సాకి ఆనంద్, షాబోద్దీన్



చిన్నకోదూరు, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చిన్నకోదూరు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్గా వచ్చినటువంటి సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ కలిసి పట్టభద్రుల ఓటర్ లిస్టులు 25 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు 27వ తేదీ రోజున ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఓటు హక్కు కలిగి వున్నా ప్రతి పట్టభద్రులు తప్పకుండ వేయాలని కోరారు. ఓటు వేసే ముందు ఓటర్లకు ఏమన్నా సందేహాలు ఉంటే పోలింగ్ స్టేషన్ వద్ద అందుబాటులో వున్నా మా కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, వాసరి అజయ్, జిల్లా కార్యదర్శి జెల్ల అజయ్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు, నక్క రాజు, తాళ్లపల్లి రాజు, బర్ల స్వామి, ఎగుర్ల రాములు,బత్తుల మల్లేశం, కూన శ్రీను నాయకులు కనకరాజు, నముండ్ల వినోద్, కొమ్ము రాజు, మిట్టపల్లి మహేష్, కోనేటి కరుణాకర్, అరుకలా శ్రీకాంత్, జంగిటి బాల్ రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడు పెన్నులు పంపిణీ




నల్లబెల్లి ఫీబ్రవరి 25 (తెలంగాణ పత్రిక): నల్లబెల్ల మండల కేంద్రములోని కె జి బి వి పాఠశా స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశములో, సామాజిక వేత్త, తెలంగాణ విద్యావంతుల ఐక్య వేదిక అధ్యక్షులు భట్టు సాంబయ్య , కె జి బి వి పాఠశాలలో పదోవ వ తరగతి విద్యార్థినులు మార్చిలో నిర్వహించబడే పరీక్షలలోకి ఉత్తమ ఫలితాలు సాధించి, తల్లిదండు లకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుతూ, 34 మంది విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు నల్లబెల్లి మండల తహశీల్దారు ముప్పు కృష్ణ మండల ఆర్ ఐ కార్తీక్ చేతుల మీదుగా పంపిణి చేసారు. డ్రో భట్టు సాంబయ్య పేద విద్యార్థినులకు చేయూత అందించి తను దాతృత్యాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయ బృందం పాల్గొని సాంబయ్య గారిని అభినందించారు.

## అందుగులపల్లిలో ఓ రైతు అనుమానస్పద స్థితిలో మృతి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి25 తెలంగాణ పత్రిక:ఓ రైతు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండల పరిధిలోని అందుగులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన గణేష్ (35)అనే రైతు సోమవారం ఇంటి నుండి పొలం వద్దకు వెళుతున్నాను చెప్పి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా పొలం ప్రక్కనే ఉన్న చెరువు గట్టుపై చెప్పులు చూసి చెరువులో గాలించగా గణేష్ మృతదేహం కనిపించడంతో బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ మార్చడానికి తరలించారు

## కల్లుదుకాణంపై టాస్క్ ఫోర్స్ దాడులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి: -25నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో కల్లుబట్టీపై దాడులు చేసినట్లు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య పేర్కొన్నారు. మూడో పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠేశ్వర్ కల్లుడిపోలో వెయ్యి లీటర్ల నాసిరకం కల్లును గుర్తించి సీజ్ చేశామని చెప్పారు. అనంతరం డిపో నిర్వాహకుడు బండారు రవిగౌడ్ ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మందమర్రి 18వ వార్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలోని 18వ వార్డులో ఈరోజు చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం, వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం, వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలఫోర్స్ డా" నరేందర్ రెడ్డి వుట్కూరి గెలిపే లక్ష్యంగా 18వ వార్డ్ లో ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ఓటు వేసేందుకు అప్లై చేసుకున్న పట్టభద్రుల ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు అలఫోర్స నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)మందమర్రి మండలం దుబ్బ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీవచ సేవ సంస్థ ఆధ్వర్యంలో మణికంఠ మెటల్ మర్చంట్( మందమర్రి పాత బస్టాండ్) యజమాని అగుల్ల తిరుమలేష్ సహకారంతో విద్యార్థులకు భోజనం ప్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ అందజేశారు. . ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల కోసం తమ సంస్థ పనిచేస్తుందని తెలిపారు.తమకు సహకారం అందించిన తిరుమలేష్ ను ఆయన అభినందించారు.

## మార్చి 9 న జననేత కాసాని ఐలయ్య సంస్మరణ సభ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక) మార్చి 9 వ తేదీన పీడిత ప్రజల ప్రియతమ నేత అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేనీ సుదర్శన్ రావు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించిన వ్యక్తి కాసాని అని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జిల్లా నాయకుడిగా పార్టీ నిర్మాణానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. ప్రత్యేకించి ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహించి వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాసాని కృషి మరువలేనిది అని కొనియాడారు. కా మ్రేడ్ కాసాని జీవితం ఆయన వ్యక్తిత్వం కమ్యూనిస్టు నాయకుడిగా ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపిన జీవిత విశేషాలను నేటి తరానికి వివరించడం భవిష్యత్ లో కాసాని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి సన్నద్ధం చేయడానికి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అఖిలభారత మరియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతారనీ అన్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఈదురుగాలులు అకాల వర్షాలు కారణంగా పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని,అధికారులు క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించి నష్ట పరిహారం అంచనా వేయాలని కోరారు.తిరిగి పంట వేయడానికి అవసరమైన పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజె రమేష్ ఎం జ్యోతి ఎంబి నర్సారెడ్డి లిక్కి బాలరాజు కారం పుల్లయ్య రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ కొండపల్లి శ్రీధర్ యస్ సి నభి దొడ్డా రవి పద్మ వీర్ల రమేష్ గడ్డం స్వామి భూక్యా రమేష్ యాస నరేష్ సాంబశివ మొరాంపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి

### ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్




కొండపాక, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పిలుపు మేరకు గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రచారం చేయడం జరిగిందని జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రంలో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, ఎర్ర బిక్షపతి, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను, నాయకులు కిషన్, సంజీవ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా పోలీసులు రికవరీ చేసిన 170 మొబైల్స్

### బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్,నవీన్,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శంకరమ్మ దేవాలయం




చిన్నకోదూరు, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):చిన్న కోదూరు మండల కేంద్రంలోని శంకరమ్మ దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన దేవాలయమును అభివృద్ధి చేయుటకు భక్తులు ధన, వస్తు రూపేనా, శ్రమరూపేనా సమకూర్చి శివపార్వతుల అనుగ్రహం పొందారు. ఇప్పటికి కూడా భక్తులు అదే దారిలో నడుస్తూ వారి శక్తి మేరకు ఆలయ అభివృద్ధి కోసం సహకరిస్తున్నారు. మహాశివరాత్రి రోజున శివ పూజ, అభిషేకం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ అనుగ్రహం పొందాలని వారు కోరారు. ప్రతి సోమవారము కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి, శ్రీను, పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి, పురుషోత్తం,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి, శమిర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,తీగ విఠల్ రావు, నర్సింగ్, రావయ, మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్,మహేష్, సంతోష్, సాయి, శివ,ఉపేందర్,దువ్వల రామేశ్, మరియు,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్,బుడిగె మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పినపాక నూతన ఆర్ఐకి సన్మానం



పినపాక, ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ -1 గా బాధ్యతలు చేపట్టిన గణపతిని మర్యాదపూర్వకంగా జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా రెవిన్ ఇన్స్పెక్టర్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగొగ్గల ఆర్కే దొర, పినపాక మండల అధ్యక్షులుకొమరం శీను, ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా బోర్గాం(కే) పాఠశాల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25నిజామాబాద్ నగర శివారులోనిబోర్గాం(కే) పాఠశాలఅధ్వానంగామారిందని టీజీవీపీ నగర అధ్యక్షుడుఅఖిల్ పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో మరుగుదొడ్లు శిథిలావస్థకుచేరాయని, దీంతో విద్యార్థులు కాలకృత్యాలకు తీవ్రఇబ్బందులుపడుతున్నారన్నారు. అలాగే స్కూల్లోమధ్యాహ్న భోజనం అధ్వానంగాఉందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంభోజనం పెట్టడం లేదన్నారు.ఇప్పటికైనాసంబంధిత అధికారులు స్పందించిపాఠశాలను సందర్శించి, విద్యార్థులకున్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు చింటు, శశి,సాయి విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కేంద్రీకరణ వల్ల ప్రమాదాలు

ఆధునిక భారతదేశంలో ప్రజల మనస్సుల్లో రెండు రకాల జాతీయ చైతన్యం ఉంటుందని, అందులో ఒకటి భాషా–ప్రాంతీయ జాతీయత–అంటే ఒక బెంగాలీగానో తమిళుడిగానో, ఒక గుజరాతీగానో, ఒక ఒడియాగానో–రెండవది యావత్ భారతదేశానికీ చెందిన భారత జాతీయతగా ఉంటాయని ప్రముఖ మార్క్సిస్టు పండితుడు లేటు అమలేందు గుహా ఎవ్వరూ కాదనలేని విధంగా వాదించారు. ఈ ద్వంద్వ స్వభావాన్ని గుర్తించి, ఆమోదించడం అవసరమని, ఈ రెండింటిలో ఏ ఒక్కదానిపైనో అతిగా నొక్కి రెండవదానిని విస్మరిస్తే చాలా ప్రమాదకరంగా ప్రతిస్పందనలు వస్తాయని ఆయన చెప్పాడు. అతిగా కేంద్రీకరణకు పూనుకోవడం అంటే విశాల భారత జాతీయత మీదనే ఎక్కువగా నొక్కడం అవుతుంది. అది దానికి వ్యతిరేకంగా ప్రతిచర్యలకు దారి తీస్తుంది. అది ప్రాంతీయ వేర్పాటువాదానికి, ఒక్కోసారి ఈ దేశం నుండే విడగొట్టుకోవాలనే ధోరణికి దారితీసి దేశ సమైక్యతకే ముప్పు తెస్తుంది. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన కేంద్రీకరణ–అందులో హిందూత్వ–నయా ఫాసిస్టు లక్షణాలేమీ లేవు–1980లలో అస్సాం వేర్పాటువాదానికి దారితీసిన నేపథ్యంలో అమలేందు గుహా తన వ్యాసాన్ని రచించారు. ఇప్పుడు నయా ఫాసిస్టు కేంద్రీకరణ మన ముందు అత్యంత దిగ్భ్రాంతికర వేగంతో ఆవిష్కరించబడుతున్న నేపథ్యంలో మళ్ళీ అటువంటి వేర్పాటువాద ప్రమాదమే దాని వెనుక పొంచివుంది. ఫాసిజం ఎక్కడ ఏయే ప్రత్యేకతలతో ఉన్నప్పటికీ, అనివార్యంగా కేంద్రీకరణతో ముడిపడి వుంటుంది. నిజానికి నాయకుని పట్ల భక్తితో వ్యవహరించే దాని స్వభావం వలన అధికారం యొక్క మూలాలు తల్లకిందులౌతాయి. మామూలుగా ప్రజాస్వామ్యంలో అధికార మూలాలు ప్రజల దగ్గర మొదలౌతాయి. నాయకులంటే ఆ ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరించేవారుగా ఉంటారు. కాని ఫాసిస్టు పాలన ఉన్న చోట నాయకుడు తానే యావన్మంది ప్రజలకీ ప్రతినిధిని అని ప్రకటించుకుంటాడు. ఇక్కడ ప్రజలు అంటే వాస్తవ ప్రజానీకం కాదు. ఒక ఊహాజనితమైన ఉనికి (అది కూడా మొత్తం ప్రజలలో ఒక భాగం మాత్రమే) కలిగి వుంటారు. అంటే ఇక్కడ హిందువులు లేదా ఇంకొక దేశంలో మెజారిటీ జాతిగా ఉండేవారు ఎవరైనప్పటికీ, ప్రజల్లో కొంతమందిని 'పరాయివారు'గా చిత్రించి వారిని మినహాయించి తక్కిన వారందరికీ ఏకైక ప్రతినిధి నాయకుడే ఔతాడు. ఆ నాయకుడే అధికారానికి మూలమూ, కేంద్రమూ కూడా ఔతాడు. ఈ విధంగా నిజమైన అధికారం ఎక్కడి నుంచి పుట్టుకొస్తుందో, ఆ వాస్తవాన్ని తల్లకిందులు చేసేసినప్పుడు అనివార్యంగా అది కేంద్రీకరణ రూపంలో వ్యక్తం ఔతుంది. అందుచేత ఎన్డీయే ప్రభుత్వం ముందెన్నడూ లేని విధంగా చాలా ఎక్కువగా వనరులను, అధికారాన్ని కేంద్రీకరించడం ఆశ్చర్యాన్ని కలిగించదు. నయా ఉదారవాదంతోబాటే కేంద్రీకరణ కూడా సాగుతుంది. స్వల్ప సంఖ్యలో ఉండే కార్పొరేట్–ఫైనాన్స్ గుత్తాధిపతులు నయా ఉదారవాద వ్యవస్థలో పెత్తనాన్ని చెలాయిస్తారు. తమకు అన్ని విధాలా లొంగివుండే ప్రభుత్వం చేతుల్లో అధికారాలు, వనరులు అన్నీ కేంద్రీకరించబడి వుండాలని వారు కోరుకుంటారు. ఐతే కార్పొరేట్–నయా ఫాసిస్టు కూటమి ఏర్పడడంతో, నయా ఉదారవాదం సంక్షోభంలో పడినప్పుడు, ఈ కేంద్రీకరణ క్రమం మరింత ఎక్కుగా బలపడుతుంది. ఇక్కడ ఎక్కువ వివరాల్లోకి పోనవసరం లేదు. పాత అమ్మకపు పన్ను స్థానంలో ప్రవేశపెట్టిన జిఎస్‌టి వనరుల కేంద్రీకరణకు స్పష్టమైన ఉదాహరణ. రాజ్యాంగంలో ఈ అమ్మకపు పన్ను అనేది రాష్ట్రాలకు ప్రధాన ఆదాయ వనరుగా పరిగణించబడింది. రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో దాదాపు 80 శాతం అమ్మకపు పన్ను ద్వారానే సమకూరేది. దాని స్థానంలో జిఎస్‌టి విధించినప్పుడు ముందుకు తెచ్చిన వాదనలు బూటకమైనవే అయినా, వాటికి నయా ఉదారవాదం అండ ఉంది. విలువ ఆధారిత పన్ను (వ్యాట్)–ఇదే తర్వాత జిఎస్‌టి అయింది–విధిస్తే అప్పుడు పన్ను మీద పన్ను విధించే పరిస్థితి ఉండదని, అంతేగాక, ప్రతీ వస్తువు మీదా దేశమంతటా ఒకే రేటులో పన్ను విధిస్తే దాని వలన జాతీయ మార్కెట్ అంతా ఐక్యంగా రూపొందుతుందని దీనిని సమర్ధించినవారు వాదించారు. ఇలా దేశమంతటా ఒకే రేటు పన్ను విధించడానికి వేరు వేరు రాష్ట్ర ప్రభుత్వాల నుండి పన్ను విధించే అధికారాన్ని వేరే ఒక సంస్థకు అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించే తమ అధికారాలను ఆ సంస్థకు కట్టబెట్టాలని వారు చెప్పారు. ఆ సంస్థే జిఎస్‌టి కౌన్సిల్. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలతోబాటు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రాతినిధ్యం కలిగివుంటుంది. జిఎస్‌టి ని సమర్ధిస్తూ చేసిన వాదనలు బూటకం అని చెప్పడానికి అమెరికా ఉదాహరణ చాలు. ప్రపంచంలోని అతి పెద్ద పెట్టుబడిదారీ దేశం అమెరికా. అక్కడ పన్ను రేట్లు రాష్ట్రాలను బట్టి మారుతూ వుంటాయి. అంటే అక్కడ సమాఖ్యతత్వం అమలు అవుతోందన్నమాట. అంతమాత్రాన అమెరికాలో ఏకీకృతమైన మార్కెట్ లేదని ఎవరూ అనలేరు. అలాగే వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరు పన్ను రేట్లు ఉండడం అమెరికా బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆటంకం కాలేదు. జిఎస్‌టి అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాన్ని అవి ఒదులుకోవడమే. ఐతే అలా ఒదులుకోడానికి ఒక హామీ ఇచ్చి రాష్ట్రాలను ఒప్పించారు. జిఎస్‌టి అమలు మొదలైన సంవత్సరం నుండి పన్ను ఆదాయంలో ఆ యా రాష్ట్రాలకు కలిగే వృద్ధి గనుక 14 శాతం కన్నా తక్కువ ఉంటే ఆ కొరవను ఐదేళ్ళపాటు కేంద్రం భర్తీ చేస్తుందన్నదే ఆ హామీ. నిజానికి జిఎస్‌టి అమలులోకి వచ్చిన తర్వాత కాలాన్ని ఆ ముందు కాలంతో పోల్చుకుంటే రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) నుండి వచ్చే ఆదాయం, కేంద్రం నుండి వచ్చే నష్ట పరిహారం కలిపి పెరిగిన రేటు కన్నా జిఎస్‌టి ద్వారా వచ్చిన ఆదాయం పెరిగిన రేటు ఎక్కువగా ఉంది. అంటే జిఎస్‌టి వర్తించే సరుకుల మీద పాత విధానం ప్రకారమే రాష్ట్రాలు పన్నులు విధించివుంటే వాటికి ఎక్కువ ఆదాయం లభించి వుండేదన్నమాట. కేంద్రం ఇచ్చే నష్టపరిహారాన్ని కలుపుకున్నా, ఇంకా రాష్ట్రాలు నష్టపోతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా రాష్ట్రాలు తమకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కును కోల్పోయాయి. ఇప్పుడు కేంద్రం ముందు అడుక్కు తినేవాళ్ళుగా మిగిలిపోయాయి. ఫెడరల్ స్వభావానికి ఇది తీవ్ర విఘాతం. వనరుల కేంద్రీకరణతోబాటు అధికారాల కేంద్రీకరణ కూడా సాగుతోంది. ఇందుకు కేంద్రం నియమించే గవర్నర్లు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నారు. నమ్మకమైన హిందూత్వవాదులో, లేకపోతే కేంద్రం చెప్పు చేతల్లో మెలిగే అధికారులో మాత్రమే ఈ మధ్య గవర్నర్లుగా నియమించబడుతున్నారు. దీనిని మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. గవర్నరు పదవి అనేది గౌరవ సూచకమైనదని, నామక: అధికారాలు మాత్రమే ఉంటాయని, ఆ పదవిలో రిటైరైన రాజకీయ నాయకులనో, అధికారులనో నియమించడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని అనుకున్నారు. కాని ఈ మధ్య కాలంలో గవర్నర్లు అన్ని వ్యవహారాల్లో వేలు పెడుతూ ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వపు కార్యకలాపాలకు ఆటంకంగా తయారౌతున్నారు. గవర్నర్లు ఈ విధంగా వ్యవహరిస్తున్న ఒక కీలకమైన రంగం విశ్వవిద్యాలయాలు. ఇక్కడ గవర్నర్లు చాన్సలర్లుగా వ్యవహరిస్తారు. అదొక గౌరవపూర్వకమైన హోదాయే. ఆ హోదాలో గవర్నరు వైస్ చాన్సలర్లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేస్తారు.

## గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి
# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక)ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వివిధ ఉపాధ్యాయ సంఘాలు బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండారు నాగరాజు అన్నారు. మంగళవారం బరాఖత్ గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం సంక్షేమంతో పాటు విద్యారంగా పటిష్టతకై నెలకొన్న వ్యవస్థ వల్ల మన వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో 2007 లో, 2013 లో, 2019 లో ఎన్నికలు జరిగాయాన్నారు. మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయని ఈ మూడు సార్లు అనగా 18 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలు నెరవేర్చబడ్డాయని ఆలోచించాల్సిన అవసరత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. ఎవరైనా ఓటు వేసేటప్పుడు నేను వేసే ఓటు ద్వారా ఎన్నిక కాబడే వ్యక్తి నాకైనా ఉపయోగపడాలి లేదా నేను పనిచేసే వ్యవస్థ కైనా ఉపయోగపడాలని అనుకుంటాడు కానీ ఈ మూడు సార్లు మనం వేసిన ఓటు అలా మనకు ఏమైనా ఉపయోగించబడ్డదని ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. గెలిచిన వారి హోదా వారి ఆస్తులు సంపాదనకు ఉపయోగ పడ్డదా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం పోరాడుతున్నటువంటి వ్యక్తి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుంటే ఉపాధ్యాయ వ్యవస్థ బాగుపడుతుందని అన్నారు. సమావేశంలో గణేష్, పవన్, నవీన్ పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవంలో
# వివిధ హోదాల్లో ఆలరించిన విద్యార్థులు



నూతనకల్,ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అలుగునూరులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉప్పు నాగయ్య అధ్యక్షతన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సమాజంలో గల వివిధ హోదాలను కళ్ళకు కట్టినట్లుగా ఎమ్మెల్యే, కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు వంటి పాత్రలతో వివిధ హోదాలను అత్యంత ప్రతిభతో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఇంతకన్నా మంచి హోదాల్లో ఉండాలని, అందుకు నిరంతర కృషి చేయాల్సి ఉంటుందని, ఉపాధ్యాయుల యొక్క శ్రమను నేటి లాగే గుర్తుంచుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. చివరగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ నాగేశ్వరావు,శ్రీ లింగాల శ్రీనివాస్ మరియు శ్రీమతి రేణుక తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి
## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు.లోక్అదాలత్‌లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృథా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొ నుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదే రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ. రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షలకు
# మౌలిక వసతులు ఏర్పాట్లు

### జిల్లా కలెక్టరు హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25:పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.నమాజ్ వేళ లో కరెంటు ఉండేలా చూడాలన్నారు.రంజాన్ మాసం లో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని,మంచినీరు సౌకర్యం కల్పించాలని,వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని,ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు.వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు.మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నా రు . మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని,రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని,సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని,అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం రోజు మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్.ఏ సి పి రాహుల్ రెడ్డి ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మన మూలాలతో చావ సినిమా : వైయస్ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక) భారతదేశ చరిత్ర పుటల్లో నిర్లక్ష్యంగా పక్కన బెట్టిన అనేకమంది యోధుల త్యాగం,వారు యుద్ధాల్లో సాధించిన గొప్ప విజయాలు,అందించిన మరపురాని పాలనా నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఉప్పల్ లోని మల్టీప్లెక్స్ థియేటర్ లో బీజేపీ యువ మోర్చా నాయకులు రాము యాదవ్,బండారి పవన్ రెడ్డి మచ్చేందర్ రెడ్డి లతో కలిసి ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజి మహారాజ్ జీవిత చరిత్ర చావా ను తిలకించారు.ఆయన భారతదేశాన్ని విదేశీ ముస్లిం ముష్కరులదండయాత్రలు,ధమననీతిని తట్టుకొని అఖండ హిందూ సామ్రాజ్య స్థాపన పాలనలో శివాజీ మహారాజ్ ఆయన తరువాత శాంబాజీ చరిత్రలు తెలుసుకోవడం మరియు ఆయా ఘటనలు హిందువుగా గుండె ఉప్పొంగేలా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి.
## బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి



.( తెలంగాణ పత్రిక రేగోడు ) బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి లు అంజిరెడ్డి, కొమరయ్య నే గెలిపించాలని బిజెపి రాష్ట్ర నేత శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రేగోడు మండలంలోని లింగంపల్లి, పోచారం, కొండాపురం ,ఇటిక్యాల, మర్పల్లి, రేగోడు గ్రామాల్లో బిజెపి రాష్ట్ర నేత శంకర్ రెడ్డి పర్యటించి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారటిలను అమలు చేయకుండా బిజెపి పై చిల్లర రాజకీయాల వ్యాఖ్యలు చేయడం ఏమిటని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సంగమేశ్వర్, సతీష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, చందు, నవీన్, జగన్, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా దేవాలయంలో జరిగే పూజల్లో పాల్గొనాలని "కోనేరు" ని ఆహ్వానించిన శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక) మహా శివరాత్రి సందర్భంగా 26,27వ తేదీల్లో బొల్లోరిగూడెం లోని శ్రీ లలిత కామేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఉదయం జరిగే రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు,రాత్రి శివపార్వతుల కళ్యాణం మరియు 27వ తేదీన అన్నదానం కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ని ఆహ్వానించిన కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్,సభ్యులు శనగా రామచందర్,సమ్మిడి జనార్దన్ రెడ్డి,ముడిక శ్రీనివాసరావు,అరుణ్ స్వామి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణంలోని 24వ వార్డుని సందర్శించిన ఎమ్మెల్యే వివేక్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక )మందమర్రి పట్టణంలోని 24వ వార్డు ఊరు మందమర్రిలో పర్యటించి, 50లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సూచించిన చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి అనంతరం ప్రజలతో చర్చిస్తూ మిగిలిన సమస్యల పరిష్కారానికి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మునిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జోరుగా



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 అందోలు నియోజకవర్గం అభివృద్ధి పథములొ ముందుకు నడిపిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగళవారం రోజు ఉదయం మునిపల్లి గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి ప్రచారం చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న రేగోటి నరేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, యువత అధ్యక్షులు ఎల్ల గౌడ్, బి. రమేష్ తదితరులు ప్రచారం చేశారు.

## హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మన్నె శ్రీ మంద కృష్ణ మాదిగ ని మర్యాదపూర్వక కలిసిన,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మన్య శ్రీ మందకృష్ణ మాదిగ మీ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చిన జిల్లా బృందం. జిల్లాలో జరుగుతున్న పరిణామాల గురించి చర్చించుకున్న. అధినాయకత్వం ఒక కార్యక్రమంలో, భద్రాద్రి జిల్లా ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, చెంగల గురునాథం మాదిగ, పాల్గొన్నారు,

# బాణోత్ వీరు మరణం సిపిఎం పార్టీకి సీతంపేట పంచాయతీకి తీరని లోటు

## వీరు సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 27 సుజాతనగర్ మండలం (తెలంగాణ పత్రిక)రాంజీ తండా గ్రామంలో బాణోత్ వీరు సంస్మరణ సభ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు భూక్య శంకర్ అధ్యక్షతన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాణోత్ వీరు తన చిన్ననాటి నుంచి సిపిఎం పార్టీ పట్ల ఎర్ర జండా పట్ల అమితమైన ప్రేమతోటి ఈ ప్రాంత ఉద్యమం నిర్మాత కామ్రేడ్ కాసాని ప్రియమైన శిష్యుడుగా కాసాని లక్ష్మీ నగర్ ఇళ్లస్థలాలు లేనటువంటి పేదలకు నిరుపేదలకు సుమారు 40 మందికి పట్టాలు వచ్చేదాకా పోరాటం చేసినటువంటి వ్యక్తిని ఈ ప్రాంతంలో మౌలిక వసతులు కోసం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రోడ్డు మంచినీళ్లు సౌకర్యం కల్పించాలని కోరుతూ అనేక సందర్భాల్లో ప్రభుత్వ విధానాలను వెంటపడుతూ ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేసి ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి వ్యక్తి బాణోత్ వీరు అని కాసాని లక్ష్మీ నగర్ ఇళ్ల స్థలాలు ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా కేసులు కెళ్ళి తుదిశ్వాస వరకు సీతంపేట పంచాయతీని గెలుపు తీరాల వరకు తీసుకొచ్చి పార్టీ ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం కృషి చేసినటువంటి వ్యక్తి బాణోత్ వీరు మరణం ఈ ప్రాంతానికే కాదు సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని భాను తీరు ఆశాను లక్ష్యాలను కొనసాగించడమే మన ముందున్న కర్తవ్యం అని మంచి మనిషి బాణోత్ వీరు అని అంతిమ యాత్రలో వేలాదిగా జనం పాల్గొని జననీరాజాలను పలికినాన్ని వీరు ఈ ప్రాంతం ఏదైతే అభివృద్ధి చెందాలని కోరుకొనుడు ఆ ప్రాంత అభివృద్ధి నిర్మాణానికి కృషి చేసినటువంటి వీరు ఆశయాలు లక్ష్యాలను కొనసాగించుంటే మనం ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య భద్రాది కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్. టిఆర్ఎస్ మండల నాయకులు సత్యనారాయణ సంపు గిరిజన సంఘం నాయకులు అమర్ సింగ్ బాణోత్ వీరు కుమారుడు బానోత్ సాయి వారి అమ్మగారు రామిని గారు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు కాత్రాల తిరుపతిరావు గండమాల భాస్కరరావు కొండె కృష్ణ బాణోత్ కూమారి నల్లగొపు పుల్లయ్య బాలు వెంకటేశ్వర్లు జ్యోతిరావు జగన్ మద్దెబోయిన గోవర్ధన్ కుమారి చిలకా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

# 46 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ యొక్క సిసి రోడ్ పీర్లకోట నుండి బాక్స్ రేట్ వరకు ఉన్న నాలుగు లైన్లలో ఉంటుంది, ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనస్పెక్టర్ చారి, నాయకులు వంజలి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ దుర్గారెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, శశి రాజ్, మహేష్, గణేష్, రామకృష్ణ, చారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీరా కేఫ్ ఎత్తివేత గౌడన్నల నిరసన

## పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక ) నీరా కేఫ్ గౌడ్ ఆత్మగౌరవం జై తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ పంజాల శ్రవణ్ హోటల్ గా మార్చేందుకు టూరిజం శాఖ ప్రయత్నాలు గౌడన్నల ఆత్మగౌరవ పతాకకు తీవ్ర అవమానం కేఫ్ ఖాళీ చేయాలని త్వరలో నోటీసులు ? అగ్రకుల వర్గానికి ధారాదత్తం దిశగా యత్నం, నిర్వహణను గాలికి వదిలేసిన ఎక్సైజ్ శాఖ, ఇష్టారీతిన టూరిజం శాఖ ఎండీ వ్యవహారం, ఏడాదైనా కేఫ్ వైపు కన్నెత్తి చూడని మంత్రి, గౌడ్ అన్న ఆత్మగౌరవం కోసం గత ప్రభుత్వం నిరాకెప్ ను ప్రారంభిస్తే ఆ కెఫ్ ను ఎత్తేసి హోటల్‌గా మార్చి. మరొక సామాజిక వర్గానికి ఇచ్చె యోచనలో టూరిజం శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి. కార్పొరేషన్ చైర్మన్ పటే ల్ రమేష్ రెడ్డి ఉన్నారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారని విశ్వాస నీయ సమాచారం. బిఆర్ఎస్ ప్రభుత్వం. గత తెలంగాణ ప్రభుత్వం నెక్లెస్ రోడ్ లో 20 కోట్లతో ప్రారంభించిన నీరా కేఫ్ గౌడ్ అన్న ఆత్మ ప్రతీక పతాకా.రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా హోటల్ గా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కులవృత్తులకు ఆదరణ కరువు ఉన్న వాటిని తొలగించే యోచొన మార్పు అంటే ఇదేనేమో కాంగ్రెస్ ప్రజా పాలన. నెక్లెస్ రోడ్ నీరా కేఫ్ కార్యక్రమంలో పాల్గొన్న సర్దార్ సర్దార్ పాపన్న సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎలిగంటి విజయ్ గౌడ్ అంబాల నారాయణ గౌడ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్ పల్లె రవికుమార్ గౌడ్ మాజీ గీత కార్పొరేషన్ చైర్మన్ తీగల రామన్న గౌడ్ అయిలి వెంకన్న గౌడ్ వేముల వీరేశం గౌడ్ బండి సాయన్న గౌడ్ గోపాల్,రాష్ట్ర అధ్యక్షుడు బింగి భరత్ గౌడ్ దేశం మహేష్ గౌడ్ ముదోని రామ్మోహన్ గౌడ్ బొబ్బర్ బిక్షపతి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన యువ నాయకుడు నితీష్ బాబు

# కారకొండ గుట్ట పై అక్రమ మైనింగ్ తవ్వకాలు

## ( తెలంగాణ పత్రిక )లో తరచూ వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, చూచి చూడనట్టుగా వివరిస్తున్న అధికారులు



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని, కారుకొండ గ్రామపంచాయతీ పరిధిలోని, గత కొంతకాలంగా అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయి, ఇది గమనించిన పత్రిక విలేకరి, గత పది రోజుల నుంచి, వార్తలు, రాస్తున్న తరుణంలో, అధికారులు చూసి సున్నట్టుగా వ్యవహరిస్తున్నారు, ఈరోజు కూడా జెసిబి పెట్టి తవ్వకాలు జరుపుతున్నారు, పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతమైన, గొల్లగూడెం, మేదర బస్తి,విద్యానగర్ కాలనీ, రామాంజనేయ కాలనీ, బౌల అంతస్థుల నిర్మాణాలకు, తోలుతూ ప్రభుత్వ ఆదాయానికి గండు కొడుతున్న దళారులను, ఆపే నాధుడు లేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాసులకు ఒక కక్కుర్తి పడి, అక్రమ మైనింగ్ తవ్వకాలకు పాల్పడుతున్న, వాళ్లకు వత్తాసు పలుకుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కి పోయిన వారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, కలెక్టర్ కి నివేదిక సమర్పించడం జరిగింది, అయినా గాని, స్పందించని అధికారులు, ఇకనైనా స్పందించి, దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అయ్యా ట్రాక్టర్లను కేసు నమోదు చేయాలని, ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు, గత పది రోజులు నుంచి తెలంగాణ పత్రికలో వివిధ పత్రికలలో ప్రచురింపబడుతున్న గాని నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వారిసిన అధికారులపై చర్ల తీసుకోవాలని దళాలకు ఉత్సాహస పెరుగుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ఈ గుట్టుగా అనుకోనున్న వ్యవసాయం చేస్తున్న, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,



# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి:-25 ఈ నెల 27న జరిగే శాసన మండలి ఎన్నికల పోలింగ్ కోసం నిజామాబాద్ జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 31,571 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 3751 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 48 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 33 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మట్టం 81 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 33 మండల కేంద్రాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 81 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయాలు, బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసు ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిమితి లేనప్పటికీ, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మంగళవారం కలెక్టరేట్ లో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జరిపించామని వివరించారు.

# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక):వ్యర్థాలను సమర్థ వంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీ లో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం మరియు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత మరియు తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు మరియు పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైధిలి, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ముల్లి పావని జంగయ్య యాదవ్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక )మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ 1వ వార్డు లోని ఎన్ ఎఫ్ సి నగర్ కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్లిముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సి నగర్ కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రతి వార్డు లోని వాడ లను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కు రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచించారు, ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,మాజీ సర్పంచ్ రమేష్ బి ఆర్ ఎస్ నాయకులు ఇమ్మడి యాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కోసం బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి ప్రచారం...



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25: బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ మంగళవారం రోజున ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కోసం జిల్లా కోర్టులో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో బార్ కౌన్సిల్ చైర్మన్ వి. నరసింహారెడ్డి పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి న్యాయవాదులందరినీ కలిసి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశ భద్రత , ప్రజా సంక్షేమం , అభి వృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బిజెపిప్రభుత్వ విధానాలు, నిర్ణయాలతో ప్రపంచంలోనే దేశానికి ఓ ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఇవన్నీ తనను బిజెపి వైపు అడుగులు వేయడానికి ఆకర్షితున్ని చేశాయన్నారు. పట్టభద్రులు, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని , అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులంతా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధి తోపాటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడానికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా కోర్టులో డిజిటల్ లైబ్రరీ కోసం రూ .15 లక్షలునిధులు మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , లీగల్ సెల్ ప్రతినిధులు , బిజెపి అడ్వకేట్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్లాపూర్ పాఠశాలలో డెంటల్ పరీక్షలు



చిన్నకోడూరు, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలంలోని చంద్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సిద్దిపేట వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి బృందం పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 18 మందికి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి రావాలని సూచించారు. విద్యార్థులు తప్పకుండా ఉదయం, సాయంత్రం రెండు పర్యాయాలు దంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, ఉపాధ్యాయులు దేవదాస్, బాలస్వామి, సత్తయ్య ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

## శివరాత్రి కి ముస్తాబైన చౌటపల్లి శివాలయం



మఠంపల్లి, ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది.ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన శివాలయంలో నాగుల చవితి తోపాటు శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుపనున్నట్లు చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రలు కాగలరని దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి కోరారు.

## రామంచ బడిలో స్వపరిపాలన దినోత్సవం



చిన్నకోడూరు, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరిరెడ్డి పాల్గొని విద్యార్థుల పనితీరును స్వయంగా పర్యవేక్షించి, పాఠశాల హెచ్ఎంగా బాధ్యతలు నిర్వర్తించిన అభిజ్ఞను అభినందించి తన పెన్నును బహుకరించాడు. ఈ సందర్భంగా డీఈఓ జయ్, ఎంఇఓగా ధనుష్, ప్రధానోపధ్యాయులుగా అభిజ్ఞ, కాంప్లెక్స్ హెచ్ఎంగా ఈశ్వర్, ఎంఎన్ఓగా హరీష్, ఉపాధ్యాయులుగా తనుశ్రీ, అక్షిత, యోజిని, అనన్య, లక్ష్మణ్, మృణాళిని, శృతిక, సిరివెన్నెల , సిందూజ, ఆరాధ్య, ఉత్కర్ష, మహేశ్, వరుణ్ తేజ్, అరుణ్ కుమార్, రాము, ప్రసన్నాంజయ్ , ధనుష్ లు వ్యవహరించగా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు, సురేష్ కుమార్, వరప్రసాద్, లలిత, సునీత, నాగమణి, వాణి పర్యవేక్షించారు. పాఠశాల నిర్వహణతో పాటు బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

## లోంకరామన్న జాతర అన్నప్రసాదానికి విరాళం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 23మహా శివరాత్రి పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని శ్రీ లొంక రామేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం 26 తేదినఅంగరంగ వైభోగంగా నిర్వహించనున్నారు.మహోత్సవం తో పాటు ఈ నెల27న అన్నదానం కార్యక్రమనికి పోతారం గ్రామానికి చెందిన జక్కు నాయక్ "శ్రీ లొంక రామేశ్వర స్వామి" వారి మహా అన్నప్రసాదానికి అయ్యే పూర్తి ఖర్చుకు జక్కు నాయక్ చేయూత అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జక్కు నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. శ్రీ లొంక రామేశ్వర స్వామి వారి ఆశీస్సులు నూనావత్ జక్కు నాయక్ కుటుంబంపై వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపురి జలంధర్, పులి హరి ప్రసాద్ ,శ్రీధర్,మల్లేష్, రమేష్ నరేందర్ ,మనోజ్ ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



# క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేటు

## - మహేష్ కుమార్ గౌడ్, టిపీసీసీ చీఫ్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25: కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర ముఖ్య నేతలతో కలిసి మహేష్ కుమార్ గౌడ్, టిపీసీసీ చీఫ్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కరీంనగర్ జిల్లా కి చెందిన వారు .దిగజారుడు మాటలు మాట్లాడితే కరీంనగర్ జిల్లా ఓటేసిన మిత్రులు బాధపడుతున్నారు.బీసీ బిడ్డ గా మీకు కేంద్రంలో స్థానం రావడం మాకు సంతోషం ప్రతి అంశంలో భారతదేశాన్ని పాకిస్తాన్ ను.. హిందువు ముస్లిం లను ముడిపెట్టడం ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటు అయింది దుబాయ్ లో ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ లో భారత్ గెలిచింది అది హర్షించదగింది అదేదో బీజేపీ గెలిపించినట్టు క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేటు. పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర స్థితిగతులు రాష్ట్ర అంశాలను అవగాహనతో ఓటు వేసే అంశం,బీజేపీ బి ఆర్ ఎస్ పదేళ్లుగా చీకటి లోపాయికారి ఒప్పందం మరోసారి బయటపడింది,ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టకుండా బీజేపీ కి మద్దతుగా నిలుస్తుంది ,నిన్న ఉమ్మడి నిజామాబాద్ ,కరీంనగర్ లో జరిగిన సమావేశాలు విజయవంతం కావడంతో దిమ్మతిరిగి మాట్లాడుతున్నారు.మీరందరూ కలిసిన నరేందర్ రెడ్డి గెలుపు ఆపలేరు,రేవంత్ రెడ్డి నాయకత్వం లో తీసుకుంటున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు మీరు పది సంవత్సరాల్లో చేసిన దానిపై చర్చకు సిద్ధం. ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. మీరు 10 ఏళ్లలో 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు..ఇంకా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం.ప్రజలు విజ్ఞత తో ఆలోచించి ఓటు కరాబు కాకుండా ఓటు వేయాలి కేటీఆర్ ఫార్ములా ఈ రేసు అవినీతి పై అంశం పై బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదు అంటున్నారు..పోన్ ట్యాపింగ్ ఎంత తీవ్రమైన నేరం.. కేంద్ర ప్రభుత్వం లో మీరు మంత్రిగా ఉన్నారు.ఎందుకు సీబీఐ విచారణ వేయలేదు.. పోలీస్ అధికారులను తప్పించడానికి ఎవరు చూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పరిమితి తెలియదా.విదేశాల్లో ఉన్న పోలీసులను ఎందుకు వెనక్కి తెప్పించడం లేదు స్వతంత్ర భారతదేశంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన సర్వే చేశాం..సమగ్ర కుటుంబ సర్వే ఆఫీసియల్ కాదు.. ఆది ఒక్క రోజులో చేసిన తప్పుల తడక కేటీఆర్ 51 శాతం చూపించారు.. నాలుగు కేటగిరి లు చూపించారు.మేము 56 శాతం బీసీ లు చూపెట్టాం.. బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు,మిగిలిన 3.1 శాతం కుటుంబాలు కూడా సర్వే చేస్తున్నాం.కేసీఆర్,కేటీఆర్ హరీష్ రావు లాంటి వారికి కూడా 28 వరకు అవకాశం ఇస్తున్నాం బండి సంజయ్ కేంద్ర మంత్రి గా ఉండి మాట్లాడుతున్న వాటికి ఖండిస్తున్నాం,గుజరాత్ గురించి మాట్లాడే బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడరు.బండి సంజయ్,కిషన్ రెడ్డి కేంద్రం నుండి రావాల్సిన నిధులు ,మెట్రో రైల్ నిధులు , ఫోర్త్ సిటీ అంశం తదితర వాటిపై ఎప్పుడైనా నిధులు అడిగారా... బడ్జెట్ లో అన్యాయం జరుగుతుంటే ఒక్కసారైనా మాట్లాడారా...? ఈరోజు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. మీరు కరీంనగర్ కోసం ఏం చేశారు.. జిల్లా అభివృద్ధి కూడా పట్టదు.అడుగడుగున మత రాజకీయాలు చేస్తూ ఓట్లు అడగడమేనా,మీరు బండి సంజయ్,కిషన్ రెడ్డి లు రాష్ట్ర అభివృద్ధిలో మీ పాత్ర ఏంటి?కుల సర్వే పై మీ అభిప్రాయం ఏంటి? దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా కుల సర్వే చేసి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్తుంటే,9 వ షెడ్యూల్ లో చేరుస్తామని ప్రధాని నీ ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లకు తెస్తామని బీజేపీ నేతలు ఎందుకు చెప్తలేరు.. బీసీ ను అధ్యక్ష పదవి నుండి తొలగించి కిషన్ రెడ్డి నీ చేస్తే బీసీ లకు అన్యాయం జరగలేదా..?దానిపై బీజేపీ ఎందుకు సమాధానం చెప్పలేదు,రెడ్డి ముఖ్యమంత్రి అయిన బీసీ కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తుండడం హర్షించదగినదా కదా..? బీసీ లను అణగదొక్కుతున్న బీజేపీ కి ఓటేస్తారా...? బీసీ లకు సర్వం చేస్తున్న కాంగ్రెస్ కి ఓటేస్తారా పట్టభద్రులు ఆలోచించాలి,సోషల్ మీడియా ను అనైతికంగా అబద్ధపు ప్రచారానికి ,వీడియోలను మార్ఫింగ్ చేయడానికి బీజేపీ విచ్చలవిడిగ వాడుతుంది ప్రజలు గమనించాలి అభ్యర్థిని ఎందుకు పెట్టలేదు పట్టభద్రులు గమనించాలి..ఎవరికి సహాయానికి చేయడానికి అభ్యర్థిని పెట్టలేదు,అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణిస్తున్న సమయంలో జరుగుతున్న ఎన్నిక ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేసిన తరువాత ఆర్థిక విధ్వంసం చేసిన గాడిలో పెడుతూ కార్యక్రమాలు చేస్తున్నాం,పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి అభివృద్ధి సంక్షేమం వైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రయాణిస్తుందిజాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గ మంచి మెజారిటీ తో గెలుస్తున్నారు,పట్టభద్రుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది 9 నెలల్లో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం లో చేసిన గ్రూప్ 1 ఉద్యోగాల తరువాత మళ్ళీ ఇప్పుడే చేస్తున్నాం,రైతాంగం పరిశ్రమలు ,మహిళా అభివృద్ధితో ముందుకు పోతున్నాం..11 ఏళ్లుగా మీ ప్రధాన మంత్రి కేంద్రంలో ఉన్నారు,2014 లో ఎన్నికల్లో శ్రీరామ చంద్రుడిని వాడుకున్నారు.. 5 ఏళ్ళు పాలన చేశారు. ఈదేశానికి ఏం చేశారు.. మళ్ళీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగారు..మేము భక్తులమే.. మేము పూజలు చేస్తాం.. ఉన్న ఉద్యోగాలు ఉడగొట్టారు.. పెదోడిని కొట్టి పెద్దోళ్ళకే పెడుతున్నారు అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ తక్కువగా ఉన్న మీరు పెట్రోల్ ధరలు తగ్గించలేదు,నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి.. మోదీ ప్రభుత్వం బీదవాల్లకి ఏం న్యాయం చేశారు,మీరు 11 సంవత్సరాలుగా ఏం చేశారో చెప్పక మళ్ళీ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు.. మేము ఎప్పుడూ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగలేదు,శ్రీరామ చంద్రుడు బీజేపీ పార్టీని ప్రారంభించినట్లు చేస్తున్నారు.. ఈ దేశానికి మీరు ఏం అభివృద్ధి చేశారు.. రూపాయి విలువ ఎందుకు పడిపోయింది.డాలర్ ఎందుకు ఆకాశాన్ని అంటుతుంది హిందూ ముస్లిం పేరు లేనిది మీరు ఎన్నికలకు పోవడం లేదుమత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు..ఎన్నికల్లో దేవుడిని తీసుకొచ్చి ఓట్లు అడిగే పద్ధతి బాగాలేదు.. ఇది పట్టభద్రుల ఎన్నిక ఇందులో దేవుడి ప్రస్తావన రాకూడదు.. క్రికెట్ కి ఎన్నికలకు ఏం సంబంధం దిగజారుడు రాజకీయాలు బండి సంజయ్ మానుకోవాలి.. మీరు ఎన్ని చేసిన గెలవలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుస్తున్నారని అని అన్నారు

## జుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ ను సస్పెండ్ చేయాలి జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్

కామారెడ్డి, ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాజుక్కల్ అంగన్వాడి సూపర్వైజర్ వినోద ను సస్పెండ్ చేయాలని జిల్లా సిఐటియు కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారంఅంగన్వాడి పిడి ప్రమీల కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కే చంద్రశేఖర్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కామారెడ్డి మాట్లాడుతూ జుక్కల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న వినోదను అక్కడి టీచర్లులు ఆయలు భరించే లేని స్థితిలో లేరు ఆమె వేధింపులు ఆ స్థాయిలో ఉన్నాయని ఆమెను భరించలేక ఆమె మీద అనేక ఫిర్యాదులు వస్తే గతంలో మద్నూర్ సెక్టరు మరియు డోంగ్లి సెక్టర్ లో కూడా ఈమె వేధింపులు భరించలేక పనిష్మెంట్ గా అక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేశారు ప్రస్తుతం జుక్కల్ లో కూడా ఆమె వేధింపులు కొనసాగుతున్నాయి ఏకంగా 32 మంది టీచర్లు ఒక్కరోజు జీతాలు అక్రమంగా తప్పుడు పద్ధతిలో కట్ చేయడం జరిగింది .దీనిపైన మద్నూర్ సిడిపిఓ ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు కావున సిఐటి యూ జిల్లా కమిటీ తరఫున తప్పుడు పద్ధతులకు పాల్పడుతున్న వినోద అనేక విధాలుగా వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నది జుక్కల్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సస్పెండ్ చేయాలని వారి ఒక్కరోజు వేతనం ఇప్పించాలని పిడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మీరు చర్యలు తీసుకొని ఎడల జిల్లా కలెక్టర్ గారికి మరియు రాష్ట్ర కమిషనర్ గారికి శాఖ హైదరాబాద్ గారికి ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే. రాజనర్సు సిఐటియూ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలి

### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





వెల్దుర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):శాంతియుత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ప్రాణాలికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అధికారులు బందోబస్తు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలో పోలీస్ స్టేషన్లో పోలింగ్ బూతుల వద్ద పరిస్థితుల వివరాలను సేకరించాలని సూచించారు. మెదక్ జిల్లా లో 21 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని వాటికీ ఆయుధాలు కలిగిన 8 రూట్ మొబైల్ పార్టీలు విధులు నిర్వహిస్తాయని అన్నారు. అదేవిధంగా డీస్పీ గార్ల ఆధ్వర్యంలో క్వార్ట్ లు, స్ట్రికింగ్ ఫోర్స్ లు, ఎల్లపుడు పోలింగ్ స్టేషన్స్ కు అందుబాటులో ఉంటాయని అన్నారు. అదేవిదంగా 26 తేదీన జరగబోయే ఏడుపాయల వాన దుర్గామాత జాతర సందర్బంగా సూచనలు చేసారు. ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ డైవర్షన్ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఏడుపాయల ప్రాంగణంలోనే నిద్రిస్తారు కాబట్టి రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టి పార్టీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండ చూడాలని అన్నారు. స్నానపు ఘాట్ల వద్ద అతి ఉత్సాహంతో కొందరు లోతు ప్రదేశాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తారు కాబ్బటి వాళ్ళని హెచ్చరించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఆకతాయిల చర్యలను నివారించడానికి షీటీం బృందాలు, మఫ్టి పార్టీలు ఎల్లప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందికి 16,600 జరిమానా

గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందికి రూ.16,600 రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 23 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా




విచారణ చేసి 23 మందికి 16,600 రూపాయల జరిమాన విధించారని సిఐ మురళి తెలిపారు.

## తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని వెంటనే విడుదల చేయాలి :వంటేరు ప్రతాప రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26, (తెలంగాణ పత్రిక):గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో సకాలంలో తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి ఎండా కాలం ప్రారంభంలోనే కాలువల ద్వారా కొండపాక మండలంలోని గ్రామాలకు సాగునీరు అందించదని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొండపాక మండలంలోని కొండపాక, దమ్మక్క పల్లి, సిరిసిన గండ్ల, మర్పడగా, ఖమ్మం పల్లి, తిమ్మారెడ్డి పల్లి, గిరాయి పల్లి, జప్తి నాచారం, దుద్దెడ గ్రామాలకు వెంటనే రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయాలని ప్రతాప రెడ్డి డిమాండ్ చేశారు.

## బి జె పి ఎమ్మెల్సి అభ్యర్థి గెలుపు కోసం విశ్రుత ప్రచారం



మఠంపల్లి, ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో బి జె పి ఎమ్మెల్సి అభ్యర్థి గెలుపు కోసం బి జె పి మండల ఉపాధ్యక్షుడు సంపతి ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేట్స్ ను కలసి ఎమ్మెల్సి ఎన్నికల్లో బి జె పి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య గౌడ్, మండల మోర్చా అధ్యక్షులు ఆరాల సైదులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి,ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని తుంబాయి గడ్డ ఎంపీపీ ఎస్ లో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఈవో,ఎంఈఓ, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. డీఈవోగా చాగంటి. వరుణ్ తేజ్, ఎంఈఓ గా సురోజు నిత్యశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా ప్రధాని చైత్ర, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కే. లక్ష్మీనారాయణ, షేక్ జానీమియా,కె. నవ్య, జీ. విజయలక్ష్మి, త్రివేణి, తదితరులు పాల్గొన్నార

## వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో పార్టీకి మనుగడ ఉండదు

# నీళ్లు తాగి పార్టీకి పని చేశాం ఖజానా ఆశించి పనిచేయలేదు

**- చిన్నా రెడ్డి ని విమర్శిస్తే పదవులు రావు ప్రజా ఆశీస్సులతో పదవులు వస్తాయి**

**- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్**



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజు పీసీసీ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన ఎక్కువ మొత్తంలో కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఒక పినిక్ పక్షి మాదిరిగానే జీవం పోసుకుంటుందని పదేపదే అనేవారని గుర్తు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడోయాత్ర, వరంగల్ డిక్లరేషన్, గ్రామ కమిటీలు మండల కమిటీలు వేస్తూ నియోజకవర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగు సార్లు తిరిగి పార్టీ కి క్యాడర్ ని నిలబెట్టి గెలుపు గ్రాఫ్'ను పెంచారని ఆ గ్రాఫ్ తోనే మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. నిన్న ప్రెస్ మీట్'లో గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డి పై అనుచిత వ్యాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. 2006 సంవత్సరంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో మండల కేంద్రంలో గల 16 ఎంపీటీసీల్లో 8 కాంగ్రెస్ 8 టిడిపి పార్టీ గెలిచాయి ఆ సమయంలో చిన్నారెడ్డి గారు ప్రత్యేక చొరువ తో గోపాల్ పేట్ ఎంపీపీ గా ప్రభావతిని చేశారని గుర్తు చేశారు. సత్య శిలా రెడ్డి సర్పంచ్ గా పోటీ చేసే సమయంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు. అప్పుడు సత్యశిలా రెడ్డి గారు చిన్నారెడ్డి గారి దగ్గరికి వచ్చి నేను ఎలాగైనా సర్పంచ్'గా గెలవాలే సహకరించండి అన్న అని ప్రాధేయపడితే సుధాకర్ రెడ్డి లోక్ నాథ్ రెడ్డికి దగ్గరి బంధువు కావడంతో చిన్నారెడ్డి లోక్ నాథ్ రెడ్డితో మాట్లాడి సుధాకర్ రెడ్డి ని విత్ డ్రా చేయించారు కాబట్టే ఆరోజు సర్పంచిగా గెలిచారని గుర్తు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారు చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. వనపర్తిలో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రభావతి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎక్కడికి వెళ్లారు ఈరోజు అధికారంలో ఉందని ఇక్కడ ఉన్నారు రేపు ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. చిన్నారెడ్డి ఒకే ఒక పార్టీ నమ్ముకొని బతుకుతున్నారని మీ తీరుగా ఖజానా ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే రకం కాదని హెచ్చరించారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం పద్ధతి కాదని స్థాయి దాటి మాట్లాడితే సహించమని హెచ్చరించారు.

రాజేశ్వర్ రెడ్డి: మాజీ జెడ్పిటిసి గోపాల్ పేట్

22వ తేదీ నా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో భాగంగా గోపాల్ పేట్ మండల పోలికపహడ్'లో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసే సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గోపాల్ పేట్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే అన్ని వసతులు ఉంటాయని సూచించారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే మండల కేంద్రం అభివృద్ధి చెందుతుందని దానికోసమే చిన్నారెడ్డి ప్రయత్నించారని దాని తప్పుగా చిత్రీకరిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుడు రాతలు రాస్తూ తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డిని కించపరుస్తూ మాట్లాడటం నచ్చలేదని వదిన చిన్నారెడ్డికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ప్రభావతి చరిత్ర అందరికీ తెలుసని హైదరాబాదులో చేసిన తప్పుడు పనులకు ఊర్లో వచ్చి బతుకుతున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వలస వెళ్లేవారు మీరా చిన్నారెడ్డిని విమర్శించేది ఆయన పుట్టుకతో కాంగ్రెస్ వాది అలాంటి వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడితే ఎవరు సహించమని హెచ్చరించారు. రేవల్లిలో క్రషర్ లో ప్రభుత్వం భూమిలో ఉన్న రాయిని వాడుకుంటూ లాభాలు గడిస్తున్నారని ఇప్పుడు అలాంటి పనులు సులభంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారు అధికారంలో ఉన్న సమయంలో నాకు మంచి రాజకీయ అవకాశాలు కల్పిస్తానని ఎలాంటి ఆఫర్స్ ఇచ్చిన నిజాయితీ గల నాయకులతో ఉంటానని ఎలాంటి ఆఫర్ లకు లొంగకుండా చిన్నారెడ్డితో కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని అన్నారు.

చిన్నా రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదని ప్రభావతిని హెచ్చరించారు.

కోట్ల రవి: వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దేశ స్వాతంత్రం కోసమని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ యే అని అన్నారు. చిన్నారెడ్డికి 46 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎంతోమంది సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా, సింగల్ విండో చైర్మన్'లుగా, అధ్యక్షులుగా పదవులు అనుభవించారని వారే ఈ రోజు అతన్ని విమర్శిస్తే మంచిది కాదని హెచ్చరించారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఆయన వెంబడి పని చేశామని వాటి ఫలితమే ఈరోజు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెగా రెడ్డి గెలిచారని అన్నారు. ప్రెస్ మీట్ లో ఎన్నడు కాంగ్రెస్ పార్టీ జెండా మోయని వాళ్ళ సభ్యత్వం లేని సన్నాసులు చిన్నారెడ్డిని విమర్శిస్తున్నారని అవి మానుకోవాలని హెచ్చరించారు.

బి.కృష్ణ: మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

సీఎం రేవంత్ రెడ్డితో విద్యార్థి దశలో ఉన్న పరిచయంతో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానని ఆ రోజు నుంచి నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నానని అన్నారు. వనపర్తి మున్సిపల్ ఆవరణలో గల ఫ్లెక్సీ లలో ఇద్దరు మహిళ కౌన్సిలర్ల ఫోటోలు చించివేసిన ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధ కలిగించిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాబట్టి ఏ రోజు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు. ఫ్లెక్సీలు చింపడం, విమర్శలు చేయడం వనపర్తి నియోజకవర్గంలో ఎప్పుడు లేదని అన్నారు. చిన్నారెడ్డి పై విమర్శలను తీవ్రంగా ఖండించారు.

చీర్ల జనార్ధన్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియని వారే ఎలాంటి మచ్చలేని నాయకుని పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేఘ రెడ్డి బైక్ ర్యాలీ చేసే సందర్భంలో ఈ వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ చెప్పు చూయించిన విషయం మరిచి చైర్మన్ చేయడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియని వారే చిన్నారెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. చిన్నారెడ్డి హటావో కాంగ్రెస్ బచావో అంటే పెద్ద లీడర్లు కాలేరని ఆ నినాదం అనటానికి కూడా ఏ ఒక్కరు కూడా హర్యులు కాదని హెచ్చరించారు. మెగా రెడ్డి మీ వెంబడి తిరిగేవాళ్లే ఓట్లు వేస్తే గెలవలేదని అంతకు ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ ఏ గ్రామాల్లో లీడ్ ఉందో ఆ రోజు ఏ నాయకులు ఉన్నారో లిస్ట్ తీసుకొని నాయకులను గుర్తించాలని కోరారు.

భాస్కరరావు: చెన్నారం గొల్లపల్లి మాజీ సర్పంచ్

2014 లో టిఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లే సమయంలో రాహుల్ గాంధీని అవహేళనగా మాట్లాడిన సత్య శిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండే నైతిక హక్కు లేదని అన్నారు. శాన్ పల్లెకు వెళ్తే మీ చరిత్ర తెలుస్తుందని అన్నారు. శేఖర్: పోలికపహడు ఎంపీటీసీ ప్రభావతి వారి కుటుంబం 10 మందిని అన్నాన్ని తిని బ్రతికే వాళ్లే కానీ 10 మందికి అన్నం పెట్టే వారు కాదని అలాంటి వ్యక్తులు చిన్నారెడ్డిని విమర్శించడం సరికాదని హెచ్చరించారు. శాంతన్న: తాడిపత్రి మాజీ సర్పంచ్ ఒక నాయకుని కోసం దూర ప్రాంతంలో మార్కెట్ యార్డ్ నిర్మించొద్దని మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే మండల అభివృద్ధి జరుగుతుందని చిన్నారెడ్డి ఆకాంక్షాన్ని దానిని తప్పుగా చిత్రీకరిస్తూ రాజకీయం చేస్తున్నారని అన్నారు.

లీలావతి కాంగ్రెస్ నాయకురాలు ప్రభావతి 10 ఏళ్లు అధికారంలో లేని సమయంలో ఏ పార్టీలో ఉన్నారు ఏ పార్టీలో ఉండి ఈరోజు ఏ నాయకుని విమర్శిస్తున్నారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. నీతి నిజాయితీ గల నాయకుని విమర్శిస్తే మీ స్థాయి పెరగదని అది ప్రజా ఆశీస్సులతో వస్తుందని గుర్తు చేశారు. చిన్నా రెడ్డి ఆశీస్సులతోనే మీకు పేరు ప్రతిష్టలు వచ్చాయని లేకుంటే ఆరోజు ప్రభావతి అంటే ఎవరికి కూడా తెలియదని అన్నారు. లక్కాకుల సతీష్ ఏ పార్టీ వ్యక్తో తెలియకుండా ఉందని ఏ రోజు పార్టీ కండువా వేసుకోవడానికి ఇబ్బంది పడే వ్యక్త చిన్నారెడ్డిని విమర్శించడం తగదు అని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో లకాకుల సతీష్ ధర్నాలు చేసిన ఏ కార్యక్రమం చేసిన అటు ఇటు తిరుగుతూ కాలక్షేపం చేశారే కానీ ఏ రోజు పార్టీకి పనిచేయలేదని విమర్శించారు. లోకల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎక్కువ మొత్తంలో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణమున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ , జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ , సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, వనపర్తి మండల అధ్యక్షుడు నారాయణ, మహిళా నాయకురాలు జయమ్మ, చిట్టెమ్మ, లీలావతి,సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్, బాబా, జిల్లెల ప్రవీణ్ రెడ్డి,ఆవుల చంద్రశేఖర్, నాగార్జున, ఎంపీటీసీ రాములు, చిన్నారెడ్డి, వెంకట్రావు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి శేఖర్, మార్చ నాగరాజు, గట్టు దయాకర్, నాగన్న గౌడ్, నాయుడు, బుచ్చిరెడ్డి, గట్టు రమేష్, ధర్మారెడ్డి, అబ్దుల్లా, లక్ష్మణ్, విజయ్, ఇర్ఫాన్, వెంకటేష్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మద్యం ధరలు నియంత్రించాలి....

# సిండికేట్లను మరియు బెల్టు షాపులను రద్దు చేయాలి

**- ఆదివాసి సమాజాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతున్న మద్యం మాఫియా.- సిండికేట్ మద్యం వ్యాపారం పేరుతో విచ్చలవిడి దోపిడి.- అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతున్నారా.- ప్రతి నెల నెల ముడుపులు అందుతున్నాయా?- విజిలెన్స్ అధికారులు ఎక్కడ. ఎవరి వాటాలు ఎంత?- కోట్ల రూపాయల మనీ లాండరింగ్ జరుగుతున్న ఈడి ఎందుకు ఫోకస్ పెట్టడం లేదు.- మద్యం మాఫియాను అరికట్టకుంటే వందలాది ఆదివాసులతో భద్రాద్రి జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.- జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి భద్రాద్రి జిల్లా. అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర**

కొత్తగూడెం ఆర్ సి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25 ఏజెన్సీ భద్రాద్రి జిల్లాలో మద్యం మాఫియా అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది, కోట్ల రూపాయలు దోచుకుంటున్న సంబంధిత శాఖ అధికారులకు సోయి లేకపోవడం దారుణం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం మాఫియా పలు ప్రాంతాలలో సిండికేట్లను ఏర్పాటు చేసుకొని ఎమ్మార్పీకి కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు జరుపుతూ ఆదివాసి సమాజాన్ని అప్పుల ఊబిలోకి వెళుతున్నారని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి భద్రాద్రి జిల్లా,అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర ఆగ్రహం వ్యక్తంచేశారుఇప్పటికే మద్యం మాఫియా పై తమ సంఘం ఆధ్వర్యంలో సమరభేరి మోగించడం జరిగిందని... మణుగూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు మద్యం మాఫియా ఆగడాలు అరికట్టాలని వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఇప్పటికీ స్పందించక పోవడం తమ ఆదివాసులను అవమానపరచడమే అన్నారు. మద్యం మాఫియా ఒక్కొక్క క్వాటర్ బాటిల్ పై బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే 20 నుంచి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్న ఫుల్ బాటిల్ పై వంద రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్న ఎందుకు స్పందించడం లేదని ఏర్పా రవికుమార్ అన్నారు. ఏజెన్సీ మద్యం దుకాణాలలో మనీలాండరింగ్ జరుగుతున్న ఈడి ఎందుకు ఫోకస్ చేయడం లేదన్నారు.



ప్రతి నెల నెల అధికారులు మామూలు తీసుకోవడంతోనేనా మద్యం మాఫియా అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని అన్నారు . ఏజెన్సీ ఆదివాసీలను మాఫియాను దోచుకుంటున్న సిండికేట్ వ్యాపారస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేనియెడల పినపాక నియోజకవర్గం లోని అన్ని ఎక్సైజ్ స్టేషన్లను వందలాది ఆదివాసులతో ముట్టడిస్తాం.

**ఇర్ప. రవికుమార్ దొర**
**జే ఏ ఎస్ ఎస్. జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు**

## ఉపాధ్యాయుల సూచనలు

# పాటిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

### సురభి పాఠశాల కరస్పాండ్ చిప్ప వీరేశం

గంగాధర (తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25) గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరస్పాండ్ చిప్ప వీరేశం మాట్లాడుతూపదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన ఒక ప్రణాళికతో చదివితే, ఒత్తిడిని అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని బంగారు భవితకు పదో తరగతి అని,తదుపరి మీరు ఎంచుకునే విద్య కీలక మలుపునిస్తుందని విద్యార్థుల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పే ప్రణాళితో అన్ని సబ్జెక్టులపై కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తే పాఠశాలకు, మీయొక్క తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని అలాగే మీ యొక్క బంధుమిత్రుల కుటుంబంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. మీరు చదివే ప్రతి అంశము పైతరవుతులకు ఉపయోగపడుతుందని గ్రహించి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధతో విని ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతారని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను చూపరులను ఆకట్టుకొని ఆనందంపజేశాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## అమరజీవి "కాకటి నాగమ్మ కి ఘన నివాళి

# గ్రామం ఒక పెద్ద దిక్కును కోల్పోయింది

### మాదిగ ఐక్యవేదిక నాయకులు. వేల్పుల భాస్కర్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని, సింగభూపాలెం గ్రామ వాస్తవ్యురాలు" అందరితో ఆప్యాయంగా కొనసాగే గ్రామ మహిళ పెద్దదిక్కు" (కాకటి నాగమ్మ ) పెద్ద వయసు రిత్య ఈరోజు సింగభూపాలెం గ్రామంలో మృతి చెందడం జరిగింది. వారి పార్థివ దేహానికి గ్రామ పెద్దలు కాకటి పుల్లయ్య, చర్ల అమృత రావు కాకటి బాబు ,కాకటి సీతారాములు, బుట్టి ఏసు పూలదండ వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్" ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు" సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు" మండల నాయకులు శీల పోగు సురేష్" పెంబుల నర్సింహారావు" వజ్జా జాను



"కాకటి నరేష్ " బుట్టి ప్రసాద్" కేసు పాక శ్రీను "రమేష్" ఫ్రాన్సిస్ తో పాటు నాగమ్మ గారి కుటుంబ సభ్యులు" గ్రామ యువకులు" పెద్దలు పాల్గొన్నారు. నాగమ్మ గారి మరణం పట్ల పాల్గొన్న అందరూ బాధను వ్యక్తపరుస్తూ" వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులను ఓడించండి.!

# నేను కామన్ మాన్ ను.. తనను గెలిపించాలి

### - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్

సిద్దిపేట, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తులను ఓడించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఎంఎల్ సి ఎన్నికల ప్రచారంలో తక్కువ జనం వచ్చారన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని లేదు... కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయిన పర్వాలేదు అని అంటున్నాడు. గత ఎన్నికలలో సీఎం అభ్యర్థులను రేవంత్ రెడ్డి ఓడించేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి పదవి గండం ఉంది, రాష్ట్ర ఇన్చార్జిలను మెయింటేన్ చేయడం కష్టంగా ఉందన్నారు. ఇటీవల జరిపిన జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరి పై రాష్ట్ర



ప్రభుత్వం అప్పు చేసి పెట్టిందన్నారు.నేను కామన్ మాన్ నీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేట్ శక్తుల ను ఓడించండని , తనను గెలిపించాలని కోరారు.

## మృతుల కుటుంబానికి ముదిరాజ్ సంఘం బియ్యం వితరణ

చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 25.చందుర్తి మండలం మరిగడ్డ,సనుగుల, లింగంపేట గ్రామలలో ఇటీవల మరణించిన ముదిరాజ్ కుటుంబ సభ్యులను ముదిరాజ్ సంక్షేమ సంఘం చందుర్తి మండల అధ్యక్షుడు తుపాకుల రవి ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి బియ్యం మరియు నూనె వితరణ చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ,మరిగడ్డకు చెందిన తుపాకుల రాజమ్మ,సనుగుల కు చెందిన పిట్టల నర్సయ్య, లింగంపేట కు చెందిన ఈగ లక్ష్మి రాజం లను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం మరియు 5 లీటర్ల నూనె వితరణ చేశామని తెలిపారు . అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి, ఉపాధ్యక్షులు జంగిలి సురేష్, ప్రధాన కార్యదర్శి జీడీ వెంకటేశం పాల్గొన్నారు.





# పిన‌పాక లో మద్యం మాఫియా - సిండికేట్ ఇష్టారాజ్యం

## - యదేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా - మద్యం మాఫియా పై చర్యలు ఉండవా

## - వైన్ షాపుల ప్రక్కనే- బెల్ట్ షాపులు అధికారుల మౌనం.. దోపిడీకి ఊతం



పినపాక,, పిబ్రవరి 25(తెలంగాణ పత్రిక) పినపాక మండలం లో సిండికేటు వ్యాపారులదే ఇష్టారాజ్యం అయింది. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకు లైసెన్స్ దుకాణాల్లో మద్యం అమ్మాల్సి ఉంది. అయితే ప్రభుత్వ నిబంధనలను పాతరేసి విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటుచేసి విపరీతంగా ధరలు పెంచి అమ్ముతూ మద్యపాన ప్రియులను దర్జాగా దోచుకుంటున్నారు. ఈ రకమైన మద్యం దోపిడి జరుగుతున్నా అడ్డుకునే అధికారులు కరువైనారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.


**పినపాక మండలం:-** అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డాగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పాతరేసిన బినామీ మద్యం వ్యాపారులు వందల సంఖ్యలో బెల్ట్ షాపులు ఏర్పాటుచేసి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా రేట్లు పెంచి మద్యం అమ్మిస్తూ అడ్డదిడ్డంగా దోచుకుంటున్నా ఈ బెల్ట్ దందాని అడ్డుకునే అధికారులు కరువైనారు. అధిక ధరల దోపిడి జరు గుతోందని మద్యం ప్రియులు బాహాటంగా విమర్శిస్తున్నారు. కొన్నిచోట్ల చుట్టుప్రక్కల కుటుంబాల వారు ఇబ్బంది పడుతున్నారు. అయినా వేళాపాళా లేకుండా 24 గంటలు బెల్ట్ షాపులు నడుస్తుం డటంతో ఎక్సైజ్ శాఖకి పట్టినట్లుగా లేదు. పినపాకలో మూడు మద్యం షాపులకు ప్రభుత్వ అనుమతి ఇచ్చింది ఈ మూడు షాపులను నిర్వహిస్తున్న బినామీ మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అధికారులను రాజకీయ నాయకులను ప్రభుత్వ అధికారులను గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ మద్యం నిబంధనలను పాతరేసి తమఇష్టంగా వ్యాపారం చేస్తున్నారు. మద్యం వ్యాపారుల దోపిడీకి అధికారుల మద్దతు ఇవ్వడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఊరినిండా బెల్ట్ షాపులే తెల్లవార్లు అమ్మకాలే - ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ దుకాణాల్లో అది కూడా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలి కానీ మణుగూరు ఎక్సైజ్ అధికారుల ప్రోత్సాహంతో వ్యాపారులు సిండికేట్గా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటుచే చేయించి విపరీతంగా ధరలు పెంచి అమ్ముతున్నారని ఆరోపణలు విన్నవిస్తున్నాయి.

**సిండికేట్ ఆఫీస్ కేంద్రంగా:-** నిబంధనలకు వ్యతిరేకమైన బెల్ట్ షాపులను ఊహించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పినపాక మండలంలో ఏ వీధికి వెళ్ళిన మద్యం బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు బెల్ట్ షాపుల్లో వేలాపాలలేని అమ్మకాలు వలన ఇబ్బందులు పడుతున్నామని చుట్టుప్రక్కల ప్రజానీకం గగ్గోలు పెట్టిన పట్టించుకునే అధికారులు లేరు మద్యం వ్యాపారం గాడి తప్పినప్పుడు కంట్రోల్ చేయాల్సిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు పూర్తిగా సిండికేట్ వ్యాపారుల కనుసైగల్లో పనిచేస్తున్నట్లుగా బహిరంగ ఆరోపణలు



వినిపిస్తున్నాయి.. సిండికేట్ వ్యాపారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారడం వల్లనే ప్రజల ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. అందిన కాడికి దోచుకోవాలని ఆలోచనతో మూడు షాపులు బినామీ వ్యాపారుల సిండికేట్ అయి అధికారులు అండదండలతో ఏకంగా ఆఫీసును పెట్టి పబ్లిక్ గా బెల్టు షాపులకు మద్యం సప్లై చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం లెక్కల్లో లేని షాపు ప్రజల్లో చర్చనియాంశమైంది. దీనికి అనుమతి నిచ్చింది ఎవరు అనేది జనం ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన సిండికేట్ మద్యం దుకాణం పై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మద్యం వ్యాపారుల దోపిడీ అంతా ఈ సిండికేట్ ఆఫీస్ కేంద్రంగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై స్థానిక అధికారులు మౌనం వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాలని పినపాక మండల ప్రజలు కోరుతున్నారు

## పార్వతీ పరమేశ్వరులపై నేరుగా సూర్యకిరణాలు



గరిడేపల్లి,ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక):పార్వతీ పరమేశ్వరుల పై నేరుగా సూర్యకిరణాలు పడిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం చోటుచేసుకుంది.ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శివరాత్రి ముందు రోజుల్లో లేదా శివరాత్రి రోజున సూర్యకిరణాలు గర్భగుడి లోని మూలవిరాట్లను తాకుతాయని శివాలయ అర్చకులు కొంపెల్లి కృష్ణశాస్త్రి తెలిపారు. సూర్యభగవానుడు గరిడేపల్లిలో కొలువైన శ్రీ పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల పై సూర్య కిరణాల రూపంలో స్వామివారి విగ్రహాన్ని తాకటం అద్భుత దృశ్యంగా భక్తులు చెబుతున్నారు.ఈ విశేషాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు జంపాల శ్రీనివాస్ కు శ్రీ శ్రీ జాతీయ పురస్కారం



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక )తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి యువజన నాయకుడిగా అనేక పోరాటాలలో ప్రొఫెసర్ కోదండరాం ఇచ్చిన పిలుపుమేరకు మణుగూరు ప్రాంతంలో అజరామరమైన పోరుబాటలో నడిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సహకారం కోసం సకల జనుల సమ్మెలో సబండ వర్గాలను సమీకరిస్తూ దీక్షా దక్షుడిగా నిలిచిన అభ్యుదయ కవి. రచయిత. జంపాల శ్రీనివాస్ శ్రీశ్రీ 144 జాతీయ పురస్కారంకార్యక్రమంలో పాల్గొంటూ ,,రహదారికి నోరు ఉంటే గో, కంటతడి పెట్టి పెట్టి ఏడ్చేది గుంతలు పడ్డ రోడ్లతో రహదారులన్నీ నాశనం అవుతున్న పట్టించుకోని ఈనాటి పాలకుల నిర్లక్ష్యానికి గురై ఎందరో బాటసారులు ఆక్సిడెంట్లకు గురై కుటుంబాలకు దూరం అవుతున్నారని తన కవిత ద్వారా అద్భుతమైన ప్రసంగం చేసి పలువురు మండలం పొందిన శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం, గణ సత్కారంలభించింది సింగరేణిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తూ సౌమ్యుడిగా సత్యశీలుడిగా విజ్ఞానవంతుడిగా పట్టభద్రుడై తన విధి నిర్వహణలో సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ తనకు వచ్చినా నచ్చిన కవిత్వం వ్రాస్తూ దాని ద్వారా జన చైతన్యం గావిస్తూ సమాజ హితివృత్తాలను కవితలువ్రాస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనంలో అనేక దఫాలుగా పాల్గొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రశంసల అందుకున్న జంపాల శ్రీనివాస్ పలువురి మన్ననలు పొందుతుండడం అభినంద నీయం ఇంకా తన కవితలతో సమాజంలోని కుళ్ళను కుతంత్రాలను రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేసేలా కవితలు రాస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అభినందిద్దాం ఆశీర్వదిద్దాం

## సామాజ సేవకుడు మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ పురస్కారం







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక )సామాన్యులలో అతి సామాన్యుడే అందుల దివ్యంగుడు అయినా అసమాన్యుడు..! ఈ దివ్యాంగుడు..! అయినా.. మొక్కవోని ధైర్యంతో, ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లి సమాజాన్ని చదివిన ఒక దివ్యాంగ మేధో కృశీవలుడు. స్టీఫెన్ హాకింగ్, ఒక మదర్ తెరిసా, స్వామి వివేకానందలు తనకు ఆదర్శమంట్టూ సమావేశంలో ముందుకు సాగుతున్న ఉన్నత విద్యావంతుడు మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీ హీరో చింత కుంట మాణిక్ రావు అన్నారు. నగరంలోని త్యాగరాయ గాన సభ కళా సుబ్బారావు కళావేదికలో జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ "గోదావరి గట్టుమీద రామచిలకవే"అనే సంగీత విభావరిలో ఈ అవార్డు అందజేయడం ఆనందంగా ఉన్నదని అన్నారు. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందజేస్తున్న వారికి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడ దివ్యాంగుల కాలనీకి చెందిన మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఆ సంస్థ గౌరవ సలహాదారు బోర్డు సభ్యులు డాక్టర్ పి వి సి అంజనీకుమారి ఫౌండర్ చైర్మన్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆలూరి వి ల్సన్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది. మొక్క ఉపేందర్ సమాజంలో కవిగా,రచయితగా, పరిశోధకులు గా, దివ్యాంగుల పెన్షన్ల ఉద్యమకారుడిగా, తెలంగాణ ఉద్యమకారులుగా, జర్నలిస్టుగా దివ్యాంగుల సంఘం నాయకులుగా, దివ్యాంగుల సంఘాలకు అడ్వైజర్ గా, విశేష సేవలు అందిస్తున్నట్లు తమ సంస్థ గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా 2025 వ సంవత్సరానికి గాను గౌరవ డాక్టరేట్ అందిస్తున్నట్లు ఆలూరి విల్సన్ తెలిపారు. సభా కార్యక్రమానికి ముందు గాన సరస్వతి స్వర కౌముది సుస్వరం జ్యోతి బహుళ గాయని జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రావుల దేవి జ్యోతి తెలుగు హిందీ సినీ గీతాలతో అలరించారు. ముఖ్య అతిథులుగా సినీ హీరో చింతకుంట మాణిక్ రావు సీనియర్ సివిల్ కోర్ట్ హైదరాబాద్ కార్యాలయ పర్యవేక్షకులు పివిపి అంజనీ కుమారీ, డాక్టర్ ఆలూరు విల్సన్ డాక్టర్ ఇందిరా, లక్ష్మీ, అనురాధ, ఆనంది, యాదగిరి, వాసుదేవరెడ్డి, కృష్ణ ప్రసాద్, రవి కిరణ్, వారి గానామృతాన్ని వినిపించారు. ఈ కార్యక్రమానికి శ్రీపతి అచ్యుత వ్యాఖ్యానం అందించారు. శ్రీనివాస నాయుడు సెగ్గం కొమరవెల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టరేట్ పొందిన మొక్క ఉపేందర్ ను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట నడిగూడెం మండలం, సిరిపురం గ్రామం లో జన్మించిన మొక్క ఉపేందర్ తండ్రి నాగేశ్వరరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ (ఎకనామిక్స్), ఎంఏ (తెలుగు), బి.ఇడి, ఎం.ఇడి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఫిల్ (ఎకనామిక్స్) ప్రస్తుతం ఓయూలో (పీ.హెచ్డీ) చేస్తుండటమే కాక దివ్యాంగుడైన ఉపేందర్ కరోనా సమయంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత మొక్క ఉపేందర్ మాట్లాడుతూ ...తనకు ఇంతటి గౌరవ డాక్టరేట్ పురస్కార సత్కారాన్ని షీల్డ్, ప్రశంసా పత్రం అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాదు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సమాజంలోని సమస్యలపై సామాజిక అభివృద్ధిపై తన బాధ్యత ఇంకా ఈ అవార్డుతో పెరిగిందని తాను ఈ స్థాయిలో ఉన్నానంటే నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు నా చుట్టూ ఉన్న సమాజమే నన్ను ముందుకు నడిపిస్తుందని అందుకు వారు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ఒక గొప్ప నిదర్శనమని అన్నారు.

## కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించు



కొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదే రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ. రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తొలగించిన బిక్నూర్ టోల్ ప్లాజా కార్మికులను పనిలోకి తీసుకోవాలి

### కామారెడ్డి జిల్లా సిఐటియు డిమాండ్

కామారెడ్డి, ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాబిక్నూర్ టోల్ ప్లాజా యాజమాన్యం తొలగించినకార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కామారెడ్డి జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఏసీఎల్ లేబర్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశామని తెలిపారు బిక్నూర్ టోల్ ప్లాజాలు పనిచేస్తున్న 77 మంది కార్మికులకు సంబంధించి విధుల్లోకి తీసుకోవాలని అందులో కొంతమందిని వీధిలోకి తీసుకొని 38 మందిని మాత్రమే తొలగించడం ఇది విరుద్ధం ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ గత తొమ్మిది ఏ ళ్లుగా అమలవు తుంది కొత్తగా వచ్చిన తాడేపల్లిగూడెం నుంచి టి పి ఆర్ కంపెనీ నుండి మధ్యవర్తి కాంట్రాక్టర్ గా భోగేశ్వరరావు వచ్చినాడు ఇక్కడ ప్రకాష్ మేనేజర్ గా ఉన్నాడు ఇతను కార్మికులను అనేక ఇబ్బందులు గుర్తిస్తున్నాడు ఆయన పోలీస్ కేసులు పెట్టించి టోల్ ప్లాజా వద్ద అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడు 144 సెక్షన్ పెట్టి కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తూ వారి డ్యూటీలోకి తీసుకోకుండా వారి కుటుంబాలను రోడ్డుపాలన చేసినారూ అలాగే స్థానికులైన ప్రజలకు టోల్ ప్లాజా నుండి పోకుండా టోల్ ప్లాజా వద్ద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడు స్థానికులు అవసరం నిమిత్తం బిక్నుడు దాటాలంటే టోల్ ప్లాజా వద్ద జరుగుతున్న అక్రమాలకు భయపడుతున్నారు దీనిలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కలగజేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇప్పటికైనా న్యాయం చేయాలి స్థానిక నాయకులు కార్మికులకు అన్యాయం చేస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదు దీని రాజకీయపరంగా కాకుండా కేవలం కార్మికుల



గా చూడాలని దీంట్లో రాజకీయ పార్టీల ప్రమేయము ఉండవద్దని కార్మికుల కుటుంబాలు బజార్లులో పడుతున్నాయని కార్మికుల కుటుంబాల పొట్ట కొట్టద్దని తెలియజేశారు తాడేపల్లిగూడెం నుంచి టి పి ఆర్ కంపెనీ నుండి మధ్యవర్తి కాంట్రాక్టర్ గా భోగేశ్వరరావు వచ్చినాడు ఇక్కడ ప్రకాష్ మేనేజర్ గా ఉన్నాడు ఇతను కార్మికులను అనేక ఇబ్బందులు గుర్తిస్తున్నాడుఇప్పటికైనా టోల్ ప్లాజా యజమాన్యం మధ్యవర్తితో కాకుండా నేరుగా వచ్చి స్థానిక ప్రజలకు కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన భోగేశ్వర్ వ్యతిరేకంగా టోల్ ప్లాజా అరాచకాలు ప్రజలకు తెలిసి విధంగా లేనిపక్షంలో మండల స్థానిక ప్రజలను కార్మికులను ఐక్యం చేసి సిఐటియు గా పోరాటం చేస్తామని వారు హెచ్చరించారురాజనర్సు సీఐటీయూ జిల్ల నాయకులు టోల్ ప్లాజా నాయకులు నర్సాగౌడ్. రాజశేఖర్. జి ప్రభాకర్.రాజు పి నరేష్.పనస నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీతో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం

### క్యాన్సర్ కు దేశంలోనే అత్యాధునిక చికిత్సతో రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న హైదరాబాద్ యశోద ఆసుపత్రి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక ): అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగంలో భారత దేశంలో కెల్లా మొట్టమొదటి సమర్థవంతమైన ఆధునిక చికిత్సతో క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగును నింపినట్లు హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాళిక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హోటల్లో మలక్ పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం చికిత్స పొంది ఎంతో హాయిగా జీవిస్తున్న పాతరోగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో క్యాన్సర్ వస్తే ఇక జీవితం ముగిసినట్లేనని అనుకునేవారని,అంతేకాకుండా చికిత్స కోసం అంత డబ్బు లేదని భయపడి ఆసుపత్రికి వచ్చేవారు కాదన్నారు.ఇప్పుడు నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీ తో అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని వాటి సహకారంతో సూర్యాపేట కేంద్రంగా కొంతమంది క్యాన్సర్ రోగులకు సమగ్రమైన రక్షణ అందించేందుకు వారి ప్రాణాలను కాపాడేందుకు కట్టుబడి చికిత్స అందించడంతో ఎంతో ఆరోగ్యంగా గత ఐదు సంవత్సరాలుగా జీవిస్తున్నార న్నారు. 2018 నుండి 2022 మధ్యకాలంలో ఈ ఐదుగురు మహిళలు వివిధ రకాల కారణాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్నారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ కావడంతో అత్యాధునిక చికిత్స అందించడంతో రోగం నుండి కోలుకొని వారి పనులు వారు చేసుకుంట ున్నారని తెలిపారు. వారి జీవితాలను చూసినట్లయితే ఆసుపత్రి సామర్థ్యం, అంకిత భావం కనిపిస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు డబ్బు ఉన్న వారికే కాకుండా నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీతో



అత్యాధునిక చికిత్స అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. దైనిక జీవితంలో మద్యం, జంక్ ఫుడ్, పొగ తీసుకోవడం,జీవనశైలిలో మార్పు తో శరీరంలో కలిగే మార్పులను వెంటనే గుర్తించి తొలిదశలోనే ఆసుపత్రికి రావాలన్నారు. సిటీ స్కాన్,ఎంఆర్ఐ స్కాన్, పిఈటి సిటీ స్కాన్, బయాప్సీ లాంటి విధానాల్లో సమగ్రంగా వాళ్లకు పరీక్షలు జరిపి పరిస్థితి అంచనా వేశాక,రోగం నిర్ధారణ అయ్యాక చికిత్స ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఐదు నుండి ఆరు వారాల అదునాతన రేడియేషన్ థెరఫీ,వారానికి ఒకసారి కీమోథెరపీ,మూడు వారాల బ్రాకి థెరఫీలతో కూడిన ప్రత్యేక చికిత్స అందజేస్తామన్నారు. కొద్దిరోజుల్లోనే రోగం నుండి బయటపడి మామూలు వ్యక్తులుగా జీవించవచ్చు అన్నారు. ఈరోజుల్లో జీవనశైలి మార్పులో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి మనిషి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలి దశల్లో ఆసుపత్రిలో జాయిన్ అయితే తొందరగా రోగం నుండి కోలుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర, పిఆర్ఓ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ (కనక సోమేశ్వర స్వామి ) ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





మల్లాపూర్ ఫిబ్రవరి 25 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా మహాశివరాత్రి ని పురస్కరించుకొని మల్లాపూర్ లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.జిల్లా ఎస్పీ వెంట రూరల్ సీఐ కృష్ణ రెడ్డి , సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు ఉన్నారు.

## మహాశివరాత్రి ని పురస్కరించుకొని జిల్లా లోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**-జాతరకి వచ్చే భక్తులకు భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి.**

**- పెంబట్ల శ్రీ దుబ్బ రాజన్న స్వామి ఆలయాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ .**



సారంగాపూర్ మండలం ఫిబ్రవరి 25(తెలంగాణ దినపత్రిక) : సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలుజరగకుండాఏర్పాట్లుచేయాలనిసూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కృష్ణ రెడ్డి , సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి, మల్లాపూర్ ఎస్.ఐ రాజు పాల్గొన్నారు.


## మండలిలో బీసీ వాయిస్ "ప్రసన్న" తోనే సాధ్యం


**-జిల్లా గౌడ సంఘం బిఎస్పి రాష్ట్ర నేత ల పిలుపు**




సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)సమాజంలో సగానికి పైగా ఉన్న బిసి వర్గాల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ ను గెలిపిద్దామని సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల వెంకన్న లు పిలుపు ఇచ్చారు.సామాజిక సేవలో విశేష సేవలు అందిస్తూ తాను పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి గుడ్ బై చెప్పి బీసీల వాయిస్ మండలిలో వినిపించడానికి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచారని పేర్కొన్నారు. 56 శాతం బీసీలే ఉన్నారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం బీసీలకు ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బీసీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా గ్రాడ్యుయేట్లకు ఉపాధ్యాయులకు అందరికీ సేవలు అందించడానికి ముందుకొచ్చానని చెబుతున్న ప్రసన్న హరికృష్ణకు బీసీ సంఘాలు మద్దతు ఇస్తున్నాయని వెల్లడించారు. గత ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో రిటైర్డ్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ కు సంబంధించి ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు అందరూ చూస్తున్నారు అని స్వయంగా ముఖ్యమంత్రి నోటి నుంచే 80 వేల కోట్ల డ్యూ ఉన్నట్టుగా ప్రస్తావించారని అన్నారు. తమ అవసరాలకు డబ్బు రాకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్న తీరు ప్రభుత్వాల నిర్వాకాన్ని తెలుపుతోందన్నారు. ఈ సమస్యలను తమ వాయిస్ ద్వారా చట్టసభల్లో వినిపించలేని దుస్థితి నెలకొందన్నారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వారిని పోటీలో నిలబెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా పట్టభద్రుల ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల వారికి న్యాయం జరిగేలా ప్రసన్న హరికృష్ణను గెలిపించడమే లక్ష్యంగా మద్దతు ఇద్దామని పేర్కొన్నారు. బహుజనవాదం బలంగా నడుస్తున్న తరుణంలో, బీసీల పక్షాన నిలిచిన ప్రసన్నకు మద్దతు ఇవ్వడం ద్వారా ఒక మంచి సామాజిక సేవకున్ని గెలిపిద్దామని కోరారు.ఇందులో జిల్లా అధికార ప్రతినిధి కందుకూరి రామా గౌడ్, బండారి శ్రీనివాస్, బాలసాని అంజయ్య, వికృతి పరశురాములు గౌడ్, పరకాల చిన్న అంజయ్య, వికృతి ముత్తయ్య, జగన్, తీగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కవ్వగూడ గ్రామంలో ప్రమాదకరంగా మారిన కరెంటు తీగలు...





రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక.కరెంటు వైర్లు చెట్లకు ఆనితే చెట్లని కొట్టేసిన విధానం మనం చూసాం కానీ కరెంటు వైర్లను తీసుకువచ్చి చెట్లకు కట్టిన వైనం కవ్వగూడ గ్రామంలో సర్వే నంబరు 390 వ్యవసాయ భూమిలో చోటుచేసుకుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కవ్వగుడ గ్రామంలో రైతుల పొలాల్లో కరెంటు తీగలను అధికారులు పచ్చని చెట్టుకు కట్టారు. చెట్టును తాకినప్పుడు షాక్ కు గురవుతున్నామని స్థానికులు మొరపెట్టుకున్న కరెంటు లైన్ మెన్ ఏఇ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు మండిపడుతున్నారు. రైతుల పొలాల్లో క్రిందికి వేలాడుతూ కరెంటు తీగలు ఉన్న దాని నిమిత్తం అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ రైతులు అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే అధికారులు స్పందించి కరెంటు తీగలను సరి చేయవలసిందిగా గ్రామ సోషల్ ఆక్టివిటీ మెంబర్ రొడ్డ క్రాంతికుమార్, గ్రామ రైతులు, వడ్ల పెంటయ్య,సత్తయ్య, కుమార్, విష్ణు, ప్రభు, వ్యవసాయ కూలీలు కోరారు.

## వేములవాడ రాజన్న భక్తులకు ఉచిత అల్పాహారం ప్రారంభించిన ప్రభుత్వ విప్





వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక. మహాశివరాత్రి పర్వదిన పునస్కరించుకొని రాజన్న భక్తులకు ఉచిత అల్పాహారాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. వారి వెంట ఆలయ ఈవో కే .వినోద్ మరియు ఉత్సవ కమిటీ ధర్మకర్తలు, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమరయ్య, ముప్పిడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ ప్రగతికి మూలం సైన్స్..




రాయికల్ ఫిబ్రవరి 25(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలం లోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మానవ ప్రగతికి మూలం సైన్స్ అని, విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కనబరచటం ద్వారా నేటి బాలలే భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు అని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారిని అభినందించారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ పిల్లలలో సైన్స్ ద్వారా అన్వేషణ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బొప్పారపు మానస, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు...



వాలీబాల్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేమెచ్చా ఐ పత్రికఫిబ్రవరి25అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట(మండలం), దిబ్బగూడెంలో నిర్వహిస్తున్న దిబ్బగూడెం గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా లిఅశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు హాజరై టోర్నమెంట్ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు.ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ టోర్నమెంట్ నిర్వహించుకోవాలని.క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రీడాకారుల మధ్య స్నేహ బంధాన్ని పెంపొందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కునుసొత్తు చిట్టి బాబు,మహిళా నాయకురాలు యట్ల వెంకమ్మ,నలుపు నాగేంద్ర, కె బాలాజీ,తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునితో ముస్తఫ భేటి...



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 25: భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా నూతన అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లతో ఆ పార్టీ జిల్లా మైనార్టీ నేత మహమ్మద్ ముస్తఫ తో పాటు నాయకులు గోధుమల హరికృష్ణ,కొండ సంపత్ రెడ్డి లు మంగళవారం భేటీ అయ్యారు.పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించి అభినందనలు తెలిపారు. జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్, వెంకటేశ్వర్లు తో కూడిన ఆ లింగన చిత్రపటాన్ని జిల్లా అధ్యక్షునికి బహూకరించారు.ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ..డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా యువ నాయకులు వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించడంతో తొలిసారిగా కేసముద్రంలోని ఆయన స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలిపినట్లు చెప్పారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ అన్ని స్థాయిలలో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.

## అనీల్ యాదవ్ ను సన్మానించిన కల్లూరు యువత



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 25కల్లూరు గ్రామం నుండి తెలంగాణా రాష్ట్రం తరపున,71%ర్% జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆడి,తిరిగి ఈరోజు మన కల్లూరు గ్రామానికి విచ్చేసిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కి,మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికిన కల్లూరు యువత అక్కడే ఘనంగా సత్కరించి అభినందించిన కల్లూరు గ్రామ యువత, భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉంటూ,కల్లూరు గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళాలని, క్రీడారంగంలో దేశం గర్వించేలా నీ ప్రతిభను కనపర్చాలని,మనసారా కోరుకుంటూ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుడిగే సతీష్ కుమార్, చామకూరి వినోద్,చామకూరి పని చేసిన కుమార్,అనంతు సతీష్,పుల్లెంల వీరస్వామి,బుడిగ వినయ్, కుక్కడపు మనోజ్,కటిగోల నవీన్, అనంతు వేణు, బత్తిని సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి

తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవసానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. ( ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరిస్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దాని వలన కూడా నిరుద్యోగం మరింత పెరిగిపోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ చిన్నంబావి మండల అధ్యక్షునిగా నక్క సుధాకర్



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక25సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వనపర్తి జిల్లా చిన్నంబావి మండల అధ్యక్షునిగా నక్క సుధాకర్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దర్గేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ మరియు బి.దర్గేశ్ నక్క సుధాకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్క సుధాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో వనపర్తి జిల్లా చిన్నంబావి మండల అధ్యక్షునిగా నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హామీలు ఇవ్వడమే కాదు నెరవేర్చాలి

**-ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని ఖండించాలి**

**-కన్వీనర్ దొడ్డి తాతారావు**



చర్ల ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలో సత్యనారాయణ పురం పంచాయితీ శివలింగాపురంగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయి విస్తృతస్థాయి సమావేశం మండల కన్వీనర్, కో కన్వీనర్ దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో సూర్య నారాయణ రాజు అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని ఖండించారు. రైతులకు ఇస్తానన్న రైతుబంధు సకాలంలో ఇవ్వాలని, ఆసర పెన్షన్లు రూ 4 వేలు, వికలాంగులకు రూ 6 వేలు ఇస్తానన్న పెన్షన్ లను వెంటనే ఇవ్వాలని, మహిళలకు ఇస్తానన్న రూ 2,500, పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు తులం బంగారం, ఆటో డ్రైవర్లుకు రూ 12 వేలు వెంటనే ఇవ్వాలని అన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయలేదని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయడంలేదని కావున ప్రజలంతా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ మన పార్టీ సర్పంచులను గెలిపించి, ప్రభుత్వానికి మన ఓటు ద్వారా నిరసన తెలియజేయాలని అన్నారు. అప్పుడే ఈ ప్రభుత్వం పేదలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జీ కుంజా నాగేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు, తడికల బుల్లెబ్బాయి, అంబోజి సతీష్, పాయం తిరుపతి, మిడయం రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

# రాయికల్ పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలి....



రాయికల్ ఫిబ్రవరి 25(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ నీటి తోనింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణ పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ డి- 52కెనాల్ నీటితో నింపాలని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ కు రైతులు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం చెరువులో నీటి స్థాయి అధికంగా ఉందని ప్రస్తుతం చెరువులోని నీటి భూగర్భ స్థాయికి చేరేలా ఉందని అన్నారు. త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సుతారి తిరుపతి,ముత్యం రాజు, మహేష్ గౌడ్ గంగారెడ్డి,రాము, గోపి,సత్యం,రాము,నరేందర్ , నరేష్, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పండగకు ముస్తాబైన శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర ఆలయం...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ సంగమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబు చేశారు. ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే మహాశివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గణపతి మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలు మూడు రోజులు జరగనున్నట్లు తెలిపారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి..



భీమారం ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి దుర్గం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ బీజేపీ బలపర్చిన ఎం ఎల్ సి అభ్యర్థి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ మాడెం శ్రీనివాస్, మండల కన్వీనర్ ఆవిడపు సురేష్ , ఆకుదారి శెంకర్ , గాలిపెల్లి నాగభూషణం, దుర్గం జెనార్ధన్, సెగ్గెం మల్లేష్, దుర్గం వినోద్, తగురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన

**-గండు శ్రీధర్ యాదవ్**

నల్లబెల్లి ఫీబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ పార్టీ నూతన ఎన్నిక బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా గండు శ్రీధర్ యాదవ్ ను ప్రకటించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు బానోత్ సారంగపానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు





**-ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముస్తాబవుతున్న ఆలయం**

**-మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

వేములవాడ, ఫిబ్రవరి25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దక్షిణకాశీ క్షేత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు. క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

# సైనిక్ స్కూల్ లో సంపూర్ణ బాలల వికాసం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 25.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్, కరీంనగర్ జిల్లాలో సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న సంపూర్ణ ప్రాజెక్ట్ చొరవతో సంపూర్ణ బాలల వికాసం కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. దీనిలో సామాజిక బావోద్వేగాలను ఎలా ఆదిగమించాలి అనేవి పిల్లలకు నేర్పించారు . (సర్కిల్ టైమ్ ఆక్టివిటీ )వృత్త సమయం పాఠశాలలో పిల్లలతో చేసే ఒక ప్రత్యేక సమయం. ఈ సమయంలో పిల్లలు వినడం, మాట్లాడటం, పంచుకోవడం వంటివి చేస్తారు. విద్యార్థుల్లో రక్షణ సానుకూల వాతావరణం నెలకొల్పడానికి ఇది సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో కర్నల్ కె సి రావు , డైరెక్టర్, జి . కాళహస్తి,కె కె గౌతమి, టీచర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు





కొల్చారం/తెలంగాణ పత్రిక/ ఆ%శీ%సాన్పల్లి వెంకటాపూర్ గ్రామంలో ఏరువాక కేంద్రం - సంగుపేట్ వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది , ప్రధానంగా ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మరియు సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ( కో-ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వరి పొలములో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగింది, ఈ లక్షణాలు గమనించనట్లయితే పొలములో అడుగు పెట్టినపుడు బుడగల రూపంలో నీరు మారి, మొక్కను వేర్లతో బయటకి తీసినప్పుడు కుళ్ళిన కోడి గుడ్ల వాసన వచ్చును, ఈ లక్షణాలకు ముఖ్య కారణం కాంప్లెక్సు ఎరువులు ఎక్కువగా వాడటం అలాగే వేర్లకు సరిగ్గా నీరు అందక పోవడం .నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలి అలాగే జింకు సల్ఫేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని ముఖ్యంగా నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువును పొలమంతా చల్లి కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం వుంటుంది అని తెలిపారు.పొలములో అక్కడక్కడ అగ్గి తెగుళ్ళ లక్షణాలు గమనించడం జరిగింది నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రా.లేదా ప్రికాప్సిస్ట్రోబిన్ ం ట్రైసైక్లో జోల్ ( గెలీలియో సెన్స ) 2 మీ. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు . ఈ కార్యక్రమంలో - ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, టిఆర్ఎస్ తోర్నాల శాస్త్రవేత్త డా.శ్రీజయ ( మృత్తికా శాస్త్రం), ఇంచార్జీ జిల్లా వ్యవసాయ అధికారి ఐసి వినయ్ కుమార్, కౌడిపల్లి ఏ.డి.ఏ పుణ్యవతి, కూల్చరం మండల వ్యవసాయ అధికారిని శ్వేతా కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి , డిఏఏ టిటిసి ఆయా గ్రామ రైతులు నున్సవత్ బాబు , సర్వన్, వినోద్, పెద్దోళ్ల లక్ష్మణ్ , పరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీతో బిఆర్ఎస్‌కు చీకటి ఒప్పందం

**-జైలుకెళ్లొచ్చి న కవిత'వేం' పై విమర్శలు తగవు.**

**- కవితకు కాంగ్రెస్ నాయకుల హితవు.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 25: కాళేశ్వరం తో పాటు అనేక కుంభకోణాలలో చిక్కుకున్న కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లాల్సి రావడంతో మోడీతో బిఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నదని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయడం లేదన్నారు.స్థానిక గెస్ట్ హౌస్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశం నిర్వహించింది. సమావేశంలో వారు మాట్లాడుతూ మద్యం స్కాంలో జైలు జీవితం గడిపి వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు మచ్చలేని వేం నరేందర్ రెడ్డిని విమర్శించడం తగదని హితవు పలికారు.కేసముద్రంలో మిర్చికి క్విం.రు.25 వేలు వచ్చే విధంగా వేం నరేందర్ రెడ్డి సీఎం కు చెప్పే టైం లేదా అని కవిత విమర్శించడం పై కాంగ్రెస్ నేతలు ఫైరయ్యారు.మిర్చి రేటు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంటుందని కవితకు తెలిసి కూడా రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు.మీ తండ్రి అధికారంలో ఉన్నప్పుడు మిర్చి ధర కేవలం రూ. 4నుంచి 6 వేల మధ్య ఉండేదని గుర్తు చేశారు.రైతులకు సంకెళ్లు వేసింది మీ ప్రభుత్వ మేనన్నారు.మీరు కట్టింది కాళేశ్వరం కాదని కూలేశ్వరమని కమీషన్ల కోసంకక్కుర్తి పడి రైతాంగాన్ని మోసం చేశారని దుయ్యపట్టారు. కార్యక్రమంలో రత్నపురపు యాకయ్య,యాదగిరి, యాలాద్రి,కిషన్ నాయక్,సైదులు,సుందర్,ఐలయ్య,ఉప్పలయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2 న జిల్లాకు వనపర్తికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ముఖ్యమంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు, వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి

## -ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి

సిరిసిల్ల, ఫిబ్రవరి24,(తెలంగాణ పత్రిక)శాసనమండలి ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్ లకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి



రెండుసార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు



తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండేలా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని, సెక్టర్ అధికారులు ఈ బాధ్యతను తీసుకోవాలన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. శిక్షణలో పీఓ 40, ఏపీఓలు 40, ఓపీఓలు 88, మైక్రో అబ్జర్వర్స్ 15 మంది పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం మొత్తం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం



వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో రాజన్న భక్తులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులతో, అధికారులతో కలసి ప్రారంభించారు,లిరాజన్న భక్తులు, ప్రయాణికులు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోనీ స్వామి వారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.

# వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల అధికంగా వలకు నోటీసులు

## -వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి. నల్ల పన్నుల వసూలు పై ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని వేగంగా లక్ష్యాలను సాధించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. (మంగళవారం) వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో జంగిడి పురం ప్రాంతంలో పర్యటించిన వనపర్తి జిల్లా కరెక్టర్ ఆదర్శ్ సురభి. మున్సిపాలిటీ సిబ్బంది ఇంటి టాక్స్ వసూలుచేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో బేటీ అయ్యారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ మునిసిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ. నల్ల వసులు వాసుల వేగం పెంచాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించడానికి వీలు లేదని సూచించారు. బ్లాక్'ల వారిగా ఇంటి పన్ను వసూలు. నల్ల పన్ను వసూల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా ఇంటి పన్ను వసూలు. నల్ల పన్ను వసూలు. అయ్యేలా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీ బిల్ కలెక్టర్లు. రోజు ఉదయం 7:00 కు పూరపాల శాఖ కార్యాలయాలలో హాజరు వేసి క్షేత్ర స్థాయిలో విధులకు హాజర్కై. ఇంటి పన్ను వసూలు, నల్ల పన్ను వసులు మొదలు పెట్టాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పన్ను వసూలుకు వెళ్లే



సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. ఇంటి యజమానితో ప్రాపర్టీ వసూలు వెళ్లే మున్సిపల్ సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది ప్రాపర్టీ వసూలు గాని. నల్ల వసులు గాని ఇంటి యజమానితో ఏ విధంగా తీసుకోవాలనే విషయంపై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. మున్సిపాలిటీలో అకాయిలు ఉన్న వారికి నోటీసులు పంపించాలని. తపాల శాఖ ద్వారా గాని డోర్ టు డోర్ వెళ్లేటప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి ఆదేశించారు. బాల్క్ మెసేజ్



ల ద్వారా కూడా బకాయి దారులకు పన్ను చెల్లింపు పై సందేశాలను పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని బ్లాకులలో పన్ను వసులుకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటుచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పై సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పూరపాలక పరిధిలో నల్ల చెరువు ట్యాంక్ బండ్ సుందరికరణ అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిపించి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ అధికారులకి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి. వనపర్తి జిల్లా అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక జనావళిపై ప్రపంచవ్యాప్తంగా దౌర్జన్యం

ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాలలో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిలలో-ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో- ఉంది. ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగిపోవడం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి.

# ఉద్యమ నాయకులు వై అశోక్ కుమార్ ని గెలిపించండి...

## -ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొండి.
## -శాసనమండలి పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిది.

హుజురాబాద్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 27వ తారీకు నాడు ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి ఓటు వేయవలసి ఉంటుందని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో పోటీ చేసే వ్యక్తులు ఈసారి కార్పొరేట్ మరియు రియల్ ఎస్టేట్ రంగాల నుండి రావడం బాధాకరమైన విషయమని ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొని శాసనమండలి పంపించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉందని గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగిన వై. అశోక్ కుమార్ అనే నాకు మీ మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యల పైన గొంతు విప్పి మాట్లాడేందుకు అవకాశం కల్పించగలరని జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై అశోక్ కుమార్ తెలియజేశారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చి వారిని శాసనమండలి పంపేందుకు



సంసిద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి ఓటు వేయాలని బి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కొమ్ము రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిలబడిన తిరుపతి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, టి పి టి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోశయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పరశురాములు, టి పి టి ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు శ్రీ పూల రాజమౌళి, దేవానందం, సార్భద్రస్వామి, నేదురు కనకయ్య, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్ లో విలేకరుల సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్

ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ హై కమాండ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నరేందర్ రెడ్డి గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి అన్నారు. యువతను ఆదుకునేందుకు నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట మరిచింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినాము సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేశారు గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనం ఇవ్వడంలో జాప్యం చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకటో తారీఖు నాడు వేతనాలు ఇస్తున్నాం పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా జీవన్ రెడ్డి నీ గెలిపించారు అని గుర్తు చేశారు బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టి పట్టభద్రుల పక్షాన నిలిచారు జీవన్ రెడ్డి స్థానంలో నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అవకాశం



కల్పించిన నేపథ్యంలో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ పాయింట్స్, పార్కింగ్ ప్రదేశాలు సందర్శించిన జిల్లా ఎస్పీ

వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక. మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ఆయా ప్రాంతల్లో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను,దర్శన ప్రదేశాలు,ధర్మగుండం,శివర్చన జరుగు ప్రదేశం,క్యూ లైన్స్ ,గర్భగుడి పరిసర ప్రాంతాలు పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీస్ అధికారులకు,సిబ్బంది కి భక్తులకు ఇబ్బందులు కలగకుండా





# స్వయంగా తెలుసుకున్న విషయాలు పూర్తి విజ్ఞానాన్ని అందిస్తాయి : ఎంఈఓ వెంకటేశ్వర్లు

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక)విద్యార్థులు అన్వేషణద్వారాతమలోనిసృజనాత్మకతనుపెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి పి. వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో భాగంగా, మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం నేతృత్వంలో నిర్వహించిన 'మునగాల విజ్ఞానోత్సవం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రయోగపూర్వకంగా స్వయంగా తెలుసుకున్న విషయాలు పూర్తి విజ్ఞానాన్ని అందిస్తాయని ఆయన అన్నారు. మండల విద్యాశాఖ సౌజన్యంతో, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం భాగస్వామ్యంతో ఆద్యంతం అట్టహాసంగా నిర్వహించిన ఈ సైన్స్ దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన చిన్నారులు 76 సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారని సైన్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్స్ తో పాటు నృత్యరూపకాలు కూడా అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రిటైర్డ్ మండల విద్యాధికారులు గుండు సైదులు, ఓరుగంటి రవి, మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరెడ్డి, టి.లక్ష్మి నరసింహారావు, ప్రిన్సిపల్ బోర సైదయ్య గౌడ్ లను, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాస్, ఎండి యాకుబ్ అలీ, శ్రీనివాసరావు, గోవర్ధన్, జ్యోతి, ఫిజికల్ డైరెక్టర్ ఆజం అలీ తదితరులను అబ్దుల్ కలామ్ సైన్స్ ఫోరం పక్షాన ఘనంగా సన్మానించారు.

# పోకలగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య పంచాయతీ కార్యాలయం నందు నిక్షయ్ షీవిర్ కార్యక్రమం



చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25. భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా తెలంగాణ రాష్టం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోకలగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య పంచాయతీ ఆఫీసు నందు ప్రజలకు వైద్యాధికారి తనూజ క్షయ వ్యాధి పై అవగాహన,కల్పిస్తూ అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కాబట్టి క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణించిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడా లో రక్తం పడటం , మెడ చుట్టూ, సంకలో, గజ్జలో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు మరియు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్నవారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతోపాటు కుటుంబ సభ్యులకు మరియు సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని అన్నారు.

# హుస్నాబాదులో పర్యటించిన కలెక్టర్..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మంగళవారం పర్యటించారు. ముందుగా హుస్నాబాద్ పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి మరియు తాసిల్దార్ రవీందర్ రెడ్డిలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

# నమిల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఎం. శ్రీవాణి, కలెక్టర్ గా యు.కల్పన,డిప్యూటీ కలెక్టర్ గా బి .భాను శ్రీ, డి.ఈ.ఓ గా,ఎన్ ఫాతిమ,ఎం. ఈ. ఓ.గా వి.కావ్యశ్రీ చక్కగా పాత్రలు పోషించారు.ఉపాధ్యాయులుగా అఖిల,రేఖ,సౌమ్య, వైష్ణవి,దివ్య, శైలజ,పూజ శృతి,భవ్య,ఇంకా కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా పాల్గొన్న విద్యార్థులు అఫీషియల్స్ గా పాల్గొన్న విద్యార్థులు వారి అనుభవాలను వివరించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు తమకు కేటాయించిన పదవులను చక్కగా నిర్వహించారని ప్రశంసిస్తూ అభినందించారు.భవిష్యత్తులో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు,ఎం శ్రీనివాసరెడ్డి రాధా రాణి,మహిపాల్ రెడ్డి,మధుసూదన్, వీరస్వామి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సరుకులతో వంట చేయాలి...

## -సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి
## - పాలమాకుల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నంగునూరు, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):హాస్టల్లో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 93 మంది విద్యార్థులు గల ఈ హాస్టల్లోని డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న మంచాలు, పరుపులను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్ పరిశీలించారు. పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను చేతిలోకి తీసుకొని పరిశీలించి నాణ్యతగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సరుకులను సరఫరా చేసే కాంట్రాక్టర్ ఎప్పుడైనా తక్కువ నాణ్యత కల్గినవి పంపిస్తే వెంటనే తిరిగి పంపాలని, ఇట్టి వివరాలను అధికారులకు అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి భార్గవ్ ని ఆదేశించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పరిరక్షించాలని అన్నారు. హాస్టల్ భవనం పైకప్పు అక్కడక్కడ పెచ్చులూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజ్ కాకుండా మరమ్మతు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హామీద్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నంగునూరు తహసిల్దార్ సరిత తదితరులు ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో 1962 సిబ్బంది...





## -నెలల తరబడి జీతాలు రాక.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయే కుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు ములుగు జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది,తీరనిదిమాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. పారవేట్ ధనుంజయ్ మాట్లాడుతూ సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు గురువులకు గుర్తింపు తేవాలి.





## - మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్,

నంగునూరు, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు సామాజిక అవగాహన కల్పించుకుని, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, తద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకొని తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు గుర్తింపు తీసుకురావాలని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యా బోధన చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పలారపు కృత్తిక, ప్రధానోపాధ్యాయురాలిగా బచ్చన్నపేట రక్షిత, జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా గంగర బోయిన శివకుమార్, బెదురు శ్రీజ, బెదురు వర్షిత, అచ్చిన గ్రీష్మ, కదారి రఘువీరారెడ్డి, కొమురవెల్లి రాజు, మయోజు రమణ, జాప అరుణ్ కుమార్, గంగరబోయిన అభిలాష్, నరిగే కార్తీక్, మహమ్మద్ మల్కమ్మద్, బత్తుల వైష్ణవి, తిప్పారం సంకీర్తన, బండారి శరణ్య, దున్నపోతుల రాజేశ్వరి, డీఈవో సహాయకురాలిగా పిల్లి శైలజ, జిల్లా ఉప విద్యాధికారి సహాయకుడిగా జాప నందకుమార్, ఆఫీస్ సబార్డినేట్ లుగా గోవిందారం శివకృష్ణ, నరిగే సుబ్రాంత్ వ్యవహరించారు. విద్యార్థుల బోధన తీరును ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరుశురాములు, భైరి సత్తయ్య, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథశర్మ, ముసలి రాజయ్య, తడకంటి రాజు విద్యార్థుల బోధన విధానాన్ని, తరగతుల పర్యవేక్షణను పరిశీలించి ఉత్తమ బోధకులను ఎంపిక చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించడం ద్వారా పొందిన అనుభవంతో భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. తమను చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తించాలని చెప్పారు.

# వేములవాడ మహాశివరాత్రి సందర్భంగా ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నాయకులతో కలిసి ఎగ్జిబిషన్ స్టాల్స్ ను పరిలించి సరదాగా వాటిని ఎక్కారు.

# ఆపదలో అండగా ఇంజ నరేష్ ఇంజ నర్సయ్య ఫౌండేషన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25 ఇంజ యాదగిరి అనారోగ్యం తో మరణించగా కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ అంత్యక్రియల నిమిత్తం మంగళవారం 5,000 రుపాయల ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు ఇంజ శ్రీరాములు చేర్యాల నాగయ్య ఇంజ ఎల్లయ్య చేర్యాల లక్ష్మయ్య ఇంజ కృష్ణ ఇంజ దాస్ ఇంజ గణేష్ ఇంజ బాల్ రామ్ చేర్యాల నరేష్ కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్ బూడిద భాస్కర్ చేర్యాల వినోద్ కుమార్ ఇంజ కుమార్ ఇంజ కర్ణకర్ ఇంజ వినయ్ ఇంజ ఏసు చేర్యాల నరేష్ ఇంజ స్వామి వేల్పుల జయంత్ ఇంజ కార్తీక్ ఇంజ పవన్ కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆ గోధుమలతోనే బట్టతల సమస్య...

జుట్టు ఒత్తుగా ఉండాలని కోరుకోనివారెవరూ ఉండరు. కానీ ఎలాంటి కారణం లేకుండా ఉన్నట్టుండి జుట్టు రాలిపోతే...? దానికి మనం రోజూ తినే సాధారణ ఆహారమే కారణమమైతే? చాలా చిత్రమైన సమస్య కదా...! మహారాష్ట్రలో ఇటీవల ఇదే సమస్య తలెత్తింది. ఆ సమస్యకు గోధుమలు కారణమని తాజాగా తేలింది. ఆ విశేషాలు ఏమిటంటే...చిన్నా, పెద్దా అందరికీ సమస్య..అది మహారాష్ట్రలోని బుల్దానా జిల్లా. ఆ జిల్లాలో గత ఏడాది డిసెంబర్ లో ఒక్కసారిగా కలకలం మొదలైంది. దానికి కారణం... ఆడా, మగా, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరికీ జుట్టు ఊడిపోతూ... బట్టతలలా మారిపోతుండటమే. సమస్య ఏమిటో అర్థంకాక, పీక్కోవడానికి జుట్టూ లేక చాలా మంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ జిల్లాలోని సుమారు 18 గ్రామాల్లోని 279 మందిలో అకస్మాత్తుగా వెంట్రుకలు రాలిపోయే 'ఆక్యూట్ ఆన్ సెట్ అలోపేసియా టోటాలిస్' సమస్య వచ్చింది. ఇది జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడంతో పరిశోధకులు దీనిపై దృష్టి సారించారు.

# క్రీడా మైదానం కు నిధులు మంజూరు చెయ్యాలి..

భీమారం ఫిబ్రవరి 26 (తెలంగాణ పత్రిక ):భీమారం లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి క్రీడా మైదానం కు నిధులు మంజూరు చేయాలనీ చెన్నూరు ఎం ఎల్ ఏ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భీమారం మండల యువ కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ తన మిత్ర బృందం తో హైదరాబాద్ లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం లోని అధికారులను కలిసి భీమారం లోని ఇండోర్ స్టేడియం కి సంబంధించి నిధులను విడుదల చేయాలని సాధ్యమైనంత తొందరగా పనులు ప్రారంభించాలని స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ రాష్ట్రం ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కొక్కుల నరేష్ మాట్లాడుతూ క్రీడా మైదానం అందుబాటులో కి వస్తే ఎంతో మంది యువతకి ఉపయోగ పడుతుంది. ఎన్నో సంవత్సరాలనుంచి యువత ఈ క్రీడా మైదానము ఎప్పుడు అందుబాటులో కి వస్తుందని ఎదురు చూసారు.




## సీఎం రేవంత్ రెడ్డి సభలు
# గ్రాండ్ సక్సెస్

- పట్టభద్రుల్లో విశ్వాసం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
- నరేందర్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనా
- నలు దిక్కులా కప్పేసిన కాంగ్రెస్ దండు
- పట్టభద్రుల్లో బలంగా పాతుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రసంగాలు
- చేసింది ధైర్యంగా చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని రికార్డులు బ్రేక్ చేసిన రేవంత్

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఈ సభల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసం నింపారు. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపారు. ఈ సభల విజయవంతంతో ఉట్కూరు నరేందర్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకగా మారింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సొంత బలగంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార సభల ద్వారా రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాలు పట్టబద్రుల్లో చెరగని ముద్రను వేశాయి. చెప్పిందే చేస్తానని, చేసేదే చెప్తున్నానని, ఇంకా చేయాల్సి ఉందని తనపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం ఉంటేనే ఓట్లు వేయాలని ప్రసంగిస్తూ పట్టభద్రుల మనసును దోచేశారు. ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని నూతన ఉరవడికి శ్రీకారం చుట్టారు. గతంలో ఉన్న రికార్డులను బ్రేక్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఇప్పుడు రాష్ట్రమంతటా "హాట్ టాపిక్"గా మారాయి. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తూ, గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు కనిపిస్తుంది. రాష్ట్రంలో వివిధ స్థాయిలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తాము చేసిన ఏడాది ప్రజా పాలనలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూ, చేయబోయే పనుల గురించి వివరిస్తూ ప్రచారంలో నిమగ్నం అయింది.

**నలు దిక్కులా కప్పేసిన కాంగ్రెస్ దండు**

రాజకీయాలకు కొత్త పరిచయం అయిన వుట్కూరి నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ సాహసమే చేసిందని చెప్పవచ్చు. అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి ప్రచారంలో బీజేపీకంటే ముందు వరసలో ఉంది. మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను, కార్పొరేషన్ చైర్మన్లను రంగంలోకి దించిన కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుంది. మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అప్పగించిన బాధ్యతలను భుజాన ఎత్తుకొని అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తున్నారు. అన్ని స్థాయిల నాయకులను సమన్వయం చేస్కుంటూ నియోజకవర్గం, జిల్లా స్థాయి ఆత్మీయ పట్టభద్రుల సమావేశాలు నిర్వహిస్తూ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నారు.
జిల్లాలోనే క్యాంపులు వేసి ఇంచార్జిలు ఎప్పటికప్పుడు నాయకులను, కార్యకర్తలతో కలిసి పట్టభద్రులను కలిసే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ సఫలం అయిందని పట్టభద్రులు చర్చించుకుంటున్నారు. నాలుగు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ నలు దిక్కులా కప్పేసి ముమ్మరంగా ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వస్తున్న స్పందన చూసి ప్రత్యర్థి పార్టీలు నీళ్లు నములుతున్నాయి. ఎన్నడు లేని కాంగ్రెస్ పార్టీ నాయకులందరు ఏకమై పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న ప్రతి సన్నివేశం ఇటు కార్యకర్తల్లో కూడా నూతన ఉత్తేజం నింపుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వాన్ని చూసిన ప్రత్యర్థి వర్గాలకు ఈర్ష్య కలుగుతుందని పట్టభద్రుల మధ్య చర్చ జరగడం గమనార్హం.

**బలంగా పాతుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రసంగాలు**

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాల పర్యటనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరిని ఆకట్టుకునే ప్రసంగాలు చేశారనే టాక్ వినిపిస్తుంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందజేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల కష్టాలు తీర్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. తమ ప్రభుత్వం చేసిన పనులు నచ్చితేనే తమ అభ్యర్థికి ఓటు వేయాలని, తమ ప్రభుత్వం చేసిన పనులు నిజమని నమ్మితేనే గెలిపించాలని చెప్పిన ఆ "సన్నివేశం" ఒక్కసారిగా అక్కడ సమావేశంలో ఉన్నవాళ్ళందరిని ఆశ్చర్య చకితుల్ని చేసింది.
ఇంత ధైర్యంగా తాము చేసిన పనులు చెప్పే ముఖ్య మంత్రిని ఎక్కడా చూడలేదని ఓటర్లైన పట్టభద్రులు అభిప్రాయపడుతున్నారు. నాయకులందరిని రేవంత్ రెడ్డి సమన్వయం చేస్కుంటు ముందుకు సాగిన జిల్లాల పర్యటన అటు పట్టభద్రుల్లో, ఇటు కాంగ్రెస్ క్యాడర్ లో మంచి జోష్ ను నింపిందనే చెప్పవచ్చు. బహిరంగ సభలకు హాజరై తిరిగి వెళ్తున్న పట్టభద్రులు నా ఓటు కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికే, నీ ఓటు ఎవరికి అని పక్కనున్న మరో పట్టభద్రున్ని అడగగా ఇంకెవరికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికే తన మొదటి ప్రాధాన్యత ఓటని బదులివ్వడం ఆ మాటలు విన్న పట్టభద్రులందరు నరేందర్ రెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనని తమ మనోగతాన్ని వ్యక్తం చేయడం నరేందర్ రెడ్డి గెలుపును సూచిస్తుంది. మొత్తం మీద రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు దోహదపడబోతుందనే చర్చ కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ వర్గాల్లో ప్రచారం విస్తృతంగా వినిపిస్తోంది.

**పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని రికార్డులు బ్రేక్ చేసిన రేవంత్**

ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఒకరాష్ట్ర ప్రభుత్వాధినేత ప్రచారంలో పాల్గొనడం, గతంలో ఏ ముఖ్య మంత్రి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడం చూశాం.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా ప్రచారంలోకి దిగి ప్రభుత్వం చేసిన పనులను ధైర్యంగా చెబుతూ కుండ బద్దలు కొట్టారు. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టభద్రులకు చేరువయ్యే ప్రయత్నం చేసింది. నేరుగా ముఖ్య మంత్రి ప్రచారానికి రావడంతో రాష్ట్ర ప్రభుత్వం పట్టభద్రుల సమస్యలను వినే ప్రయత్నం చేసిందనే ప్రచారం ఊపందుకుంది.
ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు రాష్ట్రంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన విషయాన్ని పట్టభద్రులకు వివరిస్తుంది. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులకు అండగా ఉంటుందనే విశ్వాసాన్ని పట్టభద్రుల్లో, ప్రజల్లో నింపిందని ఆయా వర్గాలు మాట్లాడుకుంటున్నాయి.
నిరుద్యోగ యువత పట్ల చిత్త శుద్ధితో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే పట్టభద్రులందరు ఓటు వేసి గెలుపును కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా ఇవ్వాలని పట్టభద్రుల్లో చర్చ నడుస్తున్నట్లు సమాచారం. అన్ని అనుకున్నట్లు జరిగితే వుట్కూరి నరేందర్ రెడ్డి అను నేను అంటూ ఆయన శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేయడం ఖాయంగానే కనిపిస్తుంది.

# విధులు మరిచిన అగ్రికల్చర్ యంత్రాంగం..?!

- అధికారం గుర్తుచేస్తే విధులు నిర్వహిస్తారట..?
- పత్రిక ప్రతినిధులు సమాచారం ఇస్తేనే తనిఖీలు..?
- కార్యాలయాల కె పరిమితమైన అగ్రికల్చర్ యంత్రాంగం..!
- తెలంగాణ పత్రిక కథనాలకు తూతూ మంత్రంగా ఎంక్వేరి నా..?
- ఎన్ని కథనాలు రాసుకున్న మాకు ఒరిగేది లేదంటున్న వ్యాపారస్తులు..
- ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం నందు ఘరానా మోసాలు!
- ఫెర్టిలైజర్స్ మందుల దుకాణాల్లో వింత పోకడలు..!




**అశ్వరావుపేట ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)**
తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజువ్యవసాయ రంగంలో ఎంతో ఆధునిక పద్ధతి అనుసరించాలని అవగాహన కల్పించాలని వివిధ శాఖలను కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి శాఖల్లో వ్యవసాయ శాఖ (అగ్రికల్చర్) అధికారులను నియమించి వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో పాటు లక్షల జీతాలను సైతం నెల తమ ఖాతాలో జమ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది ఇటువంటి సందర్భంలో కొందరు అధికారులు తమ విధి నిర్వహణలను సైతం మరిచి ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమై గ్రామాలలో రైతులు పంటలకు కావాల్సిన సలహాలు సూచనలు మరియు ఎరువులను సైతం అవగాహన కార్యక్రమాలను పూర్తిగా మర్చిపోయే పరిస్థితి దాపరుస్తుం ది నిజానికి కొందరు అధికారులు తాము తీసుకుం టున్న జీతాలకి న్యాయం చేయకపోగా ఇతర వనరులపై ఆధారపడి అక్కడక్కడ తనిఖీలు చేసే కార్యక్రమాలను సైతం పూర్తిగా మర్చిపోతున్నారు పలు గ్రామాలలో ఫెర్టిలైజ ర్స్( ట్రెడర్స్) సిండికేట్ మాత్రం తమక నచ్చిన రీతిలో వ్యాపారాలను కొనసాగించుకుంటూ అమాయక గిరిజనులను పూర్తిస్థాయి లో మోసగిస్తున్న తనిఖీలు చేయవలసి న యంత్రాంగం మాత్రం నిద్ర వ్యవస్థలో ఉంటుందని ఆయా గ్రామంలో గిరిజనులే అధికా రులను తప్పు పడుతున్నారు.

**ఎరువుల బస్తాల పై అదనంగా వసూళ్లు చేస్తున్న వ్యాపారస్తులు..!?**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శ్రీసాయి శ్రీనివాస్ ట్రేడర్స్ యాజమాన్యం ఎరువుల బస్తాలపై అనేక పన్నులతో అదనంగా వసూళ్లు చేస్తున్న యంత్రాంగం మాత్రం అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు దీనికి ప్రధాన కారణంఆయా దుకాణదారులు నెలనెల ఇస్తున్న ముడుపులే కారణమని అమాయక గిరిజనుల నుండి అధిక మొత్తంలో దండుకుంటున్న ప్రశ్నించే తత్వం లేకపోవడంతో వ్యవసాయానికి అవసరమై అధికరేటైనా తప్పనిసరి అని విక్రయాలు జరిపిస్తున్నామని అమాయక గిరిజనులు వాదన.

**తెలంగాణ పత్రిక కథనాలపై తూతూ మంత్రంగా తనిఖీలు..!**

జగన్నాథపురం గ్రామంలో జరుగుతున్న అక్రమాలను వెలుగు తీయడంతో కొందరు అధికారులు హుటాహుటిన తనిఖీలను ప్రారంభించి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు నిజానికి ప్రభుత్వం నిషేధించబడిన కొన్ని రసాయనిక ద్రావణాలను విక్రయాలు జరిపిస్తూ అధిక మొత్తంలో ప్రజల నుండి దండుకుంటున్నారని ఆరోపణలు ఉండటంతో ఇటువంటి విషయాన్ని సంబంధిత అగ్రికల్చర్ ఏవోఅరుణ్ బాబు సమాచారం ఇవ్వటంతో హుటాహుటిన తమ సిబ్బందిని అట్టి ఎరువులు దుకాణం నందు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వటంతో తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.



**ఎన్ని కథనాలు రాసుకున్న ఒరిగేదేమీ లేదు దుకాణదారులు**

మేము ఇంతే మా వ్యాపారాలు అంతే మీ పత్రికలో ఎన్ని కథనాలు రాసుకున్న ఒరిగేదేమీ లేదు మేము నెల నెల అధికార యంత్రాంగానికి కాసులు వర్షం కురిపిస్తున్నాము మీకు సమాధానం ఎందుకు చెప్పాలి మీరు ఏమన్నా అధికారుల కిందిస్థాయి అయినా ఏ ఈ ఓ నుండి పై స్థాయి అయినా ఏడి వరకు అంతా మాకు తెలిసిన అధికారులు అంతా వీరికి తెలిసే జరుగుతుంది మీరు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన మాకు ఒరిగేది లేదంటూ కొందరు దుకాణా యాజమాన్యం మాత్రం తమ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**సమాచారం ఇస్తేనే విధులు నిర్వహిస్తారా ! ప్రజల మండిపాటు**

తెలంగాణ పత్రిక కథనాలు ప్రచురించడంతో వ్యవసాయ శాఖ అధికారులు చేసేది ఏమీ లేక తూతో మంత్రంగా దుకాణాలపై తనిఖీలు నిర్వహించి రికార్డ్ పుస్తకాలను పరిశీలన చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఇట్టి దుకాణాలపై ఎంక్వయిరీ జరపడంతో ఆయా గ్రామాల్లో ఓ పత్రిక కథనంతో రెవెన్యూ శాఖలో కదలికలు మొదలయ్యాయని ఇటువంటి కథనాలు రాకపోతే తమరు శాఖలో పని చేస్తున్నారు కూడా మర్చిపోయా పరిస్థితి ఉందని వీరు కేవలం ఆఫీస్ కే పరిమితమై ఉంటున్నారని జగన్నాథపురం గ్రామస్తులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అధికారులను విధులు నుంచి శాశ్వతంగా తొలగించాలని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు

**ఈ విషయంపై ములకలపల్లి అగ్రికల్చర్ ఏవో డిఅరుణ్ బాబు చరవాణి ద్వారా వివరణ కోరగా స్పందన కరువైంది**

# నేడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు - ముస్తాబైన ఆలయాలు




**హుజూర్ నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మహాశివరాత్రి పండుగ మహోత్సవములు పురస్కరించుకొని ఆలయాలు ముస్తాబయ్యాయి దానిలో భాగంగానే మేళ్లచెరువు మండల కేంద్రంలో నెలకొని ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివ రాత్రి సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేశారు. బుధవారం వార్షిక బ్రహ్మోత్సవ ములు వైదిక స్మర్త ఆగమ సాంప్రదాయముతో బ్రహ్మశ్రీ కొంకపాక రాధాకృష్ణ మూర్తి వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా బ్రహ్మోత్సవములు నిర్వహించబడునని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.**

### స్థల పురాణము (చరిత్ర)


మేళ్లచెరువు గ్రామము దివ్య క్షేత్రము ఈ క్షేత్రము ప్రాచీనమైనది ఇచ్చట వెలసిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు అపోలింగ స్వరూపుడు శిరస్సున గంగతో ఉద్భవించిన స్వామి శ్రీ స్వయంభు శంభులింగేశ్వరుడు తనకు తానుగా భూమి నుండి ఉద్భవించి భక్తులకు దర్శనమిచ్చిన స్వామి ఈ లింగాకారము మహాలింగాకారముగా ఉన్నది శ్రీ స్వయంభు శంభు 12 సంవత్సరాలకు ఒక మారు ఒక అంగుళము మాత్రమే పెరుగును. ఈ దివ్య క్షేత్రమున ఆవిర్భావించిన శంభు లింగేశ్వరుడు కృత త్రేతా ద్వాపర యుగముల నాటి స్వామిగా దొరికిన శాసనము వలన తెలియజేయబడినది. ఈ స్వామివారికి శ్రీ స్వయంభు స్వామినాథ స్వామి అని కూడా నామము కలిగి ఉన్నది. వాస్తవముగా లింగము చలువ రాయి స్తంభము చంద్రకాంతల కళాధరుడు శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు 12 సంవత్సరములకు ఒక మారు పెరుగుట చేత లింగము పై భాగమున పంచ చిహ్నాములు ఏర్పడినవి శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరుడు దివ్య లింగము అనుటలో ఎటువంటి సందేహము లేదు. మహిమాన్వితమైన ఈ శివలింగము అమరావతిపురం నందలి అమరేశ్వరుని పోలి ఉన్నది అగస్త్య మహర్షి వారిచే దర్శించబడి ఆవిర్భవించబడినది అని తెలియజేయుచున్నది. ఈ గ్రామమునకు పూర్వం గొల్ల కుంట అనే చిన్న పల్లె కలదు దానిలోని ప్రజలు గొల్లలు పశువుల కాపరులు కనుక పసులను మేపుకొంటు ఈ స్థలమునందు నివసించేడు వారు పశువులను కాపాడుకొనుటకు పశువుల కోట్టమును నిర్మాణం చేసిరి ఆ పరిసరములందు స్వామి ఆవిర్భవించిన సంగతి వారికి తెలియదు. వీరి పశువులలో ఒక గోవు ప్రతినిత్యము తన పొదుగుపాలతో అభిషేకము మొనర్చు చుండెను స్వామివారి మహత్యము తెలియకపోవడం వలన గొల్లలు మొదట భయపడిరి గొల్ల పెద్ద అయినా గంగనబోయిన మంగన్న, బోయన్న వీరికి స్వామి కలలో సాక్షాత్కరించి నేను సదాశివుడను స్వయంగా ఇక్కడ వెలిసి ఉన్నాను. ఇట్టి మేళ్ళ చెరువు గ్రామం దక్షిణ కాశీ క్షేత్రముగా ప్రసిద్ధి చెందగలదు. నాకు దేవాలయం నిర్మించమని స్వామి వారిని ఆదేశించను సంతోషపడి తమ దేవునిగా ఆరాధించి వారి స్తోమతకు తగిన విధంగా దేవాలయం నిర్మించిరి. నాటినుండి స్వయంభూ శంభు లింగేశ్వరుడు భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై తమ అదృష్టములను తీర్చుతూ ప్రసిద్ధి పొందెను. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుని ఎడమ భాగమున ఇష్టకామేశ్వరి అమ్మవారికి దేవాలయమును నిర్మాణం గావించిరి 1930వ సంవత్సరమున శ్రీ బెల్లంకొండ సోములవారు మరియు బ్రహ్మశ్రీ సిరి గండ్ల సీతారామశాస్త్రి యాజకులచే అమ్మవారు ప్రతిష్టించబ డినది. నాటినుండి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు భక్తుల అభీష్టములు నెరవేర్చుతూ ఆవిర్భావ మూర్తిగా వెలిసిల్లుతున్నాడు. మేళ్లచెరువు మహాశివరాత్రి పర్వదినమునందు తిరునాళ్ల జరుగును రుద్రాభిషేకములు లింగోద్భవ అభిషేక అర్చనలు సాంప్రదాయంగా శివ కళ్యాణ మహోత్సవం జరుగును. స్వామివారి ఆలయ నిర్మాణమునకు 1985, 86 సంవత్సరమున 3 లక్షల రూపాయలు



మరియు రాజగోపురం నిర్మాణానికి 4 లక్షల రూపాయలు కీర్తిశేషులు గుండ్లపల్లి చంద్రమ్మ సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో నందీశ్వరుడు, కాలభైరవుడు, శిలా శాసనం, రాహువు, కేతువు, నాగేంద్ర స్వామి వారి పుట్ట, నవగ్రహాల మండపం, నాగేంద్ర స్వామి గుడి, దేవాలయ ప్రత్యేకతలు. ఇక మరో విషయం ఏమిటంటే అన్ని దానములలో కల్లా అన్నదానం గొప్పదని అందుకే కలియుగంలో అన్నదానానికి మించిన దానం లేదని ఋషులు, పురాణాలలో తెలిపి ఉన్నారు అందుకే మేళ్లచెరువు గ్రామంలో కొలువుదీరిన స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో విశ్రాంత ప్రధాన అర్చకులు కీ,శే, కొంకపాక వెంకటేశ్వరశర్మ ఎంతో దయార్ధ హృదయంతో తన సతీమణి కీ ,శే, కస్తూరి వారి జ్ఞాపకార్థంతో అన్ని హంగులతో శాశ్వత అన్నదాన భవన నిర్మించడం మరో ప్రత్యేకత

**ఈ దేవస్థాన మహోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం**

ఎద్దుల పందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇట్టి పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పేరుగాంచిన ఎద్దులు పోటీలలో పాల్గొంటాయని అదేవిధంగా ప్రో కబడ్డీ మహిళా పురుషుల విభాగం పోటీలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే పలు ప్రాంతాల నుండి దుకాణ నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేసుకున్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐదు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ పాలకవర్గం సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి




దేవస్థానం మట్టపల్లి మహా క్షేత్రమునకు అనుబంధముగా ఉన్న పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉదయం నుండి అభిషేకములు మరియు విశేష అర్చనలు నిర్వహించబడునని సాయంత్రం ఏడు గంటలకు దేవస్థాన అర్చకులచే శాస్త్రోత్తముగా పార్వతీ రామలింగేశ్వర స్వామి వారికి కళ్యాణం తలంబ్రాలు నంది వాహన సేవ అత్యంత వైభవముగా జరుగునని తదుపరి రాత్రి 11:30 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ వృద్ధాభిషేకములు మరియు లింగోద్భావ కాల అభిషేకములు జరుగునని ఇట్టి కార్యక్రమమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం స్థానిక శివాలయంలో క్యూలైన్లు పారిశుద్ధ్యం లైటింగ్స్ సేవర్స్ ప్రసాదము లు మరియు ఇతర ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు చేశారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల, ఫిబ్రవరి25,(తెలంగాణ పత్రిక)ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబం, దేశ అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ.ఎన్.మల్లికార్జున రావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పౌరసంబంధాల అధికారి వి.శ్రీధర్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత...

### - డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో...



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 25.అరూరు గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల వేముల చిన్న నరసింహ మరియు పోలపాక ఎటయ్య మరణించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు వేముల చిన్న నరసింహ కు5000 ఐదు వేల రూపాయలు ,పోలపాక ఎటయ్య కు 5000 ఐదు వేయిలు ఆర్థిక సహాయాన్ని %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు బుర్ర నరసింహ 2000 రెండు వేయిలు , కసిరబోయిన లింగయ్య 3000 ముడు వేయిలు వేముల చిన్న నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , దమెర అంజయ్య ,రేఖ మచ్చగిరి,పోలపాక నరసింహ , బుర్ర శీను,రెబస్ సత్తయ్య , మర్రి ముత్యాలు,పోలపాచ చెమయ్య,పోలపాక చంద్రయ్య, కసిరబోయిన నరసింహ ,వేముల నరసింహ , వేముల ఎటయ్య, కసిరబోయిన మచ్చగిరి ,చిలకమరి శ్రీనివాస్ చారి, వేముల రమేష్, ,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, ఐలపాక స్వామి,,జినుకల మల్లేష్ , %వీస% షరిప్, వేముల శ్రీ రాములు, పులగళ్ళ స్వామి, పందిరి సంపత్, శివరాత్రి సంపత్ ఆకుల మచ్చగిరి,బోలుగుల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన గోడ పత్రికలు అవిస్కరణ

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు "ఆర్థిక అక్షరాస్యత – మహిళా సాధికారత" పై ఫిబ్రవరి 24 నుండి 28 వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురించబడిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఆర్థిక అక్షరాస్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమని ముఖ్యంగా మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో అవగాహన కలిగి ఉండడం ద్వారా త్వరితగతిన ఆర్థిక ప్రగతి సాధించవచ్చు అన్నారుమహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు మరియు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం తదితర అంశాలపై గృహిణులు, ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు, కళాశాల విద్యార్థినులకు అన్ని బ్యాంక్ శాఖలు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు బ్యాంక్ అధికారులు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, ఐ డి ఓ సి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి :-25 ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలన జరిపారు. ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 255 మంది దరఖాస్తు చేసుకోగా, ఉదయం 11 గంటల సమయానికి ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగింది.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

### - అరూరు గ్రామ పెద్దలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 25.అరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్యగిరి గుట్ట ఘాట్ రోడ్డు కు 26 లక్షలు రూపాయలునిధులు మంజూరు చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి మాజీ %శ్రీ% సర్పంచ్ జినుకలదానయ్య ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి అరూరు గౌడసంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త ఓరుగంటి స్వామిసుంకి ఆనంద్ ఎలిమినేటి సంతోష్ జాగిల్లపురం నరసింహ సలిబద్రి నరసింహ కసర బోయిన నరసింహ సోమయ్య మత్స్యగిరిగ గుట్ట ప్రజలు పాల్గొని కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక వేములవాడ వాసవి సేవాసమితి ,మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ప్రశంసనీయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ వాసవి సేవా సమితి, మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా నిలుస్తా




### - విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తా
### - ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తా
### - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):నిరుద్యోగులకు అండగా నిలుస్తూ, వారి పక్షాన ప్రభుత్వంతో పోరాడుతానని ఉమ్మడి కరీంనగర్ , ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దేవునూరి రవీందర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతూ , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడుతానన్నారు. పట్టభద్రుల ఉద్యోగం పొందాక వారికి పెన్షన్ విషయంలో గానీ ఇలాంటి రాజీ లేకుండా ఉండే విధంగా పోరాడుతానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసే విధంగా మండలిలో తన గొంతును వినిపిస్తానన్నారు. 317 జీవో బాధితులకు అండగా ఉంటానన్నారు. నేను ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చుతానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడనన్నారు. అందువలన ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని పట్టబద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్ర సాగర్, రాజలింగం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జిఎస్ ఆనంద్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25:కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. మంగళవారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ డిసిసి జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ సమక్షంలో జి. ఎస్ ఆనంద్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. కరీంనగర్ తెలంగాణ చౌక్ వ్యవస్థాపకులు. తెలంగాణ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జి ఎస్ ఆనంద్ తో పాటు నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మ బషీర్ . సిహెచ్ లక్ష్మీరాజం. కే కుమార్ ఏ మల్లేశం డాక్టర్ రహీం చేరారు.ఈ కార్యక్రమంలో.. సుడా చైర్మన్. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి . మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్.ఆకార భాస్కర్ రెడ్డి. వైద్యుల అంజన ప్రసాద్. ఎండి తాజ్ నాతశ్రీనివాస్.. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారన్న కాంగ్రెస్ నేత చిన్నారెడ్డి వీడియోను ట్వీట్ చేసిన హరీశ్ రావు

### - జీవన్ రెడ్డితో రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారన్న చిన్నారెడ్డి
### - ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు రూ.10 లక్షల వరకు ఇస్తామని ఖర్చు పెట్టించారని వెల్లడి
### - ఈ వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేసి కాంగ్రెస్‌పై హరీశ్ రావు విమర్శలు
### - కాంగ్రెస్ నాయకుడే చెప్పాక కేసులు ఎందుకు పెట్టడం లేదని నిలదీత



మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేత రూ.90 కోట్లు ఖర్చుపెట్టించారని చిన్నారెడ్డి చెప్పాడని బీఆర్ఎస్ నేత, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు చిన్నారెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్‌ను 'ఎక్స్' వేదికగా జత చేశారు. ఓట్లను కొనుగోలు చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చి, రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారని చిన్నారెడ్డి బట్టబయలు చేశారని పేర్కొన్నారు.ఈ విషయంపై ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్నికల కమిషన్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై నిరాధారమైన కేసులు పెట్టటంలో చూపించే అత్యుత్సాహం ఈ విషయంలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నప్పటికీ, స్వయంగా కేబినెట్ ర్యాంకులో ఉండి, ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకుడే ఇంత మొత్తంలో ఖర్చు చేసినట్లు చెబుతుంటే కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు.కాంగ్రెస్ మార్కు ప్రజా పాలన, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా? రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ దీనిని ఏ విధంగా సమర్థిస్తారు? ఏం సమాధానం చెబుతారు? బడే భాయ్, ఛోటే భాయ్ బంధానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? బీజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. వెంటనే కేసులు పెట్టి, విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు... మంగళవారం వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రభుత్వ విప్ చర్చించారు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలన్నారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# గర్భిణిలలో రక్తహీనత గుర్తించాలి..



**- ప్రోగ్రాం ఆఫీసర్ డా.సారంగం**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి నెల్లికుదురు ఫిబ్రవరి 25: గర్భిణి స్త్రీలలో రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను వాడేలా చూడాలని మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.సారంగం సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మిక విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే,3,4 చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలన్నారు.కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.శారద,ఆరోగ్య విద్య బోధకులు కె.వి.రాజు,ఎల్ డి కంప్యూటర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి కి పట్టాకట్టాలి



కామారెడ్డి,ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) కామారెడ్డి జిల్లా దోమకొండ లో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మెరకు మండల శాఖ నాయకులతోఏ మ్మెల్సీ పట్ట భద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి భారీ మెజారిటీ తీసుకు రావాలి. ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షమ్మీ, ముదాం రవి, పార్టీ అధ్యక్షుడు సీతారాం మధు పూలబోయిన రమేష్ తధితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ...

పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరుగుతున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు కీలక మ్యాచ్ రద్దయింది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరగాల్సిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్ వర్షార్పణం అయింది. ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తున్న రావల్పిండిలో వర్షం పడుతుండడంతో మ్యాచ్ ను రద్దు చేశారు. కనీసం 20 ఓవర్ల మ్యాచ్ జరిపేందుకు కూడా పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్ ను రద్దు చేస్తున్నట్టు రిఫరీ ప్రకటించారు.ఈ నిర్ణయంతో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా చెరో పాయింట్ పంచుకున్నాయి.

# ఇద్దరినీ చూశాం ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి

**- కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు. బి ఆర్ ఎస్ ను నమ్మరు-ఈటల..**

**- బిజెపికి మద్దతు ఇవ్వాలని ప్రజలు డిసైడ్ అయ్యారు.**

**- పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు బాధపడుతున్నారు.**

**- కాంగ్రెస్ పాలన మీద మాట్లాడుతున్న పార్టీ బీజేపీ ఒక్కటే.**

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి..రేవంత్ రెడ్డికి దమ్ము లేదు, కాంగ్రెస్ పార్టీకి ముఖం లేదు.**



హుజురాబాద్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)ఎమ్మెల్సీ అభ్యర్థులు కొమరయ్య, అంజిరెడ్డిలను గెలిపించమని కోరేందుకు మీదగ్గరకు వచ్చా... ఈ గెలుపు రేపటి గెలుపుకు నాంది పలకాలి.హుజురాబాద్ నా గడ్డ నాకు వచ్చిన అతికష్టకాలంలో నాకు అండగా నిలబడ్డది హుజురాబాద్ గడ్డ. కన్నీళ్ళకు కరిగిపోయారో.. మోసపు మాటలకు కరిగిపోయార జరిగిపోయింది. జరిగింది మన మంచికే అనుకోవాలి.అప్పట్లో హుజురాబాద్ పేరు చెప్తే మంచినీళ్ళిచ్చి గౌరవించారు.ఇప్పుడు అట్ల ఎట్లా రాజేందర్ ను ఓడించారని దెప్పిపొడుస్తున్నారు. అది అనుభవించారు.. ఇది భరించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో మీ గెలుపు కోసం నేను వచ్చి ప్రచారం చేస్తాను.హుజూరాబాద్ ప్రజలు నా మాట వింటారని నమ్మకం ఉంది.సమస్య వస్తే పారిపోయేవాడు లీడర్ కాదు. రాజకీయాలు పూలబాట కాదు ముల్లబాట. మన మీద జరుగుతున్న కుట్రలన్ని ప్రజల గమనిస్తున్నారు.అన్ని చూసి ప్రజలు జడ్జిమెంట్ ఇస్తారు. ప్రజల మీద సంపూర్ణ విశ్వాసం ఉండాలి.వారితో కలిసి నడవాలి. వచ్చే ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి ప్రతి ప్రజాప్రతినిధిని గెలిపించుకునే బాధ్యత నాది. నా ఎన్నికలో ఎలా పనిచేస్తానో మీ ఎన్నికలకు కూడా అలానే పని చేస్త అని మీ అందరికీ తెలుసు. యువకులకు కూడా నామినేటెడ్ పదవులు ఇచ్చుకున్నాం.రేవంత్ రెడ్డికి దమ్ములేదు, కాంగ్రెస్ కు ముఖం లేదు ప్రజాక్షేత్రంలో సంపూర్ణంగా వెలిసిపోయిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ రెడ్డే మా చివరి సిఎం అనుకుంటున్నారు.సీఎం సభ పెడితే%ొ%సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తారనుకుంటాం. కానీ 317 జీవో సవరిస్తా అనో,ఐదు డి.ఏ లు విడుదల చేస్తామనో,హెల్త్ కార్డులు ఎప్పటిలోగా ఇస్తారు అనే స్పష్టతనో,సిపిఎస్ రద్దు గురించో చెప్తాడని భావించాము..కానీ ఏ ఒక్క హామీ కూడా ఇవ్వలేదు.రిటైర్డ్ అయితే ఉద్యోగికి రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఎనిమిది శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి వచ్చింది.వీటి గురించి మాట్లాడే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు.టీచర్ ఎమ్మెల్సీగా పలానా అభ్యర్థికి ఓటు వేయాలని కోరే ముఖం కాంగ్రెస్ కు లేదు.

## బిఆర్ఎస్కి అభ్యర్థి లేదు...

కేజీబీవీ టీచర్ల బాధలు, నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యలు, మోడల్ స్కూల్ ఉద్యోగులకు కనీసం హెల్త్ కార్డు లేకపోవడం అనేక సమస్యలున్నాయి. ప్రైవేట్ కాలేజీలలో స్కూళ్లలో ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ను 2021 నుంచి పెండింగ్లో పెట్టింది. డబ్బులు ఇవ్వమని సిఎం దగ్గరికి పోతే.. సెటిల్మెంట్ చేసుకుందామంటూ జోకులు వేస్తున్నారట. ప్రైవేట్ కళాశాలల వారు కన్నీళ్లు పెడుతున్నారు. అధ్యాపకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు.పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డమని కన్నీళ్లు పెడుతున్న పరిస్థితిని రాష్ట్రంలో చూస్తున్నాం. టీచర్ల గ్రాడ్యుట్ల సమస్యల మీద కొట్లాడిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. ఈ ప్రభుత్వం మీద అంకుశంతో పొడిచి మేల్కొల్పే సత్తాఉన్న పార్టీ బిజెపి ఒక్కటే. 15 నెలలుగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు.ఆర్ గ్యారంటీలు 66 హామీలు 420 రకాల పనులు చేస్తానంటూ..మాటల గారడీ చేసి గెలిచారు.అమెరికాలో రేవంత్ రెడ్డి ఒక మాట చెప్పారు..ప్రజలు ఎప్పుడు కూడా నిజాన్ని నమ్మరు..అబద్ధాలే ఇష్టపడతారు.అబద్ధాలు ఆడి నేను ముఖ్యమంత్రి కాదల్చుకున్న అని చెప్పి మరి అయ్యాడు.ఐదేళ్లు ఒక ఎమ్మెల్యే పదవి, ఒక ఎంపీ పదవి సక్కగా చేయకపోతివి..ఒకసారి మంత్రి కాకపోతివి..ఇన్ని హామీలు ఇస్తున్నవు ఎలా సాధ్యమైతది అని ప్రశ్నించినప్పుడు..నీకేం ఎరుక అన్నాడు. ఈ హామీలు అమలు కావు అని చెప్పినా.. జనం కూడా పట్టించుకోలేదు. ఇప్పుడు వారంతా అయ్యో అయ్యో అని బాధపడుతున్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారం - మోడీ లక్ష్యం...

నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించడానికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు 2024-25 కేంద్ర బడ్జెట్లో పెట్టారు.గంభీరమైన సమస్యను గుర్తించిన నాయకుడు నరేంద్ర మోడీ.యువత చెడు మార్గాలు పట్టకుండా కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీదనే ఉందని గుర్తించిన నేత నరేంద్ర మోడీ.యువకుల్లారా నేను ఒక్కటే అప్పీల్ చేస్తున్నాను...మీరు అనేక మందిని చూశారు.. వారు చేసిందేంటో చూశారు. అక్కడ మీకోసం తపించే ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం. ఇక్కడ మీకోసం కొట్లాడ గలిగే శక్తి ఉన్న పార్టీ బిజెపి.12 లక్షల రూపాయల ఇన్కమ్ టాక్స్ రాయితీ కల్పించి మధ్యతరగతి ఉద్యోగులకు లాభం చేసేలా చేసింది కేంద్ర ప్రభుత్వం. మీకోసం ఆలోచిస్తున్న బిజెపి గురించి ఆలోచించండని టీచర్లను కోరుతున్నాను.కెసిఆర్ కి అవకాశం ఇచ్చాము..రేవంత్ రెడ్డికి అవకాశం ఇచ్చాము..ఇక ఈసారి అవకాశం బీజేపీకి అని ప్రజలంతా అంటున్నారు.ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే..ఆర్థికంగా ఎదగాలంటే..నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే.. ఉపాది కల్పన జరగాలంటే..సమగ్ర అభివృద్ధి జరగాలంటే నరేంద్ర మోడీ అండదండలతో బిజెపి ప్రభుత్వం కొలువు తీరాలి అని బలంగా నమ్ముతున్నారు. బిజెపి ఎక్కడ ఉంది అని అడిగిన వారికి హుజురాబాద్లో లక్షా ఏడువేల మెజారిటీ ఇచ్చి గెలిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు వేసి 8 సీట్లు గెలిపించి బిజెపిని అజేయంగా నిలిపించారు.ఈ 15 నెలలుగా ప్రజల సమస్యల మీద కోట్లాడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. హైడ్రా, మూసి, లగ్గిచర్ల, పేదల భూములు గుంజుకుంటున్న ప్రతి సందర్భంలో వారికి అండగా నిలబడింది బిజెపి.ఈ ప్రభుత్వం మోసం చేసే ప్రభుత్వం, ద్రోహం చేసే ప్రభుత్వం, అబద్ధాల పునాదుల మీద రాజ్యమేలాలని చూస్తున్న ప్రభుత్వం. దీనిని సరైన పద్ధతిలో పెట్టాలంటే ప్రశ్నించే బిజెపి ప్రజా ప్రతినిధులతోనే సాధ్యం.ఇంకా 36 గంటల సమయం ఉంది.ప్రతి ఒక్కరూ బాధ్యతగా బిజెపికి బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేయించాలని తెలియజేశారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

**- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముస్తాబవుతున్న ఆలయం**

**- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**





వేములవాడ, ఫిబ్రవరి25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దక్షిణకాశీ క్షేత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు. క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహాశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

# శాసనమండలి ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా త్రాగునీరు, షామియానాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లాలోని మూడు డివిజన్ లో నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీటింగ్ ఏర్పాట్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ చేయనున్న సిబ్బందికి భోజన వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు వినియోగించే మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయనున్న సామాగ్రినీ, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నాడు మెటీరియల్ పంపిణీ చేయనున్న వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో జరుగనున్న ఏం.ఎల్.సి. పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాలలో 16,410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11,616 పురుషులు, 4793 మంది స్త్రీలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించూకో నున్నారని కలెక్టర్ తెలిపారు. శాసన మండలి ఎన్నికలను ప్రశాంతంగా



నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఎన్నికల నిర్వహణకు 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది ఒ.పి.ఒ. లను నియమించడం జరిగిందని తెలిపారు.

# శివనామ స్మరణం...సర్వపాప హారణం



- నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ పత్రిక పాఠకులకు ప్రత్యేకం

చిదానంద రూపః శివోహం శివోహం.... నేను మనస్సు కాదు, బుద్ధి కాదు, అహంకారం కాదు, చిత్తము కూడా కాదు. నేను పంచేంద్రియాలైన చెవి, ముక్కు, కన్ను, నాలుక, చర్మం కూడా కాదు. నేను పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, వాయువు మరియు ఆకాశం కూడా కాదు. నేను చిదానంద రూపాన్ని. నేను శివుడిని... నేను శివుడిని అంటూ వేయి సంవత్సరాలకు ముందు ఆది శంకరాచార్యులు స్వయంగా రచించిన నిర్వాణ శకటం ఆధ్యాత్మిక ప్రపంచాన్ని కళ్ళ ముందు సాక్షాత్కరిస్తుంది. దేవుడూ జీవుడూ వేరువేరు కాదని ఆ పరమాత్మే జీవాత్మ అని శివతత్వం తెలియజేస్తుంది. మహాశివరాత్రి హిందువులకు అత్యంత ప్రీతి పాత్రమైన పండుగ. శివుడుని భక్తితో కొలుస్తూ జరుపుకుంటారు. ఇది శివ పార్వతుల వివాహం జరిగిన రోజు.హిందూ మత పండుగలలో మహా శివరాత్రి ప్రశస్తమైనది.ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది.శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉన్నది. ప్రతి నెలా కృష్ణ చతుర్దశి మాస శివరాత్రి. ఆవేళ కూడా ప్రార్ధనలు చేసినప్పటికీ మహా శివరాత్రి మరింత ప్రత్యేకమైనది.దీన్ని అత్యంత విశిష్టమైనదిగా,పరమ పవిత్రమైనదిగా భావిస్తారు.శివరాత్రి రోజున ఉపవాసం ఉండి, జాగారం చేస్తే పాపాలన్నీ నశిస్తాయని, పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. ఉదయానే లేచి తలస్నానం చేసి పూలూ ఫలాలతో శివునికి పూజ చేస్తారు.ఈరోజున ప్రతి దేవాలయమూ కిక్కిరిసి ఉంటుంది. ఇక శివాలయాల సంగతి చెప్పనవసరమే లేదు.ఇసుక వేస్తే రాలనట్టు భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు, పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. ఈ మహా శివరాత్రి రోజున ఉపవాసం మరియు జాగరణ ఉండాలని కోరుకొనేవారు అంత కంటే ముందు శివరాత్రి యొక్క ఉద్భవ చరిత్ర గురించి తెలుసుకోండి

### పౌరాణిక గాథలు...

పురాణాల్లో ఈ పండుగ యొక్క ఉద్భవం గురించి వర్ణించే అనేక కథలు మరియు ఇతిహాసాలు ఉన్నాయి. ఒక కథ ప్రకారం క్షీర సాగర మథనంలో ఒక విషపు కుండ సముద్రం నుండి ఉద్భవించింది.ఈ విషం మొత్తం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని దేవతలు,రాక్షసులు భయ భ్రాంతులయ్యారు.సహాయం కోసం శివుని వద్దకు వెళ్లగా దాని చెడు ప్రభావాల నుండి ప్రపంచాన్ని రక్షించటానికి శివుడు ఆ విషాన్ని త్రాగాడు కానీ ఆ విషాన్ని మింగకుండా గొంతులో ఉంచుకున్నాడు. దాంతో అయన గొంతు నీలంగా మారింది. అందుకే ఆయనను నీలకంఠ అని కూడా పిలుస్తారు.శివుడు ప్రపంచాన్ని కాపాడిన సందర్భంలో శివరాత్రి వేడుకను జరుపుకుంటున్నారు. శివుడు లింగోద్భవ మూర్తిగా అవతరించడానికి ఒక పురాణ కథ ఉంది. ఒకానోక రోజు బ్రహ్మ, విష్ణువుల మధ్య మాట మాట పెరిగి వారిరువురిలో ఎవరు గొప్పో అని తేల్చుకోవాలనుకునే విషయంలో వాదన తారాస్థాయికి చేరింది.ఇద్దరిలో ఎవరూ తగ్గలేదు ఇదంతా చూస్తున్న శివుడు వారికి తన శక్తిని చూపించాలని మాఘ మాస చతుర్ధశి తిథి రోజు ఇద్దరికీ మధ్య జ్యోతిర్లింగ రూపం దాల్చాడు.బ్రహ్మ,విష్ణువులు లింగాకారంలో ఉన్న ఆశివుని యొక్క ఆది,అంతం తెలుసుకోవాలని విష్ణువు వరాహ రూపం ధరించి లింగాకారంలో ఉన్న శివలింగ అడుగు భాగాన్ని వెతుకుతూ వెళ్ళాడు.మరోవైపు బ్రహ్మ తన హంస వాహనమెక్కి ఆకాశమంతా తిరుగడం ప్రారంభించాడు.ఎంత ప్రయత్నించినా ఆ లింగం యొక్క మొదలు, చివర ఎదో తెలియక వెతుకుతూ అలసిపోయారు.చివరికి ఇద్దరు కలసి శివుని వద్దకు చేరుకొని మేము నీ శక్తిని తేల్చుకోలేకపోతున్నామని అడగగానే శివుడు చిరునవ్వు నవ్వి మీలో ఎవరు గోప్ప అనే పోటీతో వాదోప వాదనతో ఉన్నదానిని గమనించి మీ పోటీని తగ్గించడానికి నేను ఈ లింగాకారంగా అవతరించాల్సి వచ్చింది అని వారికి నిజరూపంతో వివరించి చెబుతాడు. అపుడు బ్రహ్మ విష్ణువులు శివుడి ఆధిక్యతను గ్రహించి పూజించి కీర్తిస్తారు.ఆ రోజే మహాశివరాత్రి అయినదని పురాణం కథనం.

### శివరాత్రి మహా యోగరాత్రి...

భారత సంస్కృతిలో సంవత్సరానికి 365 పండుగలు ఉన్నాయి.వివిధ చారిత్రక సంఘటనలు, విజయాలకు సూచనగా వేడుకగా జరుపుకునేవారు.ప్రతీ సందర్భానికి ఒక పండుగ ఉండేది. కానీ మహాశివరాత్రికి మాత్రం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. పంచాంగ సంవత్సరంలో వచ్చే పన్నెండు శివరాత్రులలో ఫిబ్రవరి,మార్చ్ నెలలో వచ్చేదానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది.ఈ రాత్రి,భూమి ఉత్తర అర్ధగోళం ఎటువంటి స్థితిలో ఉంటుందంటే, మనిషిలోని శక్తి సహజంగానే ఉప్పొంగుతుంది. ఈ రోజున ప్రకృతి మిమల్ని ఆధ్యాత్మిక శిఖరానికి నెడుతుంది. దీనిని ఉపయోగించుకోవడానికే, ఈ సంస్కృతిలో రాత్రంతా జరిపే ఈ పండుగను నెలకొల్పారు. మనం తెల్లవార్లూ జాగారం చేసి మన వెన్నెముకను నిటారుగా ఉంచడం ద్వారా ఇలా శక్తులు సహజంగా పైకి ఎగసి పడడానికి సహకరిస్తుంది.

### మహా శివరాత్రి రోజున ప్రత్యేక నియమాలు...

మహాశివరాత్రి రోజు ముఖ్యంగా పగలంతా ఉపవాసం ఉండి,మనస్సును దైవ చింతన గావిస్తూ రాత్రి సమయంలో శివుడి అనుగ్రహం కొరకు నిద్ర పోకుండా (జాగరణ)తో మేలుకొని భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు, భజనలు చేస్తారు. ఇది హిందువులకు ముఖ్యంగా, శైవులకు అత్యంత పుణ్య ప్రదమైన రోజు.శివరాత్రికి చేసే ఉపవాసానికి, జాగరణకు విశేష ప్రాధాన్యం ఉంది. చిన్నపిల్లలకు, ముసలివాళ్ళకు,అనారోగ్యంతో బాధపడేవాళ్ళకు,గర్భవతులకు,ఔషధ సేవనం చేయాల్సిన వాళ్ళకు మినహాయింపు ఇచ్చింది శాస్త్రం. ఉపవాసం ఉండే ముందు రోజు, ఉపవాసం మరుసటి రోజు మాంసాహారం తినకూడదు. మద్యపానం చేయకూడదు. ఎలాగూ ఉపవాసం చేస్తున్నాం కదా, ఉదయం లేస్తే ఆకలి తట్టుకోవడం కష్టమని,ఆలస్యంగా లేస్తారు కొందరు. అలా చేయకూడదు. ఉపవాసం ఉండేరోజు ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేచి, తలపై నుంచి స్నానం చేసి, ఈ రోజు నేను శివునకు ప్రీతికరంగా శివరాత్రి ఉపవాసం చేస్తున్నాను అని సంకల్పం చెప్పుకోవాలి. ఉపవాసం అనే పదానికి అర్థం దగ్గరగా ఉండడం అని. భగవంతునికి మనసును, ఇంద్రియాలను దగ్గరగా జరపడమే ఉపవాసం.అన్నార్తుల ఆకలిని తీర్చడం కూడా ఈశ్వర సేవే అవుతుంది. ఉపవాసం ఉన్నప్పుడు ఎంత బియ్యం ఆహారపదార్థాలు మిగిలుతాయో, వాటిని ఆకలితో ఉన్న పేదలకు పంచాలి. అష్టమూర్తి తత్వంలో శివుడు లోకంలో జీవుల రూపంలో సంచరిస్తూ ఉంటాడు. అందుకే స్వామి వివేకానంద 'జీవారాధానే శివారాధాన' అన్నారు.ఉపవాస నియమాలు కూడా అవే చెప్తాయి.శివరాత్రి రోజు ప్రకృతిలో ఉన్న శివశక్తిని శరీరం గ్రహించాలంటే, వెన్నును నిటారుగా పెట్టి కూర్చోవాలి.అంటే కూర్చునే సమయంలో ముందుకు వంగి కూర్చోవడం లాంటివి చేయకుండా,మీ వెన్నుపూస నిటారుగా ఉండేలా కూర్చోవాలి,నిలబడాలి.శివరాత్రి రోజు చేసే మౌనవ్రతం చాలా అద్భుత ఫలితాలను ఇస్తుంది. మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది.మౌనం అనగానే నోరు మూసుకుని కూర్చోవడం అని భావించవద్దు.వ్రతంలో త్రికరణములు ఏకం కావాలి.మనసును మౌనం ఆవరించినప్పుడు మౌనవ్రతం సంపూర్ణమవుతుంది. అందువల్ల అనవసరమైన ఆలోచనలను,వాదనలను కట్టిపెట్టి, మనసును శివుని పై కేంద్రీకరించాలి.శివాలయంలో ప్రశాంతంగా కళ్ళు మూసుకుని కూర్చుని,పండితులచే చదవబడుతున్న రుద్రనమక చమకాలను వినాలి. శివుడు అభిషేక ప్రియుడు.శివుడికి కాసిన్ని నీరు పోసినా,సంతోషంతో పొంగిపోతాడు.శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్ని సందర్శించి,ప్రసాదం తీసుకుని,ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి.శివరాత్రి మొత్తం శివనామంతో, ఓం నమః శివాయ అనే పంచాక్షరీ మహామంత్ర స్మరణ జాగరణతో మీలో నిక్షిప్తమై ఉన్న అనంతమైన శక్తిని జాగృతం చేస్తుంది. శివోహం అనే భావనను కలిగిస్తుంది.



వ్యాసకర్త:- పోతుగంటి సంపత్ కుమార్
జర్నలిస్ట్,యాదాద్రి భువనగిరి జిల్లా

---

## కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25 కాంగ్రెస్ ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి కోరారు. ఆర్మూర్ పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో 54 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.సీఎం పర్యటన విజయవంతంసీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ పర్యటన విజయవంతం అయిందని, ఇందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ వినయ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్మూరు ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ ఛైర్మన్ ఇట్టం జీవన్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, నాయకులు మోత్కూరి లింగాగౌడ్, అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, మచ్చర్ల జితేందర్, ఆకుల రాము, ప్రసాద్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**- మాజీ ఎంపీ నామ**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 25): మహా శివరాత్రి పండుగ పర్వ దినాన్ని పురష్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలన్నారు. శివుని కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాన్ని, అష్టయిశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదాం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, తదితర సదుపాయాలను కల్పించాలని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతారు కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తులుకు ఏ ఇబ్బందీ కలగకుండా స్వామి వారిని దర్శించుకునేలా చూడాలని నామ సూచించారు.

## కాంగ్రెస్ వర్గ పోరులో వనపర్తి అభివృద్ధిలో కుంటపడుతుంది?

- ఆరు గ్యారెంటీల మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్..
- కల్యాణ లక్ష్మి తులం బంగారం రాదు
- 2 లక్షల రైతు రుణమాఫీ కాలేదు
- కౌలు రైతులకు రైతు భరోసా 15000 ఇవ్వలేదు
- మహాలక్ష్మి పథకం మహిళలకు 2500 పతలేదు

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంలో 2 లక్షల రుణమాఫీ కాలేదు రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా 15000/- ఇవ్వలేదు రైతు కూలీలకు 12000/-లేదని నిరుద్యోగులకు 4 నిరుద్యోగ భృతి లేదు డిగ్రీ విద్య విద్యార్థులకు స్కూటీ రాలేదు కల్యాణ లక్ష్మి లో తులం బంగారం లేదు మహాలక్ష్మి పేరిట మహిళలకు 2500/- పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ ఆర్ ఎస్) చేస్తామని నేడు డబ్బులు వసూలు చేస్తున్నారని జూనియర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ల కొరత తీవ్రంగా ఉందని ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని కేవలం 20 వేలకు పరిమితమయ్యారని హామీల అమలు చేతకాక రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, వనపర్తిలో సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మధ్య విభేదాలు బగ్గుమన్నాయని ఎమ్మెల్యే మెగా రెడ్డి బోగస్ శంకుస్థాపనలు చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారని కాంగ్రెస్ వర్గ పోరులో వనపర్తి అభివృద్ధిలో కుంటుపడిందని తీవ్రంగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని కెసిఆర్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండానే వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి శంకుస్థాపనలపేట హడావిడి చేశారు కానీ మోటర్లు మునిగిపోయి కాలిపోయిన పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆ నిర్లక్ష్య ఫలితమే ఎస్ఎల్బీసీ టన్నెల్ లో పనిచేసే కార్మికులు మూడు రోజులుగా ఆచూకీ లేకపోయినా ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ధ్యాస తప్ప ప్రజల ప్రాణాల పైన లేదని కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో జమ్మూకాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ సిక్కిం తదితర రాష్ట్రాలలో అత్యాధునిక సాంకేతికతతో టన్నెల్ నిర్మాణాలు పూర్తయి వినియోగంలోకి వచ్చాయని కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి ప్రమాదానికి కారణమని ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేశామని ఉత్తర కుమార ప్రగల్బాలు



పలుకుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 56% ఉన్న బీసీలు పదేళ్లలో 10 శాతం తగ్గి 46% గా చూపిస్తున్నారని 13 శాతం ఉన్న ఓసీలను 23% గా చూపిస్తున్నారని కులగనన పేరుతో బీసీలలో కులాల మధ్య కుంపట్లు రాజేశారని ఎస్సీ వర్గీకరణలో మాదిగ మాలల మరియు మాదిగ ఉపకులా సబెతుకమైన న్యాయమందించకుండా తగాదాలు సృష్టించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన కుంపట్లతో చలికాచుకుంటుందని చివరకు ఆ అగ్నికి కాంగ్రెస్ పార్టీ ఆహుతైపోతుందని పేర్కొన్నారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



- విద్యార్థులే ఉపాధ్యాయులు అయినవేళ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక): పెద్ద దగడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల పెద్ద దగడ యందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. డిఈఓ గా రాజు, ఎంఈఓ గా భాను కుమార్, హెచ్ఎం గా హైమవతి, మరో 20 మంది ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. మంచిగా పాఠాలు బోధించిన విద్యార్థులకు హెచ్ఎం బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రథమ బహుమతి కె.భువనేశ్వరి, ద్వితీయ బహుమతి జె.ముఖేష్, అద్భుతంగా బోధించి బహుమతులు కైవసం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రాజమన్నారు సింగ్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు దేవమ్మ, శివ శంకర్, ఉమావతి, పార్వతి, లక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## జోగాపూర్ 'వాగ్దేవి' పాఠశాల లో వేదమంత్రాలతో మహాశివలింగార్చన

చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 25. చందుర్తి మండలం జోగపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివలింగార్చన కార్యక్రమాన్ని కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహా లింగార్చన కార్యక్రమం మొదట దీపారాధన, కలుశ గణాధిపతి పూజ, అనంతరం రుద్రాభిషేకం ఘనంగా కరస్పాండెంట్ తానే అర్చకుడై విద్యార్థులతో నిర్వహించాడు. పిల్లలందరూ శివనామస్మరణ తన్మయత్వంతో పూజను తిలకించారు. విద్యార్థిని విద్యార్థులు లింగాష్టకం మరియు శివ పంచాక్షరి స్తోత్రం పఠించారు. కరెస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ... పిల్లలు చిన్నప్పటినుండి ఆధ్యాత్మిక భావం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

- 27న జరిగే మ్యాచ్ లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం
- 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?
- సీఎం వస్తే...టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం
- మీ పాలనలోనే ఫోన్ ట్యాపింగ్ దొంగలు విదేశాలకు పారిపోయింది నిజం కాదా?
- సీబీఐ విచారణ కోరితే హైకోర్టు ముందే మీ అడ్వోకేట్ జనరల్ ఒప్పుకోని మాట వాస్తవం కాదా?
- దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి...దోషులందరి సంగతి తేలుస్తాం.లి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ఉద్యోగాల కల్పన, నిధుల ఖర్చుపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25:"మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్దమా? అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు.మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం.కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు ఎప్పటి నుండో రిజర్వేషన్లు అమలు... మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా?. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?.ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?. కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే సాహసం కూడా చేయలేని అసమర్థులు మీరు. ఫాంహౌజ్ డ్రగ్స్ లో కేటీఆర్ ఉన్నాడని చెప్పింది రేవంత్ రెడ్డే కదా?. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చి 3 నెలలైనా ఇంతవరకు ఎందుకు బయటపెట్టలేదు?. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సీఎం హెూదాలో రేవంత్ రెడ్డే చెప్పారు.. ఎందుకు అరెస్ట్ చేయలేదు?. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కేసీఆర్ ను ఎందుకు విచారించలేదు?. మీరు విచారణ చేస్తూ కేంద్రం ఎందుకు పట్టుకురావడం లేదంటే ఏమనాలి?. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి... కేసును సీబీఐకి అప్పగించండి. దోషులందరినీ అరెస్ట్ చేసి బొక్కలో వేస్తాం.యమునా, గంగా, సబర్మతి ప్రక్షాళనకు అతి తక్కువ ఖర్చుతో చేశారు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షలకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలి?.తెలంగాణ నుండి రూపాయి వెళితే 42 పైసలే కేంద్రం ఇస్తోంది... బీహార్, యూపీలకు ఎక్కువ ఇస్తున్నారని చెప్పడమేంది? వెనుకబాటు ఆధారంగా కేంద్రం ఆయా రాష్ట్రాలకు నిధులను పంపిణీ చేస్తున్న విషయం మీకు తెలియదా? తెలిసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారా? తెలంగాణ రెవిన్యూలో అత్యధిక షేర్ హైదరాబాద్ దే.... కానీ ఆదిలాబాద్, ములుగు వంటి వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది? అట్లని హైదరాబాద్ కు అన్యాయం చేసిందని అనుకోవాలా?.యూపీఏ 10 ఏళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలను మాత్రమే సృష్టించింది. మోదీ 10 పాలనలో 17 కోట్ల 19 లక్షల ఉద్యోగాలను సృష్టించింది నిజం కాదా?. రెండేళ్లలోనే రోజ్ గార్ మేళా పేరుతో 9 లక్షల 25 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది నిజం కాదా?. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్నవ్...ఎటు పోయింది?. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ఏం చేసింది? రాష్ట్రం ఏం చేసిందనే విషయంపై గ్రామాల వారీగా లెక్కలతో సహా చర్చకు సిద్ధం. మేం సవాల్ చేస్తే సీఎం తోకముడిచారు. ఎమ్మెల్సీ ఎన్నికల క్రికెట్ మ్యాచ్ లో బీఆర్ఎస్ జట్టే లేదు... ఆ టీంకు సభ్యులే లేక మ్యాచ్ నుండి వైదొలగింది.వరి వేస్తే ఉరేనని కేసీఆర్ అంటే.... రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా వరి వేయుద్దు... వేస్తే నష్టపోతారని రైతులను హెచ్చరిస్తున్నారు... మీకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది? ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడ్డా నీటి కటకట ఎందుకొచ్చింది? మీ అసమర్థత, పొరుగు రాష్ట్రానికి నీటిని దోచిపెట్టడంవల్లే ఈ దుస్థితి వచ్చింది.ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ బీసీ సమాజాన్ని అవమానిస్తవా? మోదీ బీసీయే కాదని చెప్పిన ముఖ్యమంత్రే... ఇయాళ పెద్ద బీసీ అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వస్తుంటే...రూ.4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు డీఏలు, జీపీఎఫ్ సొమ్ము, రిటైర్డ్ బెన్ ఫిట్స్, ఫీజు



రీయంబర్స్ బకాయిలపై ప్రకటన చేస్తారని ఆశపడ్డ పట్టభద్రులు, ఉద్యోగులను నిరాశకు గురి చేసినవ్. ఉద్యోగులకు ప్రతినెలా జీతం ఇవ్వడం మీ బాధ్యత... వాళ్లు పనిచేస్తేనే జీతాలిస్తున్నవ్ కదా... ఏదో బిచ్చమేస్తున్నట్లు మాట్లాడతారా?. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే... ఆ పార్టీకే ఓటేయండి.మీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీయే అనుకుంటే మాకు మద్దతివ్వండి. మీకు ఏ కష్టమొచ్చినా బీజేపీ అండగా ఉంటుంది. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల ఇప్పించేలా మీతరపున కొట్లాడుతోంది బీజేపీయే.కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? 14 నెలల్లో మీరు ఒరగబెట్టిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనందుకా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇవ్వనందుకా? తులం బంగారం, స్కూటీ ఇవ్వనందుకా? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టినందుకా? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వనందుకా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలియ్యనందుకా? పెన్షన్ పైసలు ఇయ్యనందుకా? దాచుకున్న జీపీఎఫ్ పైసలను కూడా ఇయ్యనందుకా? ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను రోడ్డున పడేస్తున్నందుకు మీకు ఓటేయాలా? బీజేపీకి ఓటేస్తే ప్రతిరోజు మీ పక్షాన కొట్లాడతాం... ప్రభుత్వ మెడలు వంచి మీ సమస్యలను పరిష్కరించేలా చేస్తాం.నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్ధం.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది.కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా? అని అన్నారు

## ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ముగ్గురు అధికారుల సస్పెండ్

మఠంపల్లి, ఫిబ్రవరి 25(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఎం పి డి ఓ బాణాల శ్రీనివాస్, ఎం పి ఓ నరేష్,(చెన్నాయిపాలెం )కిందితండాపంచాయతీ కార్యదర్శి బాల సైదులును సస్పెండ్ చేశారు.అలాగే ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ప్రవీణ్ గతంలో అక్కడ పనిచేసిన విజయలక్ష్మి, జై సన్ రాజ్ లను డి పి ఓ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఉత్తర్వులు జారిచేశారు.మండలంలోని కిందితండా కు చెందిన వార్డుల ఓటర్ల జాబితా సక్రమంగా చేయలేదని అలాగే పై తండాకు చెందిన 40ఓట్లను కిందితండాలో కలిపారని అదే తండాకు చెందిన భూక్యా బాబురావు ఎలక్షన్ కమిషన్ కు పిర్యాదు చేయగా ఉన్నతధికారులు వాటర్ల జాబితాను సరిచేయాలని ఆదేశాలు జారిచేశారు.కానీ ఎం పి డి ఓ, ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శి అంతా సక్రమంగానే ఉందని అధికారులకు రిపోర్ట్ చేసి చేతులు దులుపుకున్నారు.ఇది గమనించిన పిర్యాదుదారుడైన బాబురావు ఓటర్ లిస్ట్ ను మార్పు చేయకుండా అలాగే ఫైనల్ లిస్ట్ చేశారంటు ఎలక్షన్ కమీషర్ కు పిర్యాదు చేయగా దీనిని పరిగణలోకి తీసుకున్న కమీషనర్ సీరియస్ గా తీసుకొని విచారణ జరిపి సంభంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలక్టర్ ను ఆదేశించడంతో ఎలక్షన్ కమీషనర్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎం పి డి ఓ, ఎం పి ఓ, పంచాయతీ కార్యదర్శిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారు.వివరణ:ఈవిషయం పై జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రెడ్డిని వివరణ కోరగా మఠంపల్లి మండలంలోని కిందితండాగ్రామంలో ఓటర్ల జాబితా ఫైనల్లో డ్రాఫ్టింగ్ విషయంలో మిస్ మ్యాచ్ చేశారని గుర్తుంచి ఎం పి డి ఓ, ఎం పి ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసినది వాస్తవమేనని వీరితోపాటు మరో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను డి పి ఓ కార్యాలయంకు ఏటాచ్ చేశామని తెలిపారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలిపించండి

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి , ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం కామారెడ్డి పట్టణంలోని బార్ కౌన్సిల్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పుట్కూరి నరేందర్ రెడ్డిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూన్యాయవాదుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నం చేస్తాంన్యాయవాదుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా మీ గళం వినిపించడానికి శాసనమండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులైన న్యాయ వాదులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి



గెలిపిస్తే, మీ తరపున ప్రభుత్వంతో కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తాడని హామీ ఇస్తున్న అన్నారు.

## మంచిర్యాల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతి పత్రం

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక )మందమర్రి మార్కెట్ ఏరియాలోని గల బస్టాండులోనికి మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఏరియా వైపు వెళ్లే బస్సులు మరియు హైదరాబాదుకు వెళ్లే బస్సులను పునరుద్ధరించాలని చెప్పి మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కి జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ %డ% ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు, మాయ రమేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందిమందమర్రి మార్కెట్ ఏరియాలో గల బస్టాండ్ లోనికి హైదరాబాద్ వెళ్లడానికి మంచిర్యాల డిపోకు సంబంధించిన రెండు సూపర్ లగ్జరీ బస్సులను నడిపేవారు అందులోనుండి 8033 బస్సును పూర్తిగా రద్దు చేయడం జరిగింది బెల్లంపల్లి నుండి వచ్చే 8023 బస్సు మందమర్రి మార్కెట్ బస్టాండ్ లోకి వచ్చి వెళ్ళేది ఇప్పుడు 8023 బస్సు రావడం లేదు దానితో హైదరాబాద్ వెళ్లడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రాత్రి సమయంలో సరైన రవాణా సౌకర్యం లేక బస్టాండ్ వెళ్లి బస్సు ఉన్న సమయానికంటే మూడు నుంచి నాలుగు గంటలు మందమర్రి యాపల్ బస్టాండ్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందిదానితో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే ఈ యొక్క సమస్యపై స్పందించి వెంటనే మంచిర్యాల డిపో ఆర్టీసీ మేనేజర్ గారు రద్దైన బస్సులు పునరుద్ధరించాలి మరియు మార్కెట్కు మంచిర్యాల నుండి బెల్లంపల్లి ఆసిఫాబాద్ ,కాగజ్నగర్, వైపు వెళ్లేటువంటి బస్సులను మందమర్రి మార్కెట్ లోపలికి వచ్చే విధంగా చూడాలని చెప్పి కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఆశాది సురేష్, శివ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ లో ఘనంగా నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ముగింపు ఉత్సవాలు






చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలో మంగళవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ముగింపు ఉత్సవాలు జరిగాయి.అనంతరం చంద్రుగొండ మండల ప్రధాన జాతీయ రహదారి గుండా ర్యాలీలు, డప్పులు వాయిస్తూ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ వేడుకలకు బంజారా సాధువులు, సంత్ లు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఎటువంటి గ్రంథాలు ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ జాతిలోని మహనీయులు ఇచ్చిన సందేశాలే మార్గదర్శకాలుగా వందల ఏళ్ల నుంచి ప్రత్యేక విధానంలో జీవిస్తున్నారని, తొలత అడవులకే పరిమితమైన గిరి పుత్రులుగా పిలవబడిన గిరిజనులు వారిలోనే మహనుభావులు వల్ల అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారున్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన వారిలో సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరిని అన్నారు. బెల్లం, బియ్యం, పప్పు, నెయ్యిని ఉపయోగించి తయారుచేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, బంజారా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా ఆస్పత్రికి 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అంగీకరించిన ఆరోగ్యశాఖ మంత్రి

**-వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి**

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మార్చ్ 2వ తేదీన ముఖ్యమంత్రితో కలిసి ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రికి సైతం శంకుస్థాపన చేయనున్న మంత్రులు. మార్చ్ 2వ తేదీ ఆదివారం వనపర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో 1000 కోట్ల అభివృద్ధి



కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా ఇరుముడి మహెూత్సవం..

మునగాల – ప్రతినిధి, ఫ్రిబవరి 25, (తెలంగాణ పత్రిక)మండలంలో తాడ్వాయి గ్రామంలో గురప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శివ స్వాముల ఇరుముడి మహెూత్సవ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య రాంబాయమ్మ దంపతులు పాల్గొన్నారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.



ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్యావుల సైదులు, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి, గిరిజన శక్తి మండల అధ్యక్షుడు మలోత్ మహేష్, లొడంగి శంకర్, మహేష్, శివ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం బీజేపీ తోనే సాధ్యం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి..పీఆర్టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం చెన్నకేశవరెడ్డి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సమస్యల పరిష్కారం సాధించే సత్తా కేవలం బిజెపి పార్టీకే ఉందని గుర్రం చెన్నకేశవ రెడ్డి స్పష్టం చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల,సమస్యలపై గళం విప్పే బలమైన ప్రతిపక్షం శాసనమండలిలో కావాలంటే బీ జే పీ అభ్యర్థులను గెలిపించాలని పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి అన్నారు.ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పటికీ గత ప్రభుత్వంలో, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను, పట్టభద్రులను పట్టించుకోవడంలో విఫల మయ్యారని ఎద్దేవా చేశారు. మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి కొండ అశన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి లను ఉపాధ్యాయులు, మేధావులు, మద్దతు ఇచ్చి శాసనమండలిలో బలమైన ప్రతిపక్ష పార్టీగా తీసుకురావాలన్నారు. నరేంద్ర మోడీ హయాంలో దేశం ప్రపంచ దేశాలన్నింటితో అన్ని రంగాల్లో పోటీ పడుతూ దేశం తలెత్తుకునేలా చేసిన ఘనత ప్రధాని మోడీదని అన్నారు. మోడీ హయాంలో జాతీయ రహదారులు, రైల్వే కొత్త లైన్లకు ప్రతిపాదనలు సిద్ధమై కొన్ని ప్రారంభం కాగా మరికొన్ని కూడా ప్రారంభ దశలో ఉన్నాయన్నారు. 370 ఆర్టికల్ ను రద్దు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు.అయోధ్య రామ మందిరం నిర్మాణం చేపట్టి హిందువుల ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కళలను సాకారం చేశారన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తున్న



బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పీఆర్ టీయూ టి ఎస్ పక్షాన ఎమ్మెల్సీ ఉపాధ్యాయ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహేందర్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారా అని ప్రశ్నించగా స్పందిస్తూ ..ఎన్నో సంవత్సరాలుగా పీఆర్టీయూ అధ్యక్షుడుగా పనిచేసిన మోహన్ రెడ్డి ఉపాధ్యాయులకు చేసిందేమీ లేదని అలాగే ఎమ్మెల్సీగా అవకాశం వచ్చినా గాని ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోకుండా స్వలాభం కోసం ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసి విక్రయించుకున్నారని ఆరోపించారు. అప్పటి పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం కి ఇప్పటి పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘానికి చాలా తేడా వచ్చిందని పిఆర్ టి యు లో రెండు చీలికలు రావడానికి కారణం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. అందుకే బిజెపి పార్టీతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని బిజెపి



ఉపాధ్యాయ అభ్యర్థి తరపున మద్దతు తెలుపుతున్న మన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇంచార్జి కొండ ఆశన్న మాట్లాడుతూ.. పట్టభద్రుల, ఉపాధ్యాయుల గొంతుకై మండలిలో సమస్యల పరిష్కారానికి మల్క కొమురయ్య, అంజిరెడ్డిలు వాణి వినిపించనున్నారన్నారు. పి ఆర్ టి యు నాయకులకు చిత్తశుద్ధి లేదని, కాంగ్రెస్ నాయకులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలలో అభ్యర్థి కరువయ్యారన్నారు. సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారానికి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడం చూస్తుంటే అభ్యర్థి ఓటమి ఖాయమని స్పష్టమవుతుందన్నారు. మా పథకాలు ప్రజలకు చేరి ఉంటే నరేందర్ రెడ్డి కి ఓటెయ్యాలని, లేనిపక్షంలో ఓడించాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పడం, ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు అందక ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నదని, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ విషయాన్ని అర్థం చేసుకొని ఆలోచనతో ఓటు వేయాలన్నారు.కార్యక్రమంలో గోపాల్ గౌడ్, బద్దం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కు ఐదు రోజులు వరుస సెలవులు




**- రైతులు గమనించి పత్తిని మార్కెట్కు తీసుకు రాగలరు.**

**- జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ స్వప్న-సదానందం.**

హుజురాబాద్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)బుధవారం రోజున మహా శివరాత్రి పండుగ సందర్బంగా మార్కెట్ కు సెలవు.గురువారం రోజున జాగరణ సందర్బంగా మార్కెట్ యార్డ్ కు సెలవు.శుక్రవారం రోజున అమావాస్య సందర్బంగా మార్కెట్ కు సెలవు.శనివారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు.ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు.మొత్తం వరుసగా (05) రోజుల పాటు మార్కెట్ యార్డ్ కు సెలవులు మళ్ళీ తిరిగి 03.03.2025 సోమ వారం రోజున మార్కెట్ పునః ప్రారంభం అగును అని తెలపడం జరిగింది.

## మహాశివరాత్రి ఏర్పాటు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్

తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 25 మహాశివరాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు జరుగు జాతరకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి దాంట్లో భాగంగా అన్ని రోడ్లను ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పోలీస్ అధికారులకు సూచించినారు. వైరా సాయిబాబా టెంపుల్ పక్క నుంచి స్నానాల లక్ష్మీపురానికి ఏర్పాటుచేసిన రోడ్డును ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించి ఇరువైపులా రోడ్ సైడ్ వైన్డింగ్ చేసి దుబ్బ లేవకుండా క్యూరింగ్ చేయాలని అధికారులకు తెలియజేసినారు ఆ రోడ్లో నడుచుకుంటూ రోడ్ను పరిశీలించడం జరిగింది... ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, యడ్లపల్లి వీరయ్య చౌదరి, దొడ్డ పుల్లయ్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మరంపూడి మధు, పఠాన్ జాన్, ధరావత్ శంకర్ నాయక్, తదితర పాల్గొన్నారు...

## సేవాలాల్ మహారాజ్ జయంతిని కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేద్దాం



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సేనే రాం రాం ములుగు జిల్లాలోని గౌరవ లంబాడ కుల పెద్దలకు, ఉత్సవ కమిటీ కార్యవర్గసభ్యులకు,ప్రజాప్రతినిధులకు,అభిమానులకు,యువకులకు, యువతులకు,వివిధ లంబాడ కుల సంఘ నాయకులకు, నమస్కారాలు తెలియజేస్తూ బంజారుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఈనెల తేది:28-02-2025,శుక్రవారం నాడు సమయం మధ్యాహ్నం:12:20ని.లకు మన ములుగు జిల్లా కేంద్రం ప్రగతికాలనీలోని సేవాలాల్ గుడి ప్రాంగణం యందు మహా భోగ్ భండారో కార్యక్రమం మరియు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలుపుతూ ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మంత్రులు,ఎంపీ లు ప్రజాప్రతినిధులు,బంజారా ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు హాజరు అవుతున్నట్లు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ మరియు మేరామ్మ యాడి ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నాము.

# సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

## రంజాన్ మాసం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25 రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తన ఛాంబర్ లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి



భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్ కు సూచించారు. ఆయా జలాశయాలు, చెరువులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, ఎన్ని రోజుల వరకు తాగునీటి సరఫరా కోసం అవి సరిపోతాయి తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలతో పాటు, అన్ని



ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలకు రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ అధికారిణి కృష్ణవేణి, కార్మికశాఖ అధికారి యోహాన్, ఏ.సీ.పీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విశ్వభారతి హైస్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**- విద్యతోనే బంగారు భవిష్యత్తు**

**- ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సైనాజశ్వల్**

వర్గల్, ఫిబ్రవరి 25, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని వర్గల్ మండల కేంద్రంలో విశ్వభారతి హై స్కూల్ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సైనా జశ్వల్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని సైనా సలహా ఇచ్చింది. “మనం ఏదైనా చేయగలం, ప్రతిదీ సాధ్యమే. నేను గెలవడానికి ఇష్టపడతాను, మనం గెలవాలనుకుంటేనే గెలుస్తాం కాబట్టి నేను దాని కోసం కష్టపడి



పనిచేస్తాను” అని ఆమె చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా విబిహెచ్ఎస్ చైర్మన్ లీలాధర్, మెంబర్స్ రామలింగం, వాసుదేవ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాదృక్పథంతో పాఠశాలను కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతుండటం పట్ల పాఠశాల యాజమాన్యం సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే విద్యాలయం అప్పటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయలుగా సుజాత, ఉజ్వల, లక్ష్మినర్సయ్యను అలాగే చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 628 మంది ఉన్నారని వివరించారు. 09 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు. 09 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కుచేర్చడంజరుగుతుందన్నారు. 27న ఉదయం



8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# విధులు మరిచిన అగ్రికల్చర్ యంత్రాంగం...




- అధికారం గుర్తుచేస్తే విధులు నిర్వహిస్తారట?
- పత్రిక ప్రతినిధులు సమాచారం ఇస్తేనే తనిఖీల?
- కార్యాలయాల కె పరిమితమైన అగ్రికల్చర్ యంత్రాంగం!
- తెలంగాణ పత్రిక కథనాలకు తూతూ మంత్రంగా ఎంక్వేరి నా?
- ఎన్ని కథనాలు రాసుకున్న మాకు ఒరిగేది లేదంటున్న వ్యాపారస్తులు...
- ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం నందు ఘరానా మోసాలు!
- ఫెర్టిలైజర్స్ మందుల దుకాణాల్లో వింత పోకడలు !

అశ్వరావుపేట ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు వ్యవసాయ రంగంలో ఎంతో ఆధునిక పద్ధతి అనుసరించాలని అవగాహన కల్పించాలని వివిధ శాఖలను కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి శాఖల్లో వ్యవసాయ శాఖ (అగ్రికల్చర్) అధికారులను నియమించి వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో పాటు లక్షల జీతాలను సైతం నెల తమ ఖాతాలో జమ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది ఇటువంటి సందర్భంలో కొందరు అధికారులు తమ విధి నిర్వహణ లను సైతం మరిచి ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమై గ్రామాలలో రైతులు పంటలకు కావాల్సిన సలహాలు సూచనలు మరియు ఎరువులను సైతం అవగాహన కార్యక్రమాలను పూర్తిగా మర్చిపోయే పరిస్థితి దాపరుస్తుంది నిజానికి కొందరు అధికారులు తాము తీసుకుంటున్న జీతాలకి న్యాయం చేయకపోగా ఇతర వనరులపై ఆధారపడి అక్కడక్కడ తనిఖీలు చేసే కార్యక్రమాలను సైతం పూర్తిగా మర్చిపోతున్నారు పలు గ్రామాలలో ఫెర్టిలైజర్స్( ట్రెడర్స్) సిండికేట్ మాత్రం తమక నచ్చిన రీతిలో వ్యాపారాలను కొనసాగించుకుంటూ



అమాయక గిరిజనులను పూర్తిస్థాయిలో మోసగిస్తున్న తనిఖీలు చేయవలసిన యంత్రాంగం మాత్రం నిద్ర వ్యవస్థలో ఉంటుందని ఆయా గ్రామంలో గిరిజనులే అధికారులను తప్పుపడుతున్నారు.ఎరువుల బస్తాల పై అదనంగా వసూళ్లు చేస్తున్న వ్యాపారస్తులు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో శ్రీ సాయి శ్రీనివాస్ ట్రేడర్స్ యాజమాన్యం ఎరువుల బస్తాలపై అనేక పన్నులతో అదనంగా వసూళ్లు చేస్తున్న యంత్రాంగం మాత్రం అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు దీనికి ప్రధాన కారణం ఆయా దుకాణదారులు నెల నెల ఇస్తున్న ముడుపులే కారణమని అమాయక గిరిజనుల నుండి అధిక మొత్తంలో దండుకుంటున్న ప్రశ్నించే తత్వం లేకపోవడంతో వ్యవసాయానికి అవసరమై అధికరేటైనా తప్పనిసరి అని విక్రయాలు జరిపిస్తున్నామని అమాయక గిరిజనులు వాదన.

## తెలంగాణ పత్రిక కథనాలపై తూతూ మంత్రంగా తనిఖీలు...

జగన్నాధపురం గ్రామంలో జరుగుతున్న అక్రమాలను వెలుగు తీయడంతో కొందరు అధికారులు హుటాహుటిన తనిఖీలను ప్రారంభించి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారు నిజానికి ప్రభుత్వం నిషేధించబడిన కొన్ని రసాయనిక ద్రావణాలను విక్రయాలు జరిపిస్తూ అధిక మొత్తంలో ప్రజల నుండి దండుకుంటున్నారని ఆరోపణలు ఉండటంతో ఇటువంటి విషయాన్ని సంబంధిత అగ్రికల్చర్ ఏవో అరుణ్ బాబు సమాచారం ఇవ్వటంతో హుటాహుటిన తమ సిబ్బందిని అట్టి ఎరువులు దుకాణం నందు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వటంతో తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.

## ఎన్ని కథనాలు రాసుకున్న ఒరిగేదేమీ లేదు



## దుకాణదారులు...

మేము ఇంతే మా వ్యాపారాలు అంతే మీ పత్రికలో ఎన్ని కథనాలు రాసుకున్న ఒరిగేదేమీ లేదు మేము నెల నెల అధికార యంత్రాంగానికి కాసులు వర్షం కురిపిస్తున్నాము మీకు సమాధానం ఎందుకు చెప్పాలి మీరు ఏమన్నా అధికారుల కిందిస్థాయి అయినా ఏ ఈ ఓ నుండి పై స్థాయి అయినా ఏడి వరకు అంతా మాకు తెలిసిన అధికారులు అంతా వీరికి తెలిసే జరుగుతుంది మీరు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన మాకు ఒరిగేది లేదంటూ కొందరు దుకాణా యాజమాన్యం మాత్రం తమ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## సమాచారం ఇస్తేనే విధులు నిర్వహిస్తారా ! ప్రజల మండిపాటు..

తెలంగాణ పత్రిక కథనాలు ప్రచురించడంతో వ్యవసాయ శాఖ అధికారులు చేసేది ఏమీ లేక తూతో మంత్రంగా దుకాణాలపై తనిఖీలు నిర్వహించి రికార్డ్ పుస్తకాలను పరిశీలన చేసినట్లు విశ్వసనీయ సమాచారం ఇట్టి దుకాణాలపై ఎంక్వయిరీ జరపడంతో ఆయా గ్రామాల్లో ఓ పత్రిక కథనంతో రెవెన్యూ శాఖలో కదలికలు మొదలయ్యాయని ఇటువంటి కథనాలు రాకపోతే తమరు ఏ శాఖలో పని చేస్తున్నారు కూడా మర్చిపోయా పరిస్థితి ఉందని వీరు కేవలం ఆఫీస్ కే పరిమితమై ఉంటున్నారని జగన్నాధపురం గ్రామస్తులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అధికారులను విధులు నుంచి శాశ్వతంగా తొలగించాలని అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు

**ఈ విషయంపై ములకలపల్లి అగ్రికల్చర్ ఏవో డి అరుణ్ బాబు చరవాణి ద్వారా వివరణ కోరగా స్పందన కరువైంది**

# శివరాత్రి కి ముస్తాబైన చౌటపల్లి శివాలయం



మఠంపల్లి, ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన శివాలయంలో నాగుల చవితి తోపాటు శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుపనున్నట్లు చౌటపల్లి గ్రామానికి చెందిన ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రలు కాగలరని దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి కోరారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా



గొల్లపల్లి ఫిబ్రవరి 25 తెలంగాణవేసవికాలం యాక్షన్ ప్లాన్ లో భాగంగా గొల్లపల్లి ఏడిఇ వరుణ్ కుమార్గొల్లపల్లి మండలంలోని బీబీ రాజు పల్లి గ్రామంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ నిరంతరం సరఫరా చేసేందు కై సుమారు 1.5 లక్షలు ఖర్చుతో విద్యుత్ శాఖ ద్వారా 1ల25 కే విఏ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫర్ ప్రారంభించి రాబోయే వేసవికాలంలో దృష్టిలో భాగంగా నిరంతరం సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు వినియోగదారులకు విద్యుత్ భద్రతా మరియు పొదుపు సూచనలు, రైతులకు మోటార్ల వద్ద కేపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాలు గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలోఎడిఇ వరుణ్ కుమార్, ఏఈ రాకేష్ కుమార్, రమణ , శ్రీనివాస్, మారుతి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ మందమరి మార్కెట్ ఏరియాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగినదిఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి మాట్లాడుతూ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి క్రమ సంఖ్య ఒకటికి ఒకటవ నెంబర్ అంకె వేసి గెలిపించగలరని పట్టభద్రులను అభ్యర్థించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ రొడ్డ మోహన్, పచస్ ప్రబారీలు పైడిమల్ల అరుణ్ కుమార్, జె రాణి, జి గంగ, పి లలిత, సిహెచ్ చంద్ర మౌళి, దుర్గం సత్యంబాబు, కర్రెవుల వినయ్, శ్రీనివాస్, ఎస్ అశోక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి:-25 రాష్ట్రవ్యాప్తంగా15 రోజులుగా జోరుగా సాగిన ఎమ్మెల్సీఎన్నికల ప్రచారం ప్రచారం మంగళవారంసాయంత్రంతో సమాప్తమైంది. నిజామాబాద్ నిజామాబాద్%-%ఆదిలాబాద్-కరీంనగర్ జిల్లాల పరిధిలో పట్టభద్రులు 3,55,159మంది ఉండగా.. 27,088 ఉపాధ్యాయఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానాలకుసంబంధించి 499 పోలింగ్ కేంద్రాలుఏర్పాటు చేశారు. అలాగే టీచర్ స్థానాలపోలింగ్ కోసం 274 పోలింగ్ కేంద్రాలుఏర్పాటయ్యాయి. ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకుపోలింగ్ జరుగనుంది. మార్చి 3న ఓట్లలెక్కింపు ఉంటుంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కే పట్టంగట్టాలి....

**- పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టంగట్టాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైవేట్ టీచర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, మరిన్ని ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పాటుపడు తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపాలని, అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలపలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ - బీజేపీ పార్టీలు దోస్తీ కట్టాయని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్,బీజేపీ కుట్రలను పట్టభద్రులు చిత్తు చేయాలని ఆయన కోరారు. బీజేపీ నాయకులకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందన్నారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని చూసి ఓట్లేయండిరాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓట్లేసి గెలిపించాలన్నారు. బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు మాయమాటలకు మోసపోవద్దని, అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని మంత్రి ప్రభాకర్ కోరారబీఆర్ఎస్ పాలనలో ఊసే లేని ఉద్యోగాలుజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని,



ఉద్యోగాలు కల్పించాలన్న సోయి కేసీఆర్ సర్కార్ కు లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బండారి రమేశ్ గౌడ్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, రాములు యాదవ్, ఆశిఖ్ పాషా, ఎస్. లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు భారీ బందోబస్తు..

**-సీఐ నున్నావత్ సాగర్**

తెలంగాణ పత్రిక ఖమ్మం /వైరా ఫిబ్రవరి 25 ఖమ్మం జిల్లా వైరా మండలం పరిధిలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి జాతరకు బుధవారం 26 నుంచి మూడు రోజుల పాటు జాతర జరగనుంది 26న శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా భక్తులు వేలాది తరలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సాగర్ తెలిపారు. అలాగే జాతరకు ప్రజలు వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో నిర్వహించే జాతరకు ఘన చరిత్ర ఉందని చెప్పారు. ఈ జాతరకు ఉప ముఖ్యమంత్రితో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని వివరించారు. అంతే కాకుండా వేలాదిమంది భక్తులు హాజరవుతారని పేర్కొన్నారు

## ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు...

జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో వైరా ఏసీపీ రెహమాన్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లక్ష్మీపురంలో జాతరకు సంబంధించి పార్కింగ్ వివరాలను సీఐ వెల్లడించారు.

## పార్కింగ్ వివరాలు..

వైరా పట్టణం వైపు నుంచి వచ్చే వాహనాలు సాయి బాబా ఆలయం పక్కనుంచి కుడివైపుగా గండగలపాడు గ్రామం మీదగా స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయవలెను2) ముసలిమడుగు గ్రామం వైపు నుంచి వచ్చే వాహనాలు స్నానాల లక్ష్మీపురం ముసలిమడుగు ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ -1 లో వాహనాలు పార్కింగ్ చేయవలెను. 3) నెమలి వైపు నుంచి వచ్చే వాహనాలు కేజీ సిరిపురం మీదుగా లక్ష్మీపురం వచ్చి వాహనాలు కేటాయించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవలెను. 4)భక్తుల సౌకర్యం దృశ్య జాతరకు వచ్చే వాహనాలు వైరా మరియు తల్లాడ నుంచి దారి వన్ వే చేయనైనది, అన్ని వాహనాలు సాయి బాబా ఆలయం వైపు నుంచి జాతర వైపుకు వెళ్లవలెను పార్కింగ్ స్థలాల నుంచి బయటకు వెళ్లుటకు స్నానాల లక్ష్మి పురం నుంచి కొత్తగా వేయబడిన రోడ్ మార్గమును ఉపయోగించవలెను5) వాహనాలు పాసులు ఉన్నవారు డ్యూటీ లో ఉన్న పోలీసు వారికి పాస్ చూపించి వారికి కేటాయించిన పార్కింగ్




స్థలంలో చేసుకోవలెను. 6) ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి కలిగినట్లైతే వెంటనే క్రింది నెంబర్ కి సమాచారం అందించవలెను పోలీస్ కంట్రోల్ రూమ్ : 8712659149

## ప్రభుత్వం తెలిపిన మెనూ ను విధిగా పాటించాలి

### - అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని శేర్ పల్లి బంధారంలో ఉన్న మహాత్మజ్యోతి బాపూలే బాలికల కళాశాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)గరీమా అగర్వాల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులను రాబోయే వార్షిక పరీక్షలకు, ఏ పద్ధతిలో చదువుకోవాలో వివరించారు. వంట గది, భోజనశాలను సందర్శించి ప్రభుత్వ మెనూ ప్రకారం విధిగా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. డార్మెటరీ గదులను పరిశీలించి అనంతరం అంగన్వాడి కేంద్రాలను సందర్శించి సంబంధిత ఇబ్బందికి తగు సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, మండల విద్యాశాఖ ధికారి, పిహెచ్సి డాక్టర్, అంగన్వాడి సూపర్వైజర్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షకేంద్రాల పరిశీలనా జిల్లా విద్యాశాఖాధికారి...



రాయికల్ ఫిబ్రవరి 25 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల తదితర పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి పరీకేంద్రాల్లోని తరగతి గదులను వసతులను చూశారు. సి.సి.కేమెరాల అమరిక విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు తప్పని సరిగా ఉండాలని అన్నారు. పరీక్షలు రాసి విద్యార్థులకు తగు వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ ఉపాధ్యాయులు అయిత పద్మచెరుకు మహేశ్వర శర్మ ,గుండేటి తరంగిణి, ఏనుగు రజిత, కె.ప్రశాంత్ పి.రమేష్, అర్షియా ఫర్వీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ నర్సయ్య, యల్.రాజరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థినిఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు. ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో నరేందర్ రెడ్డి కీలకపాత్ర వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దూ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ బ్యాగరి రాములు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓమౌజయాః శ్రీలక్ష్మి టీ విందు వేడుకలు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 ఎల్లారెడ్డిపేట మండలం లోని వెంకటాపూర్ ఓమౌజయాః ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీలక్ష్మి టీ విందు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరార్ధ ఓమౌజయులు మాట్లాడుతూ శ్రీప్రభూజీ వారి ఆజ్ఞ మేరకు ప్రతి నెల కృష్ణ ద్వాదశి రోజు సమాజంలో మంచి మార్పు రావాలి అని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం నుండి సాయం త్రం4 గంటల వరకు సేవా చేయడం జరిగింది గతంలోనూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో భక్తోమౌజయులు ప్రజలకు ఉచితంగా టీ ఇచ్చి సద్గురువు శ్రీశ్రీశ్రీ సత్యభగవాన్ శ్రీప్రభూజీ వారి గురించి, ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మం సమాచారాన్ని అందించారు.



## అన్ని వర్గాల పట్టభద్రుల ఓట్లు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కే..

### - బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే- దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కరీంనగర్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ డివిజన్ మారుతి నగర్ లో పట్టభద్రులను నేరుగా కలిసి ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేయాలని ఓటు అభ్యర్థించడం జరిగింది, ఈ సందర్భంగా విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి గడిచిన కాలంలో నిరుద్యోగ యువత కోసం 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయాన్ని, రాష్ట్రానికి దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన అంశాన్ని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి విడుదల చేసిన నిరుద్యోగ క్యాలెండర్ ప్రకారం భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన స్పష్టమైన హామీని విశ్వసిస్తున్న అన్ని వర్గాల పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరు నరేందర్ రెడ్డి కి తమ ఓటు వేయబోతున్నారని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నామని, నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ విజయవంతం కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిన కేంద్రంలోని బిజెపి పార్టీని, రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించి ఉద్యోగ నియామకాలు చేపట్టకపోగా పేపర్ లీకేజీలకు కారణమై విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ పార్టీని,పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని విజ్ఞులైన పట్టభద్రులు నమ్మే పరిస్థితి లేదని, గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ ప్రకటించి ఒక సామాన్య పేదవాని బిడ్డ డిగ్రీ ఇంజనీరింగ్ పూర్తిచేసి నేడు సమాజంలో ఉన్నత స్థానంలో కొనసాగుతుండడం తెలంగాణ ఎన్నటికీ మరవదని, వీటన్నిటి పై సంపూర్ణ అవగాహనతో ఉన్న తెలంగాణ పట్టబద్రు లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, బరిలో ఎవరు నిలిచినా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని సంపూర్ణ ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ దృశ్య బ్యారి గేట్లను అందించిన శ్రీ పద్మావతి హాస్పటల్ యాజమాన్యం

### - మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం - హాస్పటల్ సేవలను మండలకేంద్రంలో ప్రజలు వినియోగించుకోవాలి- హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞత కృతజ్ఞతలు తెలిపిన వట్టి పల్లి పోలీస్ సిబ్బంది

వట్టి పల్లి, సంగారెడ్డి, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25:వట్టిపల్లి మండల కేద్రంలో త్వరలో ప్రారంభం కానున్న శ్రీ పద్మావతి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో వట్టి పల్లి పోలీస్ స్టేషన్ కు బ్యారి గేట్లను అందించడం జరిగింది ఈ నెల 26 నుండి శివరాత్రి సందర్భంగా వట్టిపల్లి లోని వెంకరఖాజా దర్గా ఉర్స్ ఉత్సవాలు లో బందోబస్తు లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ లో ఉపయోగకరమైన బారికేడ్లను అందించినందుకు ఎస్.ఐ.విఠల్ శ్రీ పద్మావతి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి యాజమాన్యం దుర్గేష్, షఫీ, రమణ , శ్రీశైలం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పద్మావతి హాస్పిటల్ త్వరలో ప్రారంభం కానుంది మండలకేంద్రంలో ప్రజలు మెరుగైన వైద్య సేవలను కోసం శ్రీ పద్మావతి ఉపయోగించుకోవాలని యజమ్యం సభ్యులు దుర్గేశ్, షఫీ, రమణ, శ్రీశైలం, మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం అని చెప్పుకొచ్చారు.




## హామీల అమలు ఇదేనా.....? ఉద్యోగ ఉపాధ్యాయులకు కోట్లలో బకాయిలు

### పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం..బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, ఉపాధ్యాయ, ఉద్యోగుల యు వత, పెన్షనర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని లక్ష్మీదేవి పల్లి మండల బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్, ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 14 ఏళ్ల పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉద్దేశాపూర్వకంగానే నీరుగారుస్తున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసే దిశగా వ్యవహరించట్లేదని ఘాటుగా విమర్శించారు. పెండింగ్ డిఏ లు, జిపిఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు తదితర బిల్లులు ఉద్యోగస్తులకు రొటీన్‌గా వస్తున్న విషయమే కానీ వాటిని కూడా చెల్లించకపోవడం వల్ల ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, కోట్లలో ప్రభుత్వం బాకీ పడ్డారని తెలిపారు. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి ప్రచారంలో భాగంగా కారుకొండ, సీతారాంపురం, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి తదితరు ఏరియాలో సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు రాజేష్. రాము. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన చికిత్స కొరకు 6 లక్షల ఎల్ ఓ సి అందజేత

### -పెద్ద మనసు చాటుకున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):-నిరుపేద కుటుంబానికీ మెరుగైన చికిత్స కొరకు 6 లక్షల ఎల్ ఓ సి ని అందజేసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పెద్ద మనసు చాటుకున్నారు. యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన గెనమోని పాండు వెంకటమ్మ కూతురు మహేశ్వరి ఆరోగ్యం బాగ లేక నిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు. ఇందుకు లక్షల రూపాయలతో డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు తమ ఆర్థిక పరిస్థితి బాగలేనందున మాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజిరెడ్డిని సంప్రదించగా వెంటనే లిక్కి రాజిరెడ్డి ఎమ్మెల్యేని కలిసి వారి పరిస్థితి,హాస్పిటల్ ఖర్చులు అన్ని వివరించగా ఎమ్మెల్యే పెద్ద మనసుతో మహేశ్వరికి అక్షరాల 6 లక్షల రూపాయల ఎన్ఓసిని వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఎల్ ఓ సి మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మేలు మర్చిపోలేమని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిక్కి రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ గెనమోని గోపాల్,గెనమోని కృష్ణ పాల్గొన్నారు.

## బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన నిఖిల్ సాయి హెూటల్ లో గ్రాడ్యుయేట్ మరియు టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ఏజెంట్ల వర్క్ షాప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25 :ఈ యొక్క వర్క్ షాప్ కి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త , ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, కొండ ఆశన్న, పాల్గొనడం జరిగింది.వీరు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మరియు తపాస్ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమరయ్య ని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవుతున్నాయి ఢిల్లీలో మొదలైన భాజపా విజయం, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో విజయంతో రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి పునాది పడబోతుంది. ఇక కాంగ్రెస్ పార్టీ తన ఓటమిని ముందే అంగీకరించింది. నిన్న రేవంత్ రెడ్డి మాటల్లో ఓటమి స్పష్టంగా కనబడింది. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వ్యాపార ధోరణి విద్యార్థుల ఫీజుల పట్ల ఆయన వ్యవహరించే తీరు కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో ఉన్న అసహనంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే ఆ పార్టీ పతనానికి పునాది కాబోతుంది. ఎన్నికల రోజు పోలింగ్ బూత్ లో పాటించాల్సిన విధానాలపైన పోలింగ్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ ఎన్నికలో మనం విజయపథాన్ని అందుకోవాలంటే, ప్రతి కార్యకర్త కర్తవ్యభోదంతో పనిచేయాలన్నారు. అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తికి అండగా నిలిచిన "ఆది" గన్మెన్ మహేష్



వేములవాడ, ఫిబ్రవరి,25, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య వాసవి సత్రానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఓ కార్యక్రమంలో భాగంగా అక్కడికి వచ్చారు. అదే సమయంలో నడి రోడ్డుపై ఓ వ్యక్తి ఫిట్స్ వచ్చి కొట్టుమిట్టాడుతుండడం చూసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గన్మెన్ మహేష్ వెంటనే పరిగెత్తి బాధితునికి ప్రథమ చికిత్స నిర్వహించి అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. ఇది చూసిన అక్కడి స్థానిక ప్రజలు గన్మెన్ మహేష్ మానవత దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన రాపర్తి వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం



పినపాక,, పిబ్రవరి 25(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు చాకలి ఐలమ్మ నగర్ కీ చెందిన టీ న్యూస్ రిపోర్టర్ రాపర్తి శ్రీహరి మాతృమూర్తి రాపర్తి వెంకటమ్మ పిబ్రవరి 19వ తారీకున అనారోగ్యంతో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళ వారం వారి స్వగృహానికి వెళ్లి వెంకటమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు , తిరుమలేష్ , శ్రీను , తదితరులు పాల్గొన్నారు

## రైతన్నలకు క్వింటాకు 500/- బోనస్ బకాయిలను విడుదల చేయాలి



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- ఫిబ్రవరి 25 నేరేడుచర్ల టౌన్ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలు పండించిన పంటకు క్వింటాకు 500/- బోనస్ వస్తుందన్న ఆశతో వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి కేంద్రాలకు అమ్మడం జరిగింది. కానీ మూడు నెలలు గడిచినా కూడా ఇంత వరకు 500/- బోనస్ అన్నదాతలకు అందక ఇబ్బంది పడుతున్నారు. ఇంకా రైతులకి పూర్తి స్థాయిలో రుణమాఫీ అందక, రైతు భరోసా డబ్బులు వానాకాలం పంటకు ఇవ్వకపోగా ,యాసంగి పంటకు మూడు ఎకరాల లోపు కూడా అందరికీ అందక, రైతన్నలు ఇబ్బంది పడడం జరుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలకు న్యాయం జరిగేలా బోనస్ బకాయిలు విడుదల చేయగలరని డిమాండ్ చేయడం జరిగింది.

## తిమ్మాపూర్ పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధించారు. విద్యార్థులు పాఠశాలలో రోజు వారి కార్యక్రమాల గురించి అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా ఆర్చిత, మండల విద్యాధికారిణిగా సాత్విక్ , జిల్లా విద్యాధికారిగా చరణ్, జిల్లా ఉపవిద్యాధికారిగా కార్తీక్ వ్యవహారించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పెంటయ్య, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, వేణు, కవిత, జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లింగం, రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 765డి ప్రమాదాలను నివారించడానికి స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐ

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 27( తెలంగాణ దినపత్రిక )జాతీయ రహదారి 765డి పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ ఆదేశానుసారం నర్సాపూర్ సిఐ శ్రీ.ఎ. జాన్ రెడ్డి మరియు కౌడిపల్లి ఎస్సై ఎ.రంజిత్ రెడ్డి జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి ఫిక్సబుల్ బోలార్డ్ మరియు స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐ లను ఏర్పాటు చేయడం జరిగినది.

# ఏసీబీ వలలో భైంసా ఎక్సైజ్ అధికారులు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎక్సైజ్ మహిళా ఎస్సై కానిస్టేబుల్ లు
- దొరికే వరకు మాత్రమే దొంగ- దొరకకపోతేనే అత్యంత నిజాయితీపరులు..!?
- పక్క ప్రణాళికతో పట్టుకున్న ఏసీబీ అధికారులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి- తెలంగాణ పత్రిక-(భైంసా)-ఫిబ్రవరి -25 :- నిర్మల్ జిల్లాలో గత ఆరు నెలల నుండి ఏసిబి అధికారులకు లంచగొండి అవతారులు (అధికారులు) ఏదో ఒక రకంగా లంచం తీసుకుంటూ పట్టుబడుతుండడం సర్వసాధారణంగా మారిపోయిందని మరోసారి రుజువైంది. సర్వసాధారణంగా లంచం తీసుకుంటూ పట్టుబడే కార్యాలయాలు దాదాపు పోలీసు వ్యవస్థలో తక్కువగానే కనిపిస్తాయి. ఎందుకంటే నిత్యం వారే ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను స్వీకరిస్తూ ప్రజలకు కలిగే అసౌకర్యాలను లేదా మరే ఇతర సమస్యలైన గుర్తించి వాటిని పరిష్కరించడంలో తలమునకులవుతుంటారు. అలా సర్వసాధారణంగా చాలా తక్కువ మొత్తంలో పోలీసులు లంచం తీసుకుంటూ పట్టు పడడం చూస్తూ ఉంటాం. అలా భైంసా ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయ అధికారులు మాత్రం భిన్నంగా వ్యవహరించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఇకపోతే లంచాలు తీసుకునే వారిలో ముఖ్యంగా నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం గతంలో ఒకరు పట్టుబడగా, మళ్లీ అదే నెలలో మరో అధికారి మరోచోట పట్టుపడ్డారు. తల ఒకరి తర్వాత ఒకరు ఏకంగా కలెక్టర్ కార్యాలయంలోనే అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వ్యవహారంలో జిల్లా యంత్రాంగం అంతా ఒకసారిగా ఉలిక్కిపడిందని చెప్పవచ్చు. అలా ఎన్నిసార్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులను పట్టుకుంటున్నప్పటికీ ఎవరిలోనూ ఎలాంటి మార్పు కనిపించడం లేదు అనడానికి నిలువెత్తు నిదర్శనంగా మంగళవారం రాత్రి జరిగిన ఏసీబీ సోదాలలో పట్టుబడ్డ భైంసా ఎక్సైజ్ పోలీసుల వ్యవహార శైలి ఇందుకు నిదర్శనంగా ఉందని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళితే.. భైంసా సర్కిల్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి కార్యాలయంలో మంగళవారం రాత్రి ఎస్ఐ నిర్మల ఆమెతోపాటు మహిళా కానిస్టేబుల్ ఒకరి వద్ద నుండి 10000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడడం చర్చనీయాంశంగా






మారింది. ఆ సమయంలోను అధికారులు పక్క ప్రణాళికతోనే వారిని రెడ్డి హండ్రెడ్ గా పట్టుకున్నట్లు సమాచారం ఉంది. ఎక్సైజ్ పోలీసులు మత్తుపదార్థాలను అక్రమంగా నిలువ ఉంచే మద్యాన్ని ఎప్పటికప్పుడు సోదాలు నిర్వహిస్తూ పట్టుకుని గ్రామాలలో మద్యం, మరోవైపు అనుమతులు లేని కల్తీ కల్లు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి భైంసా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్లో దాదాపు వందల కొలది బెల్ట్ షాపులు నడుస్తు న్నాయి. వాటికి పేరు మోసిన బడా లీడర్లు, బెల్ట్ షాపులు నడిపే యజమానులు సైతం ఎంతో కొంత ముట్ట చెబుతుంటారు. అలా వారికి అక్రమంగా అమ్ముకునేందుకు వీరే సహకరిస్తున్నట్లు చాలా సందర్భాల్లో వార్త కథనాలు సైతం ప్రచురితమయ్యాయి. అన్నది అన్నట్లుగానే లైసెన్స్ ఉండి "తెల్ల కల్లు" బట్టిని నడిపిస్తున్నటువంటి భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన సుభాష్ గౌడ్ తన కల్లు వ్యాపారం విషయంలో మరొకరు అడ్డంకిగా ప్యాకెట్ల ద్వారా అక్రమంగా విక్రయిస్తూ తన వ్యాపారానికి అడ్డొస్తున్నారని విషయంలో ఎస్సై నిర్మల కి ఫిర్యాదు చేయడంతో పదివేల రూపాయలను డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీంతో ప్రతిసారి ప్రతినెల ఏదో ఒక రకంగా తమ వ్యాపారానికి వేరే వారు అడ్డు వస్తున్నారని ఫిర్యాదు చేస్తే కాపా డాల్సిన ఎక్సైజ్ అధికారులే లంచాలు అడిగితే ఎలా అని ఆ వ్యక్తి అవి నీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు.

దీంతో మంగళవారం పదివేల రూపాయలను ఎస్సై నిర్మల లంచం డబ్బులను కానిస్టేబుల్ సుజాత ద్వారా తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకుందామని ఏసీబీ డిఎస్పి రమణమూర్తి విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్ లు తెలిపారు. లంచం తీసుకున్న వెంటనే ఏసీబీ అధికారులు అక్కడే ఉండి రెడీ హ్యాండ్ గా పట్టుకున్న తర్వాతే ఇస్తున్నటువంటి వ్యక్తి తీసుకుంటున్న మహిళా కానిస్టేబుళ్లను విచారిస్తే నిజమే అని తేలడంతో వారిని అదుపులోకి తీసుకున్న అధికారులు తెలిపారు. ఈ సోదాల్లో కిరణ్ సాయన్న లు పాల్గొన్నారు.



# నిర్మల్ కోర్టు సంచలన తీర్పు

## కలెక్టరేట్ ఆర్డిఓ కార్యాలయాలు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 25:- నిర్మల్ జిల్లా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నిర్మల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి. 1999లో గడ్డెన్న వాగు ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు సేకరించిన భూమికి పరిహారం చెల్లించాల్సి ఉంది. కలెక్టర్ రూ. 6.79 కోట్లు, ఆర్డీవో కార్యాలయం రూ. 1.45 కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ నష్టపరిహారం చెల్లించాలని పలుమార్లు కోర్టు ఆదేశించినా కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేశారు. ఈ నేపథ్యంలోనే బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈ కేసును విచారించిన న్యాయస్థానం తమ ఆదేశాలను పాటించని నేపథ్యంలో కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయం స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. దాంతో కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాలకు నోటీసులు అంటించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా జరగనిద్దాం

## సీఐ చరమంద రాజు



హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి,ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ను గురువారం ప్రశాంతంగా జరగాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లను మంగళవారం పరిశీలించి మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల సెంటర్ నందు 185 మంది, గరిడేపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ స్కూల్ సెంటర్ నందు 94 మంది, నేరేడుచర్ల జడ్పీ హైస్కూల్ నందు 95 మంది, పాలకవీడు జడ్పీ హైస్కూల్ నందు 22 మంది మరియు మట్టంపల్లి ఎం ఆర్ సి బిల్డింగ్ మీటింగ్ హాల్ నందు 34 మంది ఓటర్లు (మొత్తం 430 మంది) తమ ఓటు హక్కును కలిగి ఉన్నారనీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక్కో పోలింగ్ సెంటర్ నందు 6 గురు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# బెల్టా షాప్ పైటాస్క్ఫోర్స్ దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25 నిజామాబాద్ నగరశివారులోని సారంగపూర్ శివారులో బెల్ట్ షాప్ పై దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ అంజయ్య పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 18,590 మద్యం నిల్వలు సీజ్ చేశామన్నారు. అనంతరం నిర్వాహకుడు ప్రణయ్ గౌడ్ అదుపులోకి తీసుకుని 6వ టౌన్ తరలించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# సత్యమ్మ కన్నుమూత బాధాకరం.. మాజీ ఎమ్మెల్యే శంకర్ క్ నాయక్.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 25: మండల కేంద్రం ఇనుగుర్తి టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న గౌడ్ మాతృమూర్తి సత్యమ్మ ఇటీవల కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంగళవారం స్వర్గీయ సత్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కన్నుమూత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం సత్యమ్మ కుమారులైన నాగన్న తో పాటు రిపోర్టర్ గండు రమేష్,లక్ష్మణ్ లను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య వచనాలు చెప్పారు. అంతకు మునుపు లాలు తండా మాజీ ఉపసర్పంచ్ గుగులోతు నరేందర్ తండ్రి తావుర్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట మాజీ సర్పంచి దార్లరాంమూర్తి,హరిచంద్ ,రామన్న,చంద్రయ్య,రమేష్ పాల్గొన్నారు.



# బిజెపి టిఆర్ఎస్ కుట్రలు బయటపెట్టిన రేవంత్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి:-25 వాస్తవాలు ప్రజలకు తెలిసాయని భయపడుతున్న ధన్పాల్, రాకేష్ రెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజు నిజామాబాద్ కు వచ్చి పట్టబద్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి బిఆర్ఎస్ బిజెపి కలిసి చేస్తున్న కుట్రలను వివరించడంతో అబద్ధపు ప్రచారాలు చేస్తూ తామే గెలుస్తామని భ్రమలో ఉన్న బిజెపి నాయకులు ఒక్కసారిగా కంగుతిన్నారని , రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో బీసీ కులగణన గాని, ఎస్సీ వర్గీకరణ గాని, రైతులకు రుణమాఫీ గానీ ,రైతు బోనస్ గాని ,రేషన్ కార్డుల పంపిణీ గానీ, ఇందిరమ్మ ఇండ్ల విషయం గానీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,గృహ జ్యోతి వంటి పథకలు అమలు చేశామని,యువకులకు స్కిల్ యూనివర్సిటీ తీసుకు వచ్చామని వివరిస్తూనే ఇవన్నీ చేస్తేనే పట్టబద్రులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయండి అని ధైర్యంగా చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డి గ మాటలకు కంగుతిన్న ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి ఏం మాట్లాడాలో అర్థంకాని స్థితిలో రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడు అని అంటున్నారని, కానీ ఒక్కసారి వాళ్లు ఆలోచించాలని రేవంత్ రెడ్డి ధైర్యంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడుగుతున్నాడు కానీ బిజెపి నాయకుల లాగా పది సంవత్సరాలుగా ప్రజలకు ఒక పథకాన్ని



కూడా అందించకుండా కేవలం మోడీ ముఖాన్ని చూసి ఓట్లు వేయమని అడగడం బిజెపి సిగ్గు మాలినతనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి పట్టభద్రులకు సమన్వయం చేసే విధంగా ఉండాలి అంటే నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలవాలని నరేందర్ రెడ్డి ఒకవేళ గెలవలేక పోతే అది ప్రభుత్వానికి పట్టభద్రులకు సమన్వయం లోపించే విధంగా ఉంటుంది అని రేవంత్ రెడ్డి మాట్లాడితే దానిని అర్థం చేసుకొని బిజెపి నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులైన యువకులు అమ్మాయిలు ప్రభుత్వానికి పట్టభద్రులకు అనుసంధానం చేసే విధంగా నరేందర్ రెడ్డి కి బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డి ని గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్ బిన్ హందాన్ ,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, బింగి మధుసూదన్, సాయికిరణ్, శివ, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హనుమాన్ నగర్ రెడ్డి వాడ కేజీ టు బిజీ వరకు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఇంచార్జ్ మద్దల రాజిరెడ్డి గాధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యల గెలుపు కొరకు విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ మద్దుల రాజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు కృష్ణకాంత్ యాదవ్ మహేష్ యాదవ్ సీనియర్ నాయకులు ఎర్ర భాస్కర్ సర్వోత్తమ్ జంగి రమేష్ లక్కిరెడ్డి రాజిరెడ్డి దండవేని నర్సింలు దండివేని హరీష్ మండ్ల రవి తదితరులు పాల్గొన్నారు

# నరేందర్ రెడ్డిని గెలిపించాలి



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:25( తెలంగాణ దినపత్రిక )మెదక్: నర్సాపూర్ పట్టణంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూరిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరఫున ఇంటింటికి తిరిగి నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రిజ్వాన్, రాధాకృష్ణ గౌడ్, అజ్మత్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

25 ఫిబ్రవరి భద్రాద్రికొత్తగూడెం క్రైమ్ ప్రతినిధి కురిమెళ్ళ శంకర్ ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు



మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదే రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ. రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు, పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్స్ అధికారుల సమన్వయంతో అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ గరిమ ఆగర్వాల్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ఇతర గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ ను అందజేసేందుకు అందరి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ ఆగర్వాల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాటశాల మరియు వివిధ రకాల గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వచ్చే అకాడమిక్ సంవత్సరం లో స్కూల్ యూనిఫాం అందజేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుండి క్లాత్ డిస్ట్రిబ్యూషన్ జరిగిన తర్వాత క్లాత్ కటింగ్ మరియు స్వయం సహాయక సంఘాల వారిచే యూనిఫామ్ కుట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం విద్యార్థుల కొలతలను తీసుకొని నోట్ చేసుకోవాల్సిందిగా అధికారులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో డిఆర్డిఓ అధికారులు చూసుకోవాలని వివిధ గురుకులాల్లో మెప్మా, సెట్విన్ అధికారులు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులు చూసుకోవాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాల యూనిఫామ్ స్టిచ్చింగ్ పిల్లలకు సెట్ అయ్యే విధంగా చూడాలని వారి ఇష్టానుసారం కూడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ అధికారులకు తెలిపారు.సమవేశంలో డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సెట్విన్ అమీనా బేగం, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, డి డబ్ల్యు ఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు ఆయా గురుకులాల ఆర్సిఓ లు తదితరులు హాజరయ్యారు.



# బీజేపీ నాయకులను కొనలేరు

## - బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థుల గెలుపును ఎవరు ఆపలేరు
## - మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక): ఇతర పార్టీల్లో నాయకులను కొనుక్కున్న ట్టు... బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్ లో ఓటర్లతో బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డితో కలిసి ఎంపీ రఘునందన్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలోకి అధికారం వంచన చేరారు తప్ప ఓట్లేసిన ఓటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. గతంలో రోశయ్య ధాటిని తట్టుకోలేక ఎన్టీఆర్ పెద్దల సభ అయిన శాసనమండలిని రద్దు చేయాలని కేంద్రాన్ని కోరారని... అలాంటి పెద్దల సభకు ప్రజల తరపున ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలని కోరారు. బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరు ఆపలేరని, పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటు తోనే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్ నియోజకవర్గాలలో కంటే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బిజెపి అభ్యర్థులు ఎక్కువ ఓట్లు సాధిస్తారని తెలిపారు. 27 ఏండ్ల తరవాత డిల్లి పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందనీ.., తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలిపారు. ముస్లింలను బీసీలలో కలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55 శాతం జనాభా కలిగిన బీసీలకు వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏనాడూ బీసీని సీఎం చేయ లేదన్నారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీ కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ గెలుస్తుందని సోమవారం జరిగిన బహిరంగ సభ చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. తన గెలుపు కోసం మూడు రోజులు కష్టపడితే నేను ఆరు ఏండ్లు ప్రజల కోసం కష్ట పడతానన్నారు. గెలిస్తే ఎంఎల్ వేతనం నుండి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# బైండోవర్ ఉల్లంఘన - యాభై వేల రూపాయల జరిమానా విధింపు




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లికు చెందిన, బైరబోయిన రాములు అనే వ్యక్తికి, ఇంచార్జ్ తహసిల్దార్ బి. పద్మావతి యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో, భైరబోయిన రాములు యాభై వేల రూపాయలు చెల్లించాడు. వివరాలలోకి వెళితే, కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి కి చెందిన, బైరబోయిన రాములు అనే వ్యక్తి గతంలో నాటుసారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో, అతనిని కొత్తగూడ తహసిల్దార్ ఎ. రమాదేవి ముందు తేదీ 25-01-2025 న బైండోవర్ చేశారు. అయితే సదరు బైరబోయిన రాములు మళ్లీ 10-02-2025 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడంతో, బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు భైరబోయిన రాములు ను, కొత్తగూడ ఇంచార్జ్ తహసిల్దార్ బి. పద్మావతి ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా, వారు అతనికి యాభై వేల రూపాయల జరిమానా విధించడంతో, బైరబోయిన రాములు యాభై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించారని, గూడూరు ఎక్సైజ్ సీఐ, ఎన్. బిక్షపతి తెలిపారు. ఇందు మూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు, నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడిసరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొన్న, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా, అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సై, ఎస్. రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిషోర్, సాయి రామ్, జటోత్ కిషోర్ లు పాల్గొన్నారు.

# బంగారు వెండి పథకాలు సాధించిన కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కొడిమ్యాల ఫిబ్రవరి 25. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన జాతీయ పోటీల్లో ఆదర్శ పాఠశాల ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, కలరింగ్, కార్టూన్, గ్రీటింగ్ కార్డ్ తయారీ, కెరికేచర్ తదితర పోటీలలో నాలుగు బంగారు,పది వెండి,మూడు కంచు పతకాలతో పాటు పలు ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎ.రాజేశం ఐ.సత్యానందం,వై.అలేఖ్య కూడ జాతీయ కలరింగ్ పోటీలో ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను,ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ బి లావణ్య అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పథకాలు గెలుచుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో గెలుపొంది ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య తో పాటు గైడ్ టీచర్ జి.వి. రమణ, ఉపాధ్యాయులు ప్రణిత, విజయ్ కుమార్, మల్లేశం,శ్రీధర్, పద్మప్రియ,రోహిణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం

## - పజా సంక్షేమ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం - ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తుంది - టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(తెలంగాణ పత్రిక): ప్రజా సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి పథకాలు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు ఉంటాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే నిరుద్యోగులకు అరవై వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. పట్టభద్రులందరు పాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. మీడియా సమావేశంలో ఆయనతో పాటు ట పిసిసి కార్యదర్శులు నాయిని యాదగిరి, గోపాల్ రావు పంతులు, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి,గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మోహన్నగారి రాజిరెడ్డి,ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, కాళ్ళకల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి,సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి,జగదేపూర్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగారు రెడ్డి,ఉప్పల ప్రవీణ్ గుప్తా,గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మన్నెకృపానందం,గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని తిరుపతి, మామిడి కృష్ణ,చీర్ల భాస్కర్,బయన్నగారి రాజు,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్,ములుగు మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,రవి, నరసింహులు,ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు మహిపాల్,బాబు,ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

## - శ్రీనివాస్ మృతితో రోడ్డున పడ్డ కుటుంబం. - ఆర్థిక సహాయం, చందాల తో అంత్యక్రియలు





దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామెల్ల శ్రీనివాస్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పేదరికం ఒకవైపు, అనారోగ్య సమస్యల, తోనే కుటుంబ బాధ్యతలు అన్ని నెట్టుకుంటూ వస్తున్నాడు. ఆరోగ్యం క్షీణించగానే ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలి. మళ్లీ ఆరోగ్యం కొద్దిగా మెరుగుఅయ్యాక ఫీల్డ్ అసిస్టెంట్ విధులకు హాజరు కావాలి. అలా జీవనం సాగిస్తున్నాడు. పేద కుటుంబం కావడంతో ఆ మహమ్మారి క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేకపోయాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో సోమవారం సాయంత్రం శ్రీనివాస్ మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించడా నికి డబ్బులు లేని పరిస్థితి గ్రామస్తులు, చందాలు వసూలు చేసి అంతక్రియలు మంగళవారం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో శ్రీనివాస్ మృతి చెందాడని ఎంపీడీవో బాలయ్య, సిబ్బందితో కలిసి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగళ్ళ రవి, మండల కమిటీతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 8 వేలు ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు భరోసా నిచ్చారు. గత ఏడాది క్రితమే శ్రీనివాస్ సోదరుడు మృతి చెందాడు. ఇద్దరు అన్నదమ్ములు ఏడాది కాలంలోనే మృతి చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. శ్రీనివాస్ తండ్రి కూడా గతంలోనే మృతి చెందాడు. వీరి కుటుంబంలోనే మగదిక్కు లేకుండాపోయింది. శ్రీనివాస్ కు భార్య సుజాత కూతురు శ్రీవల్లిక, కుమారుడు నిశాంత్ ఉన్నారు. పిల్లల భవిష్యత్తు అంధకారమైందని గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఈ కుటుంబానికి ఏవరైనా సహాయం చేయాలనుకునే దాతలు 8019767411ఈ నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే, కాని స్వయంగా నైనా సహాయం చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో రాములు, టిఏ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు, రాజు, గజ్వేల్ రామచంద్రం, పుర నర్సింలు, ప్రశాంత్, శ్రీనివాస్, మన్నే గణేష్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, ఉదపాధ్యాయులకు భరోసా లేదు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-25 నిజామాబాద్ ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా కంఠేశ్వర్ లోని మార్కండేయ పద్మశాలి సంఘం భావనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణపాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలనలో కూడా తెలంగాణ ప్రజలకు అదే అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు వారి సమస్యలకు భరోసా లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులను నిండా ముంచిన కెసిఆర్ కి ఏ గతి పట్టిందో రేవంత్ కు అదేగతి పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 4వేలు, విద్య భరోసా గ్యారంటీ, ఆడబిడ్డలకు ఉచిత ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ 6 వేల కోట్ల పైగా ఉన్న బకాయిలు విడుదల చేసేవరకు బిజెపి పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచిపెట్టాదు అని హెచ్చరించారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, మేధావులు అలోచించి ఓటేయ్యాలన్నారు మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి మోసపోయి గోస పడొద్దు అని విజ్ఞప్తి చేసారు. లి నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మేడలు వంచి అమలుచేపించాలంటే మండలిలో ప్రశ్నించే గొంతుకలైన బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్య కి,అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ఆనంద్ రావు , బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

## -వనపర్తి జిల్లా ఎస్ఎఫ్ఐ రెండవ మహాసభలు - పభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీ కాంత్

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ వనపర్తి జిల్లా 2వ మహాసభలు కా: రాఘవ,మల్లేష్ అధ్యక్ష్యవర్గం గా జరిగాయి. ఈ మహాసభలను రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ ప్రారంభించి మాట్లాడారు. అంతక ముందు స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల ఎస్ఎఫ్ఐ పథకాన్ని జిల్లా అధ్యక్షులు రాఘవ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కార్యదర్శి డి.కిరణ్ నివాళులర్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి అమలు చేయాలని డిమాండ్. ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్, వసతిగృహాలు సమస్యలు, పెంచిన మెనూ అమలు, అద్దెభవనాలు నడుస్తున్న వసతిగృహాలకు సోంత భవనాలు, విద్యాభరోసా తదితర హామీలను అమలు చేయాలి. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది నిర్మాణ కార్యకలపాల నివేదిక ప్రవేశ పెట్టారు. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ పాల్గొని సంవార్ధక సందేశాన్ని ఇచ్చారు. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, రమేష్ ,మోహన్, రామకృష్ణ, ఆంజనేయులు, రాజవర్ధన్, ప్రవీణ్, నవీన్, నీలోత్పల్ తదితరులు పాల్గొన్నారు




# స్వచ్ఛ ఆటో లకి చెత్తను ఇవ్వండి పరిశుభ్రతను కాపాడండి, ఉప్పల్ జిహెచ్ఎంసి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక ) జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ 2 పరిధిలో గత కొన్ని రోజులుగా ప్రతి డివిజన్ 7బి8బి9బి10 యందు సర్వే చేసిన యెడల..కొన్ని చోట్ల బస్తీ/ కాలనీ/ పాదచారులు ఎక్కడ పడితే / అక్కడ చెత్తను వేస్తూ బాధ్యతా రహితంగా వున్నందున ఒక శుభ్రత లేని వాతావరణాన్ని సృష్టిస్తూ అనేక మంది ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా అనారోగ్య స్థితులకు..లోనీచేయటం బాధాకరం. ప్రజల కోసం జిహెచ్ఎంసి వారు..స్వచ్ ఆటోస్ నీ ప్రతి బస్తీ/కాలనీ/ అపార్ట్మెంట్స్ వున్న ప్రాంతంలో ఏర్పాటుచేసిన విషయం మరొక్కసారి ఉప్పల్ ప్రజానీకానికి తెలియ చేస్తున్నాం ఎవ్వరైనా వారి వారి చెత్తను స్వచ్ఛ్ ఆటోకి మాత్రమే తరలించాలని కోరుతూ ఒకవేళ జిహెచ్ఎంసి ఆర్డర్స్ ఎవ్వరైనా అతికమించినచో వారికి %=ం%.1000/- చొప్పున జరిమానా విధించ బడుతుంది అని..ఉప్పల్ ప్రజానీకానికి తెలియ చేస్తున్నాము. మన శుభ్రమైన ఆలోచన.. మనంటిని శుభ్రంగా ఉంచుతుంది. మన ఇంటిముందు మనపరిసరాల శుభ్రత...మన కాలనీ/బస్తీ లలో...శుభ్రంగా ఉంచుతుంది. మన కాలనీ శుభ్రంగా వుంటే... మన డివిజన్ శుభ్రంగా వుంటుంది.



# జగద్గిరిగుట్టలో హైడ్రా దూకుడు.. ముమ్మరంగా ఆక్రమణల తొలగింపు



హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలను గుర్తించి, తొలగించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైడ్రా మరోసారి తన దూకుడును ప్రదర్శించింది. హైడ్రా ప్రధానంగా చెరువులు, నదులు, ప్రభుత్వ భూములు, ఫుట్పాత్లు, రహదారులపై ఏర్పడ్డ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. నగరంలో ప్రణాళికా ప్రకారంగా అభివృద్ధి జరగాలని, అక్రమ ఆక్రమణలతో చెరువులు, బఫర్ జోన్ ప్రాంతాలు నాశనం కాకుండా ఉండాలని ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. గత కొంత కాలంగా హైడ్రా ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతూ, పలు ప్రాంతాల్లో కూల్చివేతలను చేపడుతోంది. ¯నిర్మించిన భవనాలను జేసీబీలతో నేలమట్టం చేశారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు ఆల్విన్ కాలనీ భూదేవి హిల్స్ పరికి చెరువు సమీపంలో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్లను, వాణిజ్య భవనాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. గత కొంతకాలంగా చెరువు పరిసరాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, గతంలో కట్టిన కొన్ని నిర్మాణాలు .

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 25)జహీరాబాద్ పట్టణంలోని పి వి ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన సి డి సి మాజీ చెర్మెన్ కీ శే మొల్లయ్య మనవడు రాజన్ కుమారుని వివాహా వేడుకల్లో టీజిఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో యం ఆనంద్ ఈశ్వరప్ప సామెల్ చెంగల్ జైపాల్ బబ్బు దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ వితరణ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్షలకు హాజరయ్యే (123) విద్యార్థిని, విద్యార్థులకు వాటికి సంబంధించిన ప్యాడ్స్, స్కేల్స్, పెన్నులు, పెన్సిన్లు, రబ్బర్లు పంపిణీ చేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్, నూనావత్ రమేష్ నాయక్. వారితోపాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, లెక్చరర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్ రావుపేట గ్రామంలో శివపార్వతుల కళ్యాణం



కొడిమ్యాల ఫిబ్రవరి 25. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం హిమ్మత్ రావుపేట గ్రామంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు పట్టణ వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అర్చకులు కిష్టయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు భక్తులు శివపార్వతులకు ఓడి బియ్యం సమర్పించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 25)జహీరాబాద్ సబ్ డివిజన్లో ఈనెల 27న జరగనున్న టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటుకు స్థానిక డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి మంగళవారం సబ్ డివిజన్ బలగాలతో సమావేశం నిర్వహించారు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో టౌన్ సీఐ శివలింగం రూరల్ సీఐ హన్మంతు 10మంది ఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్లు 60 మంది పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాపిటల్ మార్కెట్ పై అవగాహన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ డిఎల్ టెక్నాలజీ మార్కెట్ ఏకలవ్య సౌజన్యంతో మంగళవారం రోజు కామర్స్ మరియు సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్యాపిటల్ మార్కెట్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వెబినర్ ఆన్లైన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంపాదించడం ముఖ్యం కాదు సంపాదించిన దాన్ని భవిష్యత్తులో ఏ విధంగా వృద్ధి చేసుకోవాలి, పెట్టుబడులు అనేవి వ్యాపార సంస్థలోనే కాకుండా క్యాపిటల్ మార్కెట్లో ఉన్నటువంటి షేర్స్,డిబెంచర్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిలో కూడా కొద్దికొద్దిగా పెట్టుబడులు పెట్టి భవిష్యత్తులో మంచి లాభాలను సంపాదించవచ్చు అని వివరించారు మార్కెట్లో ఉన్నటువంటి వివిధ రకాల పెట్టుబడుల గురించి ఆయన వివరించారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ ,%×ూూజ% కోఆర్డినేటర్ ఆంజనేయులు టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ కామర్స్ విభాగం అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం, సైన్స్ విభాగం అధ్యాపకులు వాణి ,ఆది విష్ణు, బిక్షమయ్య ,సుచరణ్ మహేష్ ,శ్రీనివాస్ ,కృష్ణ ప్రసాద్ ,శైలజ ,దీపిక, భార్గవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టుటలో వర్గ పోరు

## జూనియర్ నాయకులకు పనులు అప్పగింత...

### సీనియర్ నాయకులకు పనులు ఇవ్వాలని యాదుల్ డిమాండ్



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25. పోతంగల్ మండలంలోని ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వాల్సింది ఉండగా నూతనంగా పార్టీలో వచ్చిన కార్యకర్తలకి ఇవ్వడం పై మండల మాజీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాదుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాజిరెడ్డి కాలనీలో 20 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణాలను కొత్తగా పార్టీలో చేరిన 3గురు కార్యకర్తలు పనులు చేపట్టుటకు అనుమతులు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేశారు. తాము పార్టీని నమ్ముకుని పార్టీ బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ పార్టీని మారకుండా ఒకే పార్టీలో ఉంటూ గ్రామాలలోని కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీలోనే కొనసాగుతున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదేశాల అనుసారం పార్టీకి పనిచేశామని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తులను మరిచి కార్యకర్తలకు పనులు చేపట్టడానికి అనుమతులు ఇచ్చి సిసి రోడ్డు నిర్మాణాలను చేపట్టడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పనులు మంజూరైన వాటిని సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేపట్టుటకు అనుమతులు ఇవ్వాలని బీసీ కాలనీకి చెందిన ఎస్.కె ఇబ్బు, మైముద్ కాళ్లగడ్డ, యాదుల్ బాజిరెడ్డి కాలనీ, గుండ్ల శివ డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సుజాతనగర్ పి ఎం శ్రీ పాఠశాల విద్యార్థులు విహారయాత్ర

(తెలంగాణ పత్రిక )సుజాతనగర్ మండలం ఫిబ్రవరి 25భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసుజాతనగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు వారి వెంట ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అలాగే స్కూల్ సిబ్బంది తదితరులు విద్యార్థుల వెంట ఉన్నారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే పూర్ణమ్మ మాట్లాడుతూవిద్యార్థులకు విహార యాత్రలు నిర్వహించడం వల్ల వారిలో నైపుణ్యాలు పెరుగుతాయని శాస్త్రసాంకేతిక రంగాలపై ఆసక్తి పెరుగుతుందిఅని అలాగే విభిన్నమైన సంస్కృతులు సంప్రదాయాలను పరిచయం చేయడం వల్ల వారికి ప్రత్యేకమైన అనుభవం లభిస్తుంది అన్నారు చారిత్రక ప్రదేశాలు ఉత్సాహభరితమైన నగరాలు విచిత్రమైన గ్రామాలను సందర్శించేటప్పుడు విభిన్న సంస్కృతులు సంప్రదాయాలు ఒక ప్రత్యేకమైన అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది పూర్ణమ్మ మాట్లాడుతూ విద్యార్థి దశలో గడిపిన మధుర క్షణాలు గుర్తుండిపోతాయని అందుకే ప్రతి కళాశాల విహార యాత్రలను విధిగా చేపట్టాలన్నారు విద్య



ఉపాధి చైతన్యాన్ని కలిగించడంతో పాటు ఉల్లాసాన్ని కూడా ఇవ్వాలన్నారు 350 మంది విద్యార్థినులను వరంగల్ జిల్లాలోని కొన్ని దేవాలయాలకు అలాగే కొన్ని చారిత్రాత్మక కట్టడాలను చూపించడానికి ప్రత్యేక బస్సుల్లో విహార యాత్రకు తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు సవాల్ కి సిద్ధమా?



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు నాణ్యమైన తాగునీరు, పంట పొలాలకు24 గంటల విద్యుత్ అందించిన ఘనత ఒక కెసిఆర్ కు మాత్రమే దక్కుతున్నదని, కొత్తగూడ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మబోయిన వేణు పేర్కొన్నారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కోమ్మన బోయిన వేణు మాట్లాడుతూ.. గత వారం రోజులుగా రైతులకు సరిపడా విద్యుత్ అందించడం లేదని, ఎంచగూడ గ్రామానికి చెందిన రైతులు సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేసారు. 19 గంటల పాటువిద్యుత్ ఇస్తున్నప్పటికి రైతులతో బిఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు రైతులతో ధర్నా చేయించామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం సిగ్గు చేటన్నారు. నిజంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తే పంట పొలాలు ఎందుకు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవమని నిరూపిస్తే కొత్తగూడ మండల కేంద్రంలో ముక్కు రాకటానికైనా సిద్ధమని? ఒకవేళ వారు నిరూపించలేకపోతే మా సవాల్ కి సిద్ధమా? అని సవాల్ విసిరారు. రైతులు ధర్నా చేసే వార్తలను విలేఖరులు సేకరిస్తే వారిని సైతం రాయవద్దని భయ భ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య అని అన్నారు. మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్, భూపతి తిరుపతి, మనుబోతుల లింగన్న, వాసం వెంకన్న, బానోతు యాక స్వామి, మాజీ సర్పంచ్ అజ్మీర రవి, బానోత్ కిషన్, అజ్మీర రాజన్న, పశువుల కట్టయ్య,లెంకలపల్లి శ్రీను, ఆవుల రమేష్, గజ్జి రాములు, మాలోతు రావుజి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత - మహిళా సాధికారత వారోత్సవాలు

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 25 ( తెలంగాణ పత్రిక) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు "ఆర్థిక అక్షరాస్యత – మహిళా సాధికారత" పై ఫిబ్రవరి 24 నుండి 28 వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురించబడిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఆర్థిక అక్షరాస్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమని ముఖ్యంగా మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో అవగాహన కలిగి ఉండడం ద్వారా త్వరితగతిన ఆర్థిక ప్రగతి సాధించవచ్చు అన్నారు. మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు మరియు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం తదితర అంశాలపై గృహిణులు, ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు, కళాశాల విద్యార్థినులకు అన్ని బ్యాంక్ శాఖలు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వయం ఉపాధి



పొందాలనుకునే మహిళలకు బ్యాంక్ అధికారులు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, ఐ డి ఓ సి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బహుళ జాతి కంపెనీల ఆర్గనైజర్ల తో ఆర్ డి ఓ సమావేశం..

### రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు.. ప్రతి రైతుకు నష్ట పరిహారం వచ్చేలా చూస్తాం...



వెంకటాపురం, ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కలెక్టర్ ఆదేశాల మేరకు ములుగు ఆర్.డి.ఓ మొక్క జొన్న పంటవేసి నష్ట పోయిన రైతుల జాబితా కొరకు మండల తహసీల్దార్ మరియు వ్యవసాయ అధికారితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.మొక్క జొన్న కంపెనీలు,ఆర్గనైజర్స్ వద్ద ఉన్న రైతులజాబీతాను అధికారులకు అందచేయ్యాలని కోరారు.ఈ జాబీతా అనుసరించి గ్రామాల రైతుల వారిగా( 8 )మంది ఏ.ఇ.ఓ ప్రతి గ్రామని సందర్శించి రైతు యొక్క వ్యక్తీ గతంగా స్థితిగతులని తెలుసుకోవాలని అన్నారు.దీని ఆధారంగా ఎవరైనా రైతులు కంపనీ మరియు ఆర్గనైజర్స్ ద్వారా విత్తనోత్పత్తి కి సంబంధించి నష్టం ఏర్పడితె,దానిని అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించలని ఆర్గనైజర్స్ ఆదేశించారు.భవిష్యత్ లో ఎటువంటి లిఖిత పూర్వక ఒప్పందాలు లేకుండా విత్తనోత్పత్తి కంపెనీలుగాని, వాటి ఆర్గనైజర్స్ గాని ఎటువంటి కార్యక్రమాలు చెయ్యకూడదని తెలిపారు.రైతులు కూడా విత్తనోత్పత్తి కి సంబంధించి ఒప్పందాలు వ్రాత పూర్వకంగా చేసుకోన్న తర్వాత బహుళ జాతి విత్తణాలు సాగుచేయాలని అన్నారు. ఎలాంటి ఒప్పందం లేకుండా కంపెనీలు అమాయకపు రైతులని ఆసరా చేసుకొని బహుళ జాతి విత్తనాలను సాగు చేయాలని చూస్తే వారిపై పి.డి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య డీఈవో సురేష్ కుమార్,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 25)జహీరాబాద్ నియోజకవర్గం లోని స్థానిక పివిఅర్ గార్డెన్స్ లో జరిగిన కోహీర్ మండల మాజి ఎంపీపీ కి శే మోల్లయ్య గారి మనువడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు సీనియర్ నాయకులు మ్యాతరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## బోయినపల్లి మండల పరిధిలో 163 144 సెక్షన్ అమలు




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 27 తారీకు గురువారం రోజున ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఉన్నందున బోయినిపల్లి మండల పరిధిలో 163సెక్షన్ (144 సెక్షన్) అమల్లోకి వచ్చింది కావున మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎలాంటి గొడవలు చేసుకోకూడదని మరియు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు తమ వెంట సెల్ ఫోన్ గాని మరియు అగ్గిపెట్టెలు గాని లైటర్స్ గాని ఇంకు పెన్నులు గాని ఇంకు బాటిల్స్ ,వాటర్ బాటిల్స్ తీసుకురావద్దని మరియు బోయినిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ చుట్టుపక్కల కూడా 163 సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎక్కువ గుమి కూడి ఉండరాదని బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపినారు.

## చీరాల రమేష్ తండ్రి అంజయ్య మృతి బాధాకరం



మంచాల ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):-మంచాల మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్ తండ్రి కీర్తిశేషులు చీరాల అంజయ్య మృతి బాధాకరమని టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,బంధుమిత్రులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ: భక్తుల కోసం ఉచిత టిఫిన్, భోజనాలు ప్రారంభం



వేములవాడ, ఫిబ్రవరి 24తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో భక్తుల కోసం ఉచిత టిఫిన్, భోజనం సౌకర్యాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. మహా శివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం గుడి చెరువు పార్కింగ్ స్థలంలో ఉచిత టిఫిన్, భోజనం సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. టిఫిన్, భోజనాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో కష్టంలో తోడుగా ఉంటాను ప్రజలందరికీ మనో ధైర్యంగా ఉండండి

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పాలోజీ శ్రీనివాస్ గత రాత్రి అనారోగ్యానికి గురికావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మంగళవారం వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

## సోమప్ప సోమేశ్వర దేవాలయంలో మహన్యాస లింగార్చన అభిషేకం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) పత్రిక ప్రతినిధి:–ఫిబ్రవరి 25:సోమప్ప సోమేశ్వర దేవాలయంలో మహన్యాస లింగార్చన అభిషేకము మరియు మంగళవారం శివరాత్రి జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ కోదాటి భాస్కర్ శర్మ మరియు సోమ సుందర్ రెడ్డి ఎంపీడీవో మరియు ఈవో మృత్యుంజయ శాస్త్రి వెంకట్ నారాయణ ఎస్ఐ రవీందర్ ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు గారు వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి గారు పెండెం సైదులు పగటిపరి సోములు మాలోతు బాలమణి నాగు కట్ట గణేష్ రెడ్డి కట్టా రామారావు సోమవారం గ్రామ ముఖ్య నాయకులు రహీం కృష్ణారావు అజయ్ గోపి చిత్తలూరు రామకృష్ణ నీల శీను గొల్ల శీను చందా సతీష్ తాళ్లూరు శీను తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలి- చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి25(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరే%శీ%దర్ రెడ్డి నీ బారి మెజారిటీతో గెలిపించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు సాంబయ్య తో కలిసి మంగళవారం రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన విధంగానే రాబోయే రోజులలో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు, అండగా సర్కారు ఉంటుందని అన్నారు. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ లతా నరేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ చెరుకు విజయ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జీడిపల్లి స్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–25 ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని గూపన్ పల్లి శ్రీచైతన్య పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్, గణేష్ మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు మెడిసిన్, ఐఐటీ ఫౌండేషన్, సివిల్స్ అంటూ రూ.లక్షల్లో ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, నాయకులు వినోద్, నాగేష్, నసీర్, సంతోష్, సునీల్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాదంలో నిజామాబాద్ నార్త్ తహశీల్దార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–25లినిజామాబాద్ నార్త్ తహశీల్దార్ ఎస్ .నాగార్జున వివాదంలో చిక్కుకున్నారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని దూషించారని ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. రేషన్కార్డులో పేరును తొలగించాలని నార్త్ తహశీల్దార్ కార్యాలయానికి బాధితుడు మంగళవారం వెళ్లాడు. అక్కడ తహశీల్దార్ నాగార్జున తనను సామాజిక వర్గం పేరుతో దూషించారని బాధితుడు వాపోయాడు. టోపీలు పెట్టుకుని తిరుగుతారని.. మంది పిల్లలను కంటారని.. రేషన్ బియ్యాన్ని బజారులో అమ్ముకుంటారని తనను దుర్భాషలాడారని పేర్కొన్నారు. దీనిపై ఎంఐఎం నాయకులు స్పందించి తహశీల్దార్ నాగార్జునను కార్యాలయంలో వివరణ కోరారు. సామాజిక వర్గం పేరుతో దూషించడం సరైంది కాదని వారు తహశీల్దార్తో మాట్లాడారు. స్పందించిన తహశీల్దార్ వారికి క్షమాపణలు చెప్పారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్గా మారింది.



## ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కలిసిన సహకార సంఘాలు

- పాత విధానాన్నే కొనసాగించాలని వినతి..- కాంట్రాక్టర్ విధానాన్ని తెస్తే ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంది..- సీనరేజ్ నిధులు స్థానిక సంస్థలకు కేటాయించాలి..






వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీ లో షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి, వాసం రజిని, సభక కుమారి, పద్మ, అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టి ఎస్ ని మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో కలిశారు.

పాత ఇసుక పాలసి ని కొనసాగించాలని కలెక్టర్ కి వారు వినతిపత్రం అందజేశారు. కొత్త విధానం లో కాంట్రాక్టర్ ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీ లు నిర్వీర్యం అవుతాయని నాయకులు తెలపడం జరిగింది. ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సీనరేజ్ నిధులను %ణవీఖీ% కి కేటాయించడం సరికాదన్నారు. మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాల లో అభివృద్ధి నిలిచిందన్నారు. సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీ లకు కేటాయించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతం లో గిరిజనేతరుల పట్టా భూముల్లో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని పేర్కొన్నారు. సొసైటి లకు జీత భాత్యాలు గా షేర్ క్యాపిటల్ ప్రతి కిబిక్ మీటర్ కి మూడు రూపాయలు చెల్లించాలని అన్నారు. కిబిక్ మీటర్ కి ఇస్తున్న 220 రూపాయలు సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 500 రూపాయల వరకు పెంచాలని కోరినారు. డంపింగ్ యార్డ్ కి యాభై వేలు చెల్లించాలన్నారు. కలెక్టర్ దివాకర టి ఎస్ స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతం లో ఇసుక విధానం లో ఎటువంటి మార్పులు ఉండక పోవచ్చు అన్నారు. గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని సొసైటీ సభ్యులకు వివరించారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు. గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగదు అన్నారు. డీసీఎస్ఓ సర్దార్ సింగ్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వానికి వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన రెండు వందలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు..

## మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని నర్సాపూర్ నియోజకవర్గంలో కార్యక్రమం



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:25( తెలంగాణ దినపత్రిక )మెదక్ –నిజామాబాద్– కరీంనగర్–ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్ధతుగా నేడు మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మెదక్ నియోజకవర్గం లో ఏఐసీసీ కార్యదర్శి శ్రీ. విష్ణుమూర్తి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ. మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ , ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జ్ఞానేశ్వర్ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ అభ్యర్థి శ్రీ. నీలం మధుగారు, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి తదితర నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించి (కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్) పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు

## హైదరాబాద్ టూరిజం ప్లాజా లో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 25) మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యులకు కాళ్లు కడిగిన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కులాల అసమానతల వల్లే ఆందోళనలు జరిగాయని అన్నారు హక్కుల సాధన కోసం పోరాటం జరిగిందని గుర్తు చేశారు పోరాటంలో అమరులైన వారిని స్మరించుకుంటూ నివాళు లర్పించారు జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన వారిని మాదిగలు జీవితాంతం గుర్తుంచుకుంటారని తెలిపారు అమరుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంట వ్యవధిలోనే గౌరవ ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో ప్రకటన చేశారని మాదిగల పట్ల ఆయనకున్న నిబద్ధత పేదల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా ఎమ్మెల్యేలు కాల




యాదయ్య వేముల వీరేశం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కన్నెత్తి చూడని కమిషనర్ -పిల్లలమర్రి శివరాత్రి వేడుకల ఏర్పాట్లలో విఫలం

### గ్రామ రహదారుల వెంట ప్రమాదకరంగా గుంటలు -పట్టించుకోని కమిషనర్





సూర్యాపేట : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో కాకతీయుల కాలం నాటి పురాతన చారిత్రక శివాలయాలలో ఈరోజు (25) నుండి మార్చి 1 వరకు వేడుకలు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాతో పాటు సమీప జిల్లాల భక్తులు వేలాది గా తరలిరానున్నారు. నానాటికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో గ్రామపంచాయతీగా ఉన్న క్రమంలో మండల పరిషత్ అధికారి తో పాటు మండల స్థాయి అధికారులు వేడుకల్లో హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టేవారు. మున్సిపాలిటీలో విలీనం జరిగిన తర్వాత మున్సిపల్ కమిషనర్ కొన్ని రోజులు ముందు నుండే ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి చూసుకునేవారు. అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ సైతం ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సూచనలు చేసి ఉత్సవాల విజయవంతంలో భాగస్వామ్యం అయ్యారు. ఉత్సవాలు జరుగుతున్న క్రమంలో పారిశుధ్యం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి వసతి తో పాటు పలు ఏర్పాట్లు చేయాల్సిన మున్సిపల్ కమిషనర్ పిల్లలమర్రి గ్రామవైపు కన్నెత్తి కూడా చూడలేదు. తూతు మంత్రంగా పాక్షిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి నాలుగు టెంట్లు వేసి చేతులు దులుపుకున్నారు. ఉన్న క్రమంలో మండల పరిషత్ అధికారి తో పాటు మండల స్థాయి అధికారులు వేడుకల్లో హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టేవారు.

మున్సిపాలిటీలో విలీనం జరిగిన తర్వాత మున్సిపల్ కమిషనర్ కొన్ని రోజులు ముందు నుండే ఏర్పాట్లను జాతీయ రహదారి నుండి గ్రామానికి వచ్చే ప్రధాన దారిలో బట్టు ముత్తయ్య వ్యవసాయ క్షేత్రం సమీపంలో రోడ్డుకు ఆనుకొని ప్రమాదకరంగా గుంట ఏర్పడింది. జనగామ రోడ్డు నుండి పిల్లలమర్రి కి వచ్చే దారిలో సైతం రోడ్డు వెంట రెండు ప్రాంతాల్లో కల్వర్టు వాల్స్ కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఎన్నోసార్లు తీసుకొచ్చిన ఆ సమస్యను పరిష్కరించ లేదు. ఉత్సవాలు సమీపిస్తున్న క్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా సమస్యను పరిష్కరించాలని విన్నవించారు ఐనా కమిషనర్ పట్టించుకోలేదు శివరాత్రి సందర్భంగా గతంలో రెండు రోడ్ల వెంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అదనపు లైటింగ్ ఏర్పాటు చేసేవారు. కానీ ఈ ఉత్సవాల్లో నిత్యం వెలిగే విద్యుత్ దీపాలను వెలిగించే నాథుడు కరువయ్యాడు.

## బీఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల నాయకులు.



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 25,తెలంగాణ పత్రిక..రాజేంద్ర నగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ యాదవ్, మౌసిన్, ప్రవీణ్ గౌడ్, అశ్రాఫ్, కార్తీక్ గౌడ్, సాయి రామ్ గౌడ్, దేవేందర్ గౌడ్, సంజయ్ గౌడ్, జవత్ ఖాన్, తదితరులు భారీ ఎత్తున బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు, గుంటి చరణ్,మాణిక్ రెడ్డి,బాలు,కే.శ్రీనివాస్ ఆర్.శ్రీనివాస్ మరియు వివిధ బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, పాలమాకుల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం పలు గ్రామాలలో ప్రచారం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి మద్దుల రాజిరెడ్డి ప్రధానకార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మరియు ముస్తఫానగర్ గ్రామం మరియు నాగంపేట గ్రామం వివిధ గ్రామాలలో పట్టభద్రులను కలిసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గారికి మల్కా కొమురయ్య గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జి మద్దుల రాజిరెడ్డి సీనియర్ నాయకులు ఎర్ర భాస్కర్ ఎస్సీ మొచ్చ మండలాధ్యక్షుడు బండ దేవయ్య బాలరాజు దండవేని నరసింహులు జంగిటి రమేష్ రవీందర్ నాయక్ అనుముల రాజు మాండ్ల రవి దండవేని హరీష్ దేవేందర్ నాయక్ చిలుక అజయ్ తదితరులు పాల్గొన్నారు

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్



హయత్ నగర్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక):–రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ మంగళవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు,సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సి ఐ నాగరాజు గౌడ్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా భూక్య పద్మ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, దామరంచ గ్రామానికి చెందిన, భూక్య పద్మ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ కార్యకర్తగా, గ్రామ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్న నన్ను, ఏఐసీసీ ఆదివాసుల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన, ఏఐసీసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో, ఈ పదవి రావడానికి సహకరించిన మహబూబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, ఆదివాసి జిల్లా అధ్యక్షుడు బోడ రవి నాయక్, స్టేట్ కోఆర్డినేటర్ గూగులోతు వెంకట్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న,మహిళ కాంగ్రెస్ నాయకురాలు చెన్నూరి విజయలక్ష్మి, సేవాలాల్ రాష్ట్ర నాయకురాలు లాకావత్ పద్మ, నారదు సత్యం, మనోరమ, లక్ష్మి దేవి, మాధవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.







# నేడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు- ముస్తాబైన ఆలయాలు





హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మహాశివరాత్రి పండుగ మహోత్సవములు పురస్కరించుకొని ఆలయాలు ముస్తాబయ్యాయి దానిలో భాగంగానే మేళ్లచెరువు మండల కేంద్రంలో నెలకొని ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా ఏర్పాటు చేశారు. బుధవారం వార్షిక బ్రహ్మోత్సవములు వైదిక స్మర్త ఆగమ సాంప్రదాయముతో బ్రహ్మశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా బ్రహ్మోత్సవములు నిర్వహించబడునని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.

స్థల పురాణము చరిత్ర



మేళ్లచెరువు గ్రామము దివ్య క్షేత్రము ఈ క్షేత్రము ప్రాచీనమైనది ఇచ్చట వెలసిన శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు అపోలింగ స్వరూపుడు శిరస్సున గంగతో ఉద్భవించిన స్వామి శ్రీ స్వయంభు శంభులింగేశ్వరుడు తనకు తానుగా భూమి నుండి ఉద్భవించి భక్తులకు దర్శనమిచ్చిన స్వామి




ఈ లింగాకారము మహాలింగాకారముగా ఉన్నది శ్రీ స్వయంభు శంభు 12 సంవత్సరాలకు ఒక మారు ఒక అంగుళము మాత్రమే పెరుగును. ఈ దివ్య క్షేత్రమున ఆవిర్భావించిన శంభు లింగేశ్వరుడు కృత త్రేతా ద్వాపర యుగముల నాటి స్వామిగా దొరికిన శాసనము వలన



తెలియజేయబడినది. ఈ స్వామివారికి శ్రీ స్వయంభు స్వామినాథ స్వామి అని కూడా నామము కలిగి ఉన్నది. వాస్తవముగా లింగము చలువ రాయి స్తంభము చంద్రకాంతల కళాధరుడు శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు 12 సంవత్సరములకు ఒక మారు పెరుగుట చేత లింగము పై భాగమున పంచ చిహ్నాములు ఏర్పడినవి శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరుడు దివ్య లింగము అనుటలో ఎటువంటి సందేహము లేదు. మహిమాన్వితమైన ఈ శివలింగము అమరావతిపురం నందలి అమరేశ్వరుని పోలి ఉన్నది ఆగస్త్య మహర్షి వారిచే దర్శించబడి ఆవిర్భవించబడినది అని తెలియజేయుచున్నది. ఈ గ్రామమునకు పూర్వం గొల్ల కుంట అనే చిన్న పల్లె కలదు దానిలోని ప్రజలు గొల్లలు పశువుల కాపరులు కనుక పసులను మేపుకొంటు ఈ స్థలమునందు నివసించేడు వారు పశువులను కాపాడుకొనుటకు పశువుల కోట్టమును నిర్మాణం చేసిరి ఆ పరిసరములందు స్వామి ఆవిర్భవించిన సంగతి వారికి తెలియదు. వీరి పశువులలో ఒక గోవు ప్రతినిత్యము తన పొదుగుపాలతో అభిషేకము మొనర్చు చుండెను స్వామివారి మహత్యము తెలియకపోవడం




వలన గొల్లలు మొదట భయపడిరి గొల్ల పెద్ద అయినా గంగనబోయిన మంగన్న, బోయన్న వీరికి స్వామి కలలో సాక్షాత్కరించి నేను సదాశివుడను స్వయంగా ఇక్కడ వెలిసి ఉన్నాను. ఇట్టి మేళ్ళ చెరువు గ్రామం దక్షిణ కాశీ క్షేత్రముగా ప్రసిద్ధి చెందగలదు. నాకు దేవాలయం నిర్మించమని స్వామి వారిని ఆదేశించను సంతోషపడి తమ దేవునిగా ఆరాధించి వారి స్తోమతకు తగిన విధంగా దేవాలయం నిర్మించిరి. నాటినుండి స్వయంభూ శంభు లింగేశ్వరుడు భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై తమ అదృష్టములను తీర్చుతూ ప్రసిద్ధి పొందెను. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుని ఎడమ భాగమున ఇష్టకామేశ్వరి అమ్మవారికి దేవాలయమును నిర్మాణం గావించిరి 1930వ సంవత్సరమున శ్రీ బెల్లంకొండ సోములవారు మరియు బ్రహ్మశ్రీ సిరి గండ్ల సీతారామశాస్త్రి యాజకులచే అమ్మవారు ప్రతిష్టించబడినది. నాటినుండి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వరుడు భక్తుల అభీష్టములు నెరవేర్చుతూ ఆవిర్భావ మూర్తిగా వెలిసిల్లుతున్నాడు. మేళ్లచెరువు మహాశివరాత్రి పర్వదినమునందు తిరునాళ్ల జరుగును రుద్రాభిషేకములు లింగోద్భవ అభిషేక అర్చనలు సాంప్రదాయంగా శివ కళ్యాణ మహోత్సవం జరుగును. స్వామివారి ఆలయ నిర్మాణమునకు 1985, 86 సంవత్సరమున 3 లక్షల రూపాయలు మరియు రాజగోపురం నిర్మాణానికి 4 లక్షల రూపాయలు కీర్తిశేషులు గుండ్లపల్లి చంద్రమ్మ సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో నందీశ్వరుడు, కాలభైరవుడు, శిలా శాసనం, రాహువు, కేతువు, నాగేంద్ర స్వామి వారి పుట్ట, నవగ్రహాల మండపం, నాగేంద్ర స్వామి గుడి, దేవాలయ ప్రత్యేకతలు. ఇక మరో విషయం ఏమిటంటే అన్ని దానములలో కల్లా అన్నదానం గొప్పదని అందుకే కలియుగంలో అన్నదానానికి మించిన దానం లేదని ఋషులు, పురాణాలలో తెలిపి ఉన్నారు అందుకే మేళ్లచెరువు గ్రామంలో కొలువుదీరిన స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో విశ్రాంత ప్రధాన అర్చకులు కీ,శే, కొంకపాక వెంకటేశ్వరశర్మ ఎంతో దయార్ధ హృదయంతో తన సతీమణి కీ ,శే, కస్తూరి వారి జ్ఞాపకార్థంతో అన్ని హంగులతో శాశ్వత అన్నదాన భవన నిర్మించడం మరో ప్రత్యేకత ఈ దేవస్థాన మహోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఎద్దుల పందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇట్టి పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి మీరుగాంచిన ఎద్దులు పోటీలలో పాల్గొంటాయని అదేవిధంగా ప్రో కబడ్డీ మహిళా పురుషుల విభాగం పోటీలు , సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే పలు ప్రాంతాల నుండి దుకాణ నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేసుకున్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐదు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ పాలకవర్గం సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మట్టపల్లి మహా క్షేత్రమునకు అనుబంధముగా ఉన్న పార్వతీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఉదయం నుండి అభిషేకములు మరియు విశేష అర్చనలు నిర్వహించబడునని సాయంత్రం ఏడు గంటలకు దేవస్థాన అర్చకులచే శాస్త్రోత్తముగా పార్వతీ రామలింగేశ్వర స్వామి వారికి కళ్యాణం తలంబ్రాలు నంది వాహన సేవ అత్యంత వైభవముగా జరుగునని తదుపరి రాత్రి 11:30 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ వృద్ధాభిషేకములు మరియు లింగోద్భావ కాల అభిషేకములు జరుగునని ఇట్టి కార్యక్రమమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం స్థానిక శివాలయంలో క్యూలైన్లు పారిశుద్ధ్యం లైటింగ్స్ సేవర్స్ ప్రసాదములు మరియు ఇతర ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు చేశారు.




## శివరాత్రికి వైభవంగా ముస్తాబైన వేంపల్లి చిన్న గుడి ఆలయం





మల్లాపూర్ ఫిబ్రవరి 26 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర ద్వాదశి మాఘమాస ద్వాదశి మంగళవారం 25/2/ 2025 స్థా పితా దేవతార్చన, నిత్య హోమము, రుద్రహోమము, క్షీరాదివాస హోమము,ద్వాదశ కలశ స్థాపన, జలాధివాసం, జలాదివాస హోమం, ప్రాణప్రతిష్ట హోమము, నిత్య పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. దీంతోపాటు బుధవారం రోజున స్వస్థశ్రీ క్రోధినామ సంవత్సర మాఘమాస బుద్ధ త్రయోదశి బుధవారము 26/02/ 25 రోజున ఉదయం 7:15 నిమిషములకు నక్షత్ర యుక్త మీన లగ్న సుముహూర్తం న యంత్రామూర్తుల నూతన వృషభ సంభ ప్రతిష్ట, శివ పార్వతుల కళ్యాణము, సాయంత్రం పల్లకి సేవ రాత్రి 12 గంటలకు లింగోద్భావ కాలంలో పత్రి పూజ అదేవిధంగా గురువారం 27/ 2/25 రోజున ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్యక్రమము ఉంటుందని గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. దీనిలో ప్రధాన అర్చకులు శ్రీమాన్ చక్రపాణి మాధవాచార్యులు వీరి వెంట ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు యువజన సంఘాలు, యువకులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రాజకీయ కుల సంఘాల నేతలు

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ,ఈనేల 10 వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతు ఆరోగ్యం క్షీణించడంతో 16 వ తేదీ ఉదయం మృతి చెందింది. సోమవారం 24 వ తేదీన దినకర్మ మరియు సంతాప సభ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ లోని తమ స్వగృహంబున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల,వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహా మాదిగ,క్యాసారం శంకర్ రావు మాదిగ, ప్రేమావతి పెట్ గ్రామ జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్,కోరని వరప్రసాద్ అడ్వకెట్,రాజేంద్రనగర్ డివిజన్ భాజపా అధ్యక్షుడు జి. బాబురావు, రాజేంద్రనగర్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్లు భుజంగరెడ్డి, వెంకట్,బాలమురళి కృష్ణ,సుజీవన్ రెడ్డి,నర్సింహా, రవికుమార్,బుచ్చన్న,నతీష్,నర్సింహా,గణేష్,రాజేష్, వెంకటేష్,విజయ్,పలువురు అధికారులు, హాజరై ఆమే చిత్ర పటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యాన్ని ఇచ్చారు. గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోతురాజు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించిన,ఓం సాయి భజన మండలి బృందం వారు ఎల్లమయ్య, శ్యామ్ కుమార్, అధ్వర్యంలో ఆలపించిన గీతాలు అందరిని కంటతడి పెట్టించాయి.



## బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఘనత

# చేసిన పనులు పేర్లు మావి

### - ఏమి చేయలేని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజలందరికీ అర్థమవుతోంది మండలంలోని గ్రామాల లో ప్రజలకు పరిపాలన ఎలా ఉంటే బాగుంటుంది అన్నది అయోమయ స్థితిలో ఉన్నారు

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25 మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అందే సుభాష్ ఆధ్వర్యంలో పెట్టడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మణరావు గారు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారు స్థానిక కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు 9వ ప్యాకేజీ కెనాల్ లో పూజలు చేసి హంగు హార్భాటాలతో రైతులకు మేలు చేస్తామని మల్కాపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేస్తామని ఊరించి ఉసురుమనిపించారన్నారు మండలంలోని చాలా గ్రామా లలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉందని గత కేసిఆర్ గారి ప్రభుత్వంలో గౌరవ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి సహకారంతో నడి ఎండాకాలంలో ఎగువ మానేరుని నీటితో నింపి తద్వారా మానేరు నదిలో అనేక చెక్ డ్యాంలను నింపి భూగర్భ జలాలను పరిరక్షించడం జరిగిందని తెలిపారు..... బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అందే శు భాష్ గారు మాట్లాడుతూ మల్కాపేట రిజర్వాయర్ పూర్తి చేసి ట్రయల్ రన్ చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ గారికి చెందుతుందని కేవలం మా నాయకులు కేటీఆర్ గారి మీద ద్వేషంతో బద్నాం చేయాలనే దురుద్దేశంతో మల్కాపేట నుండి నీటిని విడుదల చేయకుండా పూటకో కారణం చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారన్నారు అలాగే ప్రస్తుత ప్రభుత్వంలో జిల్లాకు పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ గారు స్వయంగా కాలువను పరిశీలించిన తర్వాత కూడా నీటిని విడుదల చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు మండలంలోని అనేక గ్రామాల రైతులు స్వయంగా కలిసి విన్నవించిన కూడా నాన్చేదోరని ప్రదర్శిస్తున్నారని రైతుల పొలాలు ఎండిపోయిన తర్వాత నీటిని వదులుతారా అని ప్రశ్నించారు రైతుల పట్ల మొదటి నుండి ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని రైతు భరోసాను కూడా రైతులకు ఒక బిక్షం రూపంలో ఇస్తున్నారని పంటలు కోతకు వచ్చిన తర్వాత గాని రైతు భరోసా అందేటట్టు లేదన్నారు ఈ 14 నెలల ప్రభుత్వంలో 14 ఏళ్ల కిందటి పరిస్థితులు తలపిస్తున్నాయన్నారు ఎక్కడ రైతులను కదిలించిన కెసిఆర్ గారిని గుర్తు చేసుకుంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జబ్బార్ ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు తిరుపతి నాయక్ నాయకులు మందాటి రాము పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ: జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో రాజేశ్వర్

వేములవాడ ఫిబ్రవరి 25 తెలంగాణ దినపత్రికవేములవాడ రాజన్న ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను సోమవారం ఆర్డీవో రాజేశ్వర్ పరిశీలించారు. 25, 26, 27 తేదీల్లో జరిగే మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. దానికి సంబంధించి అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో సూచించారు. ఆలయ ఈవో వినోద్ కుమార్ అధికారులతో శివార్చన జరుగు ప్రదేశం, వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. భారీ పికెటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.



## దొంగతనం పై గంటల

# వ్యవధిలో చేదించిన పోలీసులు

**- తండ్రి ఆస్తికోసం పథకం ప్రకారం దొంగతనం- 70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం - అయిదుగురిపై కేసు నమోదు-పోలీసులను అభినందించిన సీపీ అభిషేక్ మహంతి**

హుజురాబాద్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ లోని దొంగ తనం చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే. ఈ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హెూటల్లో పనిచేసే అమీర్ సాయం కోరాడు. అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కు తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హెూటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హెూటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకున్నారు. తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు. వారు ఊహించినట్లే రాఘవరెడ్డి ఇంట్లో నుంచి వారి సతీమణి మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు




వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు వెంటనే ఆమెపై దాడి చేసి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవ రెడ్డి తో పాటు భార్య వినోద వారి కూతురు మానసలపై దాడి చేశారు. రాఘవరెడ్డి, వినోదలపై కత్తులతో దాడి చేసి వారి వద్ద ఉన్న 70 తులాల బంగారం తో పాటు లక్ష 50 వేల రూపాయల నగదు పట్టుకొని పారిపోయారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ రంగంలోకి దిగి పలుకోనాల్లో విచారణ జరిపారు. కరీంనగర్ నుంచి డాగ్ స్క్వాడ్ తో పాటు క్లూస్ టీం తో వివరాలు సేకరించారు. అనంతరం మూడు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై సబ్బని ప్రభావం!

**- 20వేల మందితో వెంకట్ జూమ్ మీటింగ్**

**- అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ**

హుజురాబాద్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ప్రభావం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలంగా పడే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. వెంకట్ 20వేల మంది పట్టభద్రులతో జూమ్ మీటింగ్లో పలు విషయాలపై దిశా నిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, జిల్లాల పరిధిలోని పట్టభద్రులు పెద్ద ఎత్తున ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పాల్గొని సబ్బని వెంకట్ సందేశాన్ని తీసుకున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యము ఉండకపోవచ్చు అని, అసలు వారు సమస్యల పరిష్కారంపై పోరాడగలరా? నిరుద్యోగులకు సంబంధించిన నోటిఫికేషన్ల అభివృద్ధి తదితర విషయాలపై బలంగా నిలబలగలరా? అంశాలపై ప్రశ్నలు సంధించినట్టుగా సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు సబ్బని వెంకట్ టెన్షన్ కుట్టుకుందనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. దీంతోపాటు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరికి ఓటు వేయాలని విషయంలో.. సబ్బని వెంకట్



కోడ్ లాంగ్వేజ్ లో సందేశం పంపిస్తారా? ఒకవేళ పంపితే అది ఏ మేరకు ఎవరి పేరు ప్రభావితం చూపుతుంది? అనేది చర్చనీయాశంగా మారింది. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు తెలుపాలనే విధంగా సభని వెంకట్ చివరకు సందేశం ఇస్తారా అనే చర్చ కూడా జరుగుతూ ఉండడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టుగా.. రాజకీయ వర్గాల్లో టాప్ నడుస్తోంది. మొత్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూస రాజకీయానికి చెక్ పెట్టేలా సభను వెంకట్ వ్యూహం ఉంటుందనేది వారి అనుచరు ద్వారా తెలుస్తోంది.

# సంత్ సేవాలాల్ జయంతినీ ఘనంగా నిర్వహిద్దాం

### స్థల పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి,ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ (286) జయంతి వేడుకలు,మహా భోగ్ భండారో కార్యక్రమమును ఈనెల 28వ తారీకు శుక్రవారం పురస్కరించుకొని స్థల పరిశీలనలో భాగంగా హుజూర్నగర్ కేంద్రంలో టౌన్ హాల్ ను నిర్వాహకులు కార్యక్రమ కన్వీనర్ బానోతు తులసీరామ్ నాయక్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ 28వ తారీకు నాడు జరిగే కార్యక్రమమును గిరిజన లంబాడ సోదరులు అందరూ ఏకమై, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున కానీ,వీని ఎరుగని రీతిలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కన్వీనర్ బానోతు తులసి రామ్ నాయక్, కో కన్వీనర్ సైదులు ,మాజీ సర్పంచ్ వీటి నాయక్, భాస్కర్ నాయక్,అడ్వకేట్ ఇస్లావత్ బాలాజీ,మూడ్ నాగేశ్వర్రావు, సురేష్ ఏ జి పి, భూక్యా చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ రవి, బలరాం,శంకర్ నాయక్,గోవిందు, నాగరాజు, యూత్ అధ్యక్షులు మేఘా, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి ట్రాలీ ఆటోలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ ఫిబ్రవరి 25తెలంగాణ పత్రిక దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుంచి మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యాలు తాగు నీటి ఆటోలను ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. భక్తుల శ్రేయస్సే ప్రధానంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తాగునీటి ఆటోలను పలు ప్రధాన కూడల్లలో ఏర్పాటు చేయనున్నారు.



## వేములవాడ: జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ ఫిబ్రవరి 25 తెలంగాణ దినపత్రిక:మహాశివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడలో ఆలయ అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ సిబ్బందితో కలిసి జాతర ఏర్పాట్లు, భద్రత చర్యలను పరిశీలించారు. జాతర సమయంలో పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పోలీస్ అధికారులను ఆదేశించారు.




## సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా జిల్లా పోలీసులు రికవరీ చేసిన 170 మొబైల్ ఫోన్లను.బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక ) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు,సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు %జజు×=% పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్,నవీన్,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ

# కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సిరిసిల్ల, ఫిబ్రవరి25, (తెలంగాణ పత్రిక)పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లకు సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ నెల 27 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ సామాగ్రిని పంపిణి చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో త్రాగునీటి వసతి, భోజన వసతి కల్పించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో వారికి కేటాయించిన వాహనాలలో పోలింగ్



స్టేషన్లకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరిశీలనలో ఆర్డీఓ లు రాధాభాయి, రాజేశ్వర్, తహశీల్దార్లు ఉమారాణి, మహేష్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## కిరాణం షాపులో అక్రమ రేషన్

# బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 25 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ఒక కిరాణా షాపులో అక్రమంగా నిర్వహించిన పిడిఎస్ బియ్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు కైలాస శ్రీనివాస్ అనే వ్యక్తి కిరాణం షాపులో ఒక్క క్వింటాల్ 800 కిలోల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.**

కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమావేశం మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసుల పురోగతిపై వివిధ పోలీస్ అధికారులతో పోలీస్ స్టేషన్ ల వారీగా అడిగి తగిన సలహాలు ఇచ్చారు. వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరతగతిగా అమలు పరచాలని నిందితులు దొరకని వారికి సంబంధించిన జామిన్ దార్లకు నోటీసులు ఇచ్చి కోర్టుకు పిలిపించాలని సూచించారు. కేసులలో సాక్ష్యం షెడ్యూల్ ఇచ్చిన కేసులలో కేసు ప్రాపర్టీని షెడ్యూల్ ప్రారంభించక ముందే కోర్టులో నమోదు /డిపాజిట్ చేయవలసి ఉంటుందని, రిపోర్టు వచ్చిన తదుపరి మాత్రమే అటు రిపోర్టుతో పాటు ఛార్జిషీట్ లు దాఖలు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు స్టేషన్ల వారీగా చార్జీషీట్లు నెలలో మొదటి వారం నుండి దాఖలు చేయాలని ఆఖరి వారంలో దాఖలు చేస్తే అదే నెలలో వెరిఫికేషన్ కు సమయం సరిపోదని తెలిపారు.ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కోర్టులో కట్టుబడి కట్టే అకౌంట్ ఆఫీసర్ రూము, చాంబర్,నూతన కోర్టులను వారంలో పూర్తి చేయాలని, మణుగూరు కోర్టు రేనివేషన్,కోర్టు కాంపౌండ్,



రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 8న జరగనున్న జాతీయ లోకాదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి,న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ కొత్తగూడెం డిఎస్పి ఎండి. అబ్దుల్ రెహమాన్ ఇల్లందు మణుగూరు డిఎస్పీలు జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, భద్రాచలం,ఇల్లందు జైలు సూపరింటెండెంట్ లు,, ఎస్సైలు కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్ (తాసిల్దార్) శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు పిసిలు, నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్లు వీరబాబు అబ్దుల్ ఘని తదితరులు హాజరయ్యారు.

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం: ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ ఫిబ్రవరి 25 తెలంగాణ దినపత్రిక రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మహాశివత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర దేవస్థానంలో అన్నదాన సత్రం, రాజన్న జల ప్రసాదాన్ని పరిశీలించారు. అన్నదాన సత్రంలో వంట గది పరిశీలించారు. భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం కూరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. జల ప్రసాదం వద్ద ఓపెన్ డ్రైన్ను పూడ్చాలని సూచించారు.

# విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలి

### - జిల్లా కలెక్టర్ హనుమంతరావు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)** ఫిబ్రవరి 25విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్ నందు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు.విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాళ్ళనారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తలిదండ్రుల, జిల్లా యంత్రాంగం సమక్షంలో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు.తదుపరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, ఒక మంచి స్థాయికి ఎదగాలంటే మంచిగా చదివి జీవితంలో తలిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలన్నారు . పరీక్షలు దగ్గరకు వస్తున్నందున కష్టపడి పొడితత్వముతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య,సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి, జేపీసీ చైర్మన్ ఎం ఉపేందర్ రెడ్డి,ఏఎస్ డబ్ల్యూఓ తారాబాయి,ఇంపాక్ట్ మోటివేషనల్ టీం,హెచ్ డబ్ల్యూ ఓ ప్రెసిడెంట్ ఇమాన్యూల్,సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు ఆనంద్, విజయశాంతి,రమాదేవి, సునీల్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



**కామారెడ్డి , ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది** )ఇంటర్మీడియట్, పదవతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5 నుండి 25 మార్చి వరకు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 38 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామని, 8743 మంది మొదటి సంవత్సరం, 9726 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు రాయవలసి వుంటుందని తెలిపారు. ఇందుకు 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సీటింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 6127 మంది బాలురు, 6452 మంది బాలికలు పాల్గొన నున్నారనీ తెలిపారు. 16 వొకేషనల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగి దాని తెలిపారు. ఐదుగురు రూట్ అధికారులు, 22 మంది కస్టోడియన్స్, 22 జాయింట్ కస్టోడయన్స్, 11 మంది సి సెంటర్ కస్టోడయాన్స్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 12 సీటింగ్ స్క్వాడ్, 698 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుండి పరీక్షల సమయానికి కేంద్రానికి చేరుకునేందుకు ఆయా సమయానికి బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం లను అవసరమైన మందులతో నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రతీ రోజు నిర్వహించాలని మున్సిఎల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను %దీపూూ% సిస్టమ్ ప్రకారం పోస్టాఫీసు లలో స్వీకరించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా విద్య శాఖాధికారి రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, ట్రెజరీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అహం విడిస్తే అంతా శివోహమే

### శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ...



**కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 25.**నేను, నాది, నా వల్లే అనే అహం భావన విడిచిపెట్టి మనస్ఫూర్తిగా రుద్ర ధ్యానం చేస్తే అంతా శివోహమేనని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీలింగ మహాపురాణ సప్తాహం ముగింపు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజుల ఆధ్వర్యంలో గురువందనం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రవచనం చెప్పిన మహేశ్వర శర్మను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ముగింపులో భాగంగా మహేశ్వరశర్మ మాట్లాడుతూ దక్ష ప్రజాపతి యజ్ఞం తలపెట్టి శివున్ని అవమానించాలని చెడు ఆలోచనతో నష్టపోయిన కథను వివరించారు. ఎవరైతే ఆ పరమేశ్వరునికి వ్యతిరేకంగా ఆలోచిస్తారో, వ్యవహరిస్తారో వారికి ఓటమి తథ్యమన్నారు. రుద్రుని నమ్ముకున్న వారికి అంత శుభమే జరుగుతుందని, అందుకే ఐశ్వర్యాన్ని, శుభాన్నిచ్చే ఈశ్వరున్ని శంకరుడని పిలుస్తున్నామని వివరించారు. కోరుట్ల సనాతన ధర్మ ప్రచార సమితి తలపెట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా జూలై 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు 3వ పురాణ ప్రవచన సప్తాహంగా 'శ్రీనారద మహాపురాణం' చెప్పబడుతుందని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో అధ్యక్షులు పాలెపు రామకృష్ణశర్మ నేతృత్వంలో నిర్వహించిన రుద్రాభిషేకంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ లింగానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 12వందల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నీలి కాశీనాథ్, డాక్టర్ గంద్ర దిలీప్ రావు, వొటారి చిన్న రాజన్న, శక్కరి వెంకటేశ్వర్, ఒడ్నాల రామారావు, పొద్దుటూరి జలంధర్, వనపర్తి చంద్రం, మేడి కిషన్, రాచమడుగు శ్రీనివాసరావు, లింగ రాజు, నీలి శ్రీనివాస్, కొత్త వాసు, పల్లెర్ల మహేందర్, కటకం సదాశివ్, రాజేశ్వర్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలంలో 163 (144) సెక్షన్

### గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈనెల 27 తారీకు రోజున ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున గంభీరావుపేట మండల పరిధిలో 163 సెక్షన్ (144 సెక్షన్) నేడు అమల్లోకి వచ్చింది కావున మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎలాంటి గొడవలు చేసుకోకూడదని ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు తమ వెంట సెల్ ఫోన్ గాని అగ్గిపెట్టెలు గాని లైటర్స్ గాని ఇంకు పెన్నులు గాని ఇంకు బాటిల్స్ వాటర్ బాటిల్స్ తీసుకురావద్దని మరియు గంభీరావుపేట జూనియర్ కాలేజీ చుట్టుపక్కల కూడా 163 సెక్షన్ బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ ) అమలులో ఉంటుందని ఎక్కువ గుమి కూడి ఉండరాదని ఎస్సై తెలిపినారు.

# అధైర్య పడొద్దు నేనున్న శివచరణ్



**వట్టి పల్లి, సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 25**మరవెల్లి గ్రామం లో గత కొన్నీ రోజుల నుండి తీవ్ర అనారోగ్య%శీ%తో బాధపడుతున్న నాగళ్ల మొల్లమ్మ ని పరామర్శించి, వైద్య సహాయం అందిస్థానని మరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల శివ శరణ్ హామీ ఇవ్వడం జరిగింది. మరవెల్లి గ్రామం లోని ప్రజలు ఆందోళన చెందవలసిన పనిలేదు ఎప్పుడైనా గ్రామం లోని ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేను ఎల్లవేళలా సహాయం చేయడానికి నేను మా కుటుంబం ఎప్పుడు సిద్ధంగా ఉన్నాను ఎవరికైన ఆరోగ్య పరమైన సమస్యలున్న మా దృష్టికి తీసుకొస్తే ఏ హాస్పటల్ లో అయినా మెరుగైన వైద్యం అందించే విధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లి మెరుగైన చికిత్స అందించే విధంగా చూస్తా

# చత్తీస్గఢ్, ఆంధ్ర నుంచి వచ్చే ఆ లారీలకు ఈ వే బిల్లులు అవసరం లేదా? వ్యాపారం అక్కడ? బిల్లులు ఇక్కడ

### తెలంగాణ బోర్డర్లో సంబంధిత అధికారులు మౌనమేల.ఆ లారీలకు పర్మిషన్ ఎలా




**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏజెన్సీలో, ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే, లారీలు కి బిల్లులు అవసరం లేదా,.చేతిరాత కాగితాలతో బోర్డర్ దాటుతున్న లారీలు, అంతంత మాత్రం చెకింగ్ లకే పరిమితమైన భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చెకింగ్ కేంద్రం, ఒక ప్రైవేట్ కంపెనీ ఇచ్చే కాగితాలను నమ్ముకొని కొన్ని లారీలను అంతంత మాత్రం చెకింగ్ చేసి వదిలేస్తున్న భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రం అధికారులు? ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి ఏ వ్యాపారం జరగాలన్న ఏ లారీలు రావాలన్న కొన్ని పరిమితులు పర్మిషన్లు ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం అది వర్తించటం లేదు,అతి త్వరలో ఆ లారీలు ఏంటి ఎక్కడి నుంచి వస్తున్నాయి ఇది ఎప్పటినుంచి జరుగుతుంది పర్మిషన్లు ఎవరు ఇవ్వాలి, ఎవరు ఇస్తున్నారు,అనేది పూర్తి వివరాలు పూర్తి ఆధారాలతో.

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 25:–** మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్ లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్ లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశు సంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి-నిర్మల్ డీసీసీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 25:–** పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డా. నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీ, మైనార్టీ స్కూళ్లతోపాటు కోర్టులోని న్యాయవాదులతో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారితో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పక్షపాతి అని ఉద్యోగుల శ్రేయస్సుకోసం ఆలోచించే పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 55 వేల ప్రభుత్వాలు భర్తీ చేసినట్లు గుర్తుచేశారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి , న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో 94 ఓట్లు పోల్



**కామారెడ్డి , ఫిబ్రవరి 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం కామారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ కేంద్రంలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 126 మంది దరఖాస్తు చేసుకోగా రెండు రోజుల వ్యవధిలో 94 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 25 రాజాపేట మండలం చల్లూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలను స్వయంగా పరిపాలించుకుని స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయులుగా టి.అక్షయ,ఎంఈఓ గా సాయి శ్రీ, డీఈవోగా అశ్విన్ కుమార్ రెడ్డి, కలెక్టర్ గా ఎం. విశ్వతేజ, ముఖ్యమంత్రిగా సి. హెచ్. అరవింద్, ఎంపీగా దినేష్,విద్యాశాఖ మంత్రిగా ముంతాజ్,లు చక్కగా వ్యవహరించారు. పలువురు ఉపాధ్యాయులుగా,అటెండర్లుగా నాన్ టీచింగ్ స్టాఫ్ గా తమ నైపుణ్యాన్ని చూపారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత మాట్లాడుతూ విద్యార్థులను అభినందించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రాజు, ఏ. సత్తిరెడ్డి,కే.రమేష్,జి. సుశీల టి. వీరభద్రం,కె.నాందేవ్, కే. వరలక్ష్మి, డి. కృష్ణవేణి, ఎ . సారంగపాణి లు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

# గెలుపు బాటలో అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రచారంలో ముందంజ

## ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి విశేష ఆదరణ నిజాయితీగా పనిచేయడం కలిసి వచ్చిన అంశం ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతు అదనపు బలం

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎన్నికల ప్రచారంలో అధ్యాపక, ఉపాధ్యాయుల నుండి విశేష ఆదరణ లభించడంతో గెలుపు బాటలో ముందు ఉన్నట్టుగా తెలుస్తుంది. 2019 ఎన్నికల సందర్భంగా యుటిఎఫ్ నాయకుడిగా మాత్రమే తెలిసిన అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల, అధ్యాపకుల, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం చేసిన కృషి ఫలితంగా నేడు ఉపాధ్యాయ అధ్యాపకులకు బాగా చిరపరిచితులుగా ఉన్నారు. తనకు నియోజకవర్గ అభివృద్ధినిధులుగా ప్రభుత్వం కేటాయించిన మొత్తాన్ని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక వసతులు సౌకర్యాల కల్పనకు కేటాయించడం, తనకు ఎమ్మెల్సీగా లభించిన గౌరవ వేతనాన్ని ఉద్యోగ ఉపాధ్యాయుల పోరాట కార్యక్రమాలకే ఖర్చు చేయడం, రెండు లక్షల కిలోమీటర్లు పైగా తిరిగి నిరంతరం ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను సందర్శిస్తూ నిత్యం ఉపాధ్యాయుల్లో ఉండటం, దానికి తోడు చట్టసభలు జరిగిన అన్ని రోజులు ఒక్కరోజు కూడా గైర్హాజరు కాకుండా శాసనమండలి సమావేశాలకు హాజరు అయి అందివచ్చిన ప్రతి అవకాశాన్ని ప్రతి సందర్భంలోనూ ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో ఉపాధ్యాయులలో అనుకూల దృక్పథాన్ని పెంచింది. గత ప్రభుత్వ హయాంలో సమస్యలను విధాన పరిషత్తులో ప్రస్తావించడంతోపాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. అవకాశం ఇవ్వకపోవడంతో స్వయంగా నల్గొండ నుండి హైదరాబాద్ ప్రగతి భవన్ వరకు నాలుగు రోజులు పాటు పాదయాత్ర నిర్వహించడం ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్సి లో మెరుగైన ఫిట్మెంట్ సాధన కోసం తానే స్వయంగా నిరాహార దీక్షకు కూర్చోవడం, ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు, పీడిత ప్రజలు ఉద్యమాలకు పూనుకున్న సందర్భాల్లో వారి పోరాటాలకు అండగా నిలవడం ఇవన్నీ నర్సిరెడ్డికి కలిసి వచ్చిన అంశాలు గత ఎన్నికల సమయంలో దాదాపు మొదటి రౌండ్ లో నర్సిరెడ్డి విజయం సాధించడానికి అవసరమైన ఓట్లలో 36 ఓట్లు మాత్రమే తక్కువై రెండవ రౌండ్ కౌంట్ చేయాల్సి వచ్చింది. కానీ ఈసారి అదనంగా వారు ప్రత్యేకంగా కృషిచేసిన రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయ, అధ్యాపకుల ఓట్లు గణనీయంగా పెరగటం వారి మద్దతు దాదాపు ఏకపక్షంగా నర్సిరెడ్డికి ఉండటంతో పాటు, ఉన్నత విద్యారంగంలో జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీ కళాశాలల అధ్యాపకుల్లో సానుకూల దృక్పథం పెరగడం అనుకూల అంశం. ప్రత్యర్థులుగా ఒకే సంఘం నుంచి ఎక్కువ మంది పోటీ పడుతూ ఉండటంతో నర్సిరెడ్డి గెలుపు నల్లేరు మీద నడకలా ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత పిఆర్సి సందర్భంగా 30% ఫిట్మెంట్ సాధించడంలో నర్సిరెడ్డి గారు కృషి చేయడంతో పాటు, కాంట్రాక్ట్, తాత్కాలిక ఉద్యోగులందరికీ కూడా 30% పెంపుదల వర్తింప చేయడంలో నర్సిరెడ్డి గారి ప్రత్యేక కృషి ఉంది. టెట్ వివాదం కారణంగా గత దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పాఠశాల విద్యా రంగంలోని ప్రమోషన్లకు నర్సిరెడ్డి గారి కృషితోనే మోక్షం లభించడం, తద్వారా 25వేల మందికి పదోన్నతులు, 45 వేల మంది వరకు బదిలీలు జరగడం, అప్గ్రేడ్ అయిన పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు ప్రమోషన్లు సాధించడంలో వారు చేసిన కృషి ఉపాధ్యాయుల్లో సానుకూలతను పెంచింది. రెసిడెన్షియల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ ఆశ్రమ స్కూల్స్లో బదిలీలు, ప్రమోషన్స్ జరిపించడం, మోడల్ స్కూల్స్, కేజీబీవీ ఉపాధ్యాయులకు బదిలీలు జరిపించడంలో కూడా కృతజ్ఞతలు అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (%ఖుఖీ%) తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (%ూఖీ%) లాంటి 23 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు మద్దతు ప్రకటించడంతో పాటు, నర్సిరెడ్డి గారి గెలుపుకు చేస్తున్న అలుపెరుగని కృషి అదనపు బలంగా ఉంది. ప్రత్యర్థులుగా ఉన్నవారు ఒకే సంఘానికి చెందిన నలుగురు అభ్యర్థులు పోటీ పడుతుండటం దానికి తోడు అదే సంఘం నుంచి ఉపాధ్యాయ సంఘంగా పోటీ చేసి గెలిచినప్పటికీ గెలిచిన తర్వాత అధికార పార్టీలో చేరి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోని వారి చరిత్ర నర్సిరెడ్డి గారికి కలిసొచ్చే అంశంగా ఉంది. బిజెపి ప్రత్యక్షంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొంటున్నప్పటికీ ఉపాధ్యాయులల్లో వారి బలం నామమాత్రంగా ఉండటం, దానికి తోడు ఉపాధ్యాయుల, ఉద్యోగుల ప్రధాన సమస్య అయిన సిపిఎస్ ను పరిష్కరించడానికి ఆ పార్టీ సిద్ధంగా లేకపోవడం, ఇన్కమ్ టాక్స్ కు సంబంధించి ఉద్యోగ ఉపాధ్యాయులనుండి కార్పొరేట్ కన్నా ఎక్కువగా వసూలు చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులను పీడించడం కారణంగా నర్సిరెడ్డి గారు మొదటి రౌండ్ లోనే మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని ఉద్యోగ ఉపాధ్యాయులు భావిస్తున్నారు.

**నర్సిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించండి**

గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ, అధ్యాపకుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నికరంగా పోరాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ , తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, ఉపాధ్యాయ అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.

## శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబైన శ్రీ సీతారామలింగేశ్వర స్వామీ ఆలయం



**తుర్కపల్లి మండలం ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)**తుర్కపల్లి మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థాన కమిటీ వారు శ్రీ సీతారామలింగేశ్వర స్వామీ ఆలయాన్ని ఘనంగా ముస్తాబు చేశారు .మహాశివరాత్రి సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమాలను తెలియజేశారు.బుదవారం ఉదయం 5.30 గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు,రాత్రి 8:00 గంటల నుండి తుర్కపల్లి శ్రీ రామ భక్త భజన మండలి చేత ఆర్కేస్ట్రా నిర్వహించారు. తదుపరి రాత్రి 10:15 నిమిషాలకి శివ పార్వతుల (ఈశ్వర) కళ్యాణం అనంతరం 11.30 గంటలకి శివ పార్వతుల పల్లకి సేవ నిర్వహిస్తారు.రాత్రి లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం జరుపబడును అనీ తెలిపారు.కళ్యాణం లో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవలెనని స్వామీ వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కమిటీ తెలియజేశారు.

## రామంచ ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సతీష్ ఎన్నిక

### - ఉపాధ్యక్షుడిగా వంటకాల రంజిత్ రెడ్డి..

చిగురుమామి,ఫిబ్రవరి25 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామ ట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించినట్లు సంఘం నాయకులు కొండం మహిపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా నమిలికొండ సతీష్,ఉపాధ్యక్షుడిగా వంటకాల రంజిత్ రెడ్డిలు ఎన్నికైనట్లు మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను సైతం ఎన్నుకున్నట్లు వివరించారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న ట్రాక్టర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులకు సతీష్,రంజిత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు. ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యుల సంతోషంలోనే కాకుండా,ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటామని తెలిపారు. గెలుపొందిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడులను కొండం మహిపాల్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





# పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషులను గుర్తించండి

## -తెలంగాణ డీజీపికి రాచాల ఫిర్యాదు

**పెబ్బేరు ఫిబ్రవరి25 ( తెలంగాణ పత్రిక)**ప్రమాదం జరిగి 11 నెలలు కావస్తున్నా నేరస్తులను గుర్తించకుండా పోలీసులు పబ్బం గడుపుతున్నారనిబీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలనితెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ కి బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 01.04.2024న వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు.ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు.ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ మరియు అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, రికార్డులను ధ్వంసం చేయడానికి, బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని,ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లుగా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు.న్యాయాన్ని నిర్ధారించడానికి మరియు సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.జిల్లా సరఫరా అధికారి సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు.అగ్నిప్రమాదానికి ముందు, తరువాత ఆర్థిక జరిగిన



లావాదేవీలు, బీమా క్లెయిమ్లు, స్టాక్ మూవ్మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన, నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్ల దుర్వినియోగం, అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు.మా ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా,న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్,డాక్టర్ అశోక్,ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్,నాయకులు దేవర శివ,చంద్రయ్య,గౌతమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ జాన్ బాబు అంత్యక్రియలకి పాల్గొన్న వేలాది జనం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 25:- క్రైస్తవుల ఆరాధ్య దైవం యేసయ్య బోధనలు వినిపించే పెద్దలు భక్తులకి వారదులుగా ఉంటారని నమ్మకం అందులో భాగంగానే గత 20 సం. ల క్రిందట నిర్మల్ అపోస్తులు జయరాజ్ అయ్యగారి పరిచర్యలో ఈ నెల 24 న మరణించడంతో నిర్మల్ లోని నిస్సి మినిస్ట్రీస్ లో ఫాస్టర్ జాన్ బాబు పార్థివదేహాన్ని ఉంచి ప్రార్థనలు, భక్తులకొరకు చివరి చూపు కోసం ఉంచి మంగళవారం మధ్యాహ్నంతో వేలమంది ప్రార్థనలు-అభిమానుల మధ్య జాన్ బాబు అంత్యక్రియలు ముగిసాయి.



# క్రమ శిక్షణతో కూడిన విద్య అవసరం

## విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతపైన చర్లలో, ప్రతి విద్యార్ధికి క్రమ శిక్షణతో కూడిన విద్య అందించడం ఎంతో అవసరమని వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ అద్యక్షులు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. చర్లకు చెందిన ప్రముఖ వస్త్రవ్యాపారి గాదంశెట్టి నరసింహారావు - ప్రసన్న లక్ష్మి దంపతులు వారి తల్లిదండ్రులు గాదంశెట్టి బాలనర్సింహం - చెంచులక్ష్మి ల జ్ఞాపకార్థం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు మంగళవారం భీరువాను వితరణగా అందచేసారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యార్ధులకు భోజనం, మిఠాయిలు, అరటిపండ్లను అందచేసారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్ధులు దాతలు అందచేసిన సహకారం సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, విద్యద్వారా జీవితాలను సుస్దిరం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్దులు శ్రద్దతో చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలన్నారు. విద్యకు గల ప్రాదాన్యతను గుర్తించి దాతలు అందచేస్తున్న సహకారం మరువ లేనిదన్నారు. నర్సింహారావు -



ప్రసన్నలక్ష్మి దంపతులు ఇటీవల తమ పెద్దల జ్ఞాపకార్ధం రూ. 26 వేల వ్యయంతో బియ్యం, పరుపులు, కిటికీ గ్రిల్స్ అందచేసిన విషయాన్ని గుర్తుచేసారు. మరోమారు విద్యార్ధులపై మమకారంతో బీరువాను అందించడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఆదివాసీ విద్యార్దుల ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాత గాదంశెట్టి నర్సింహారావు, నిలయకమిటి బాద్యులు గొంది శోభన్బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్నకుమారి, విద్యార్దులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలి-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 25:-** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపాలిటీలలో వాణిజ్య, నీటి, వ్యాపార ప్రకటనల పన్నుల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకు పూర్తి చేసిన పన్ను వసూలు వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మొత్తంలో పన్నులు కట్టకుండా ఉన్న వారి జాబితాను సిద్ధం చేసి, అందులోని మొదటి వంద మందికి రెడ్ నోటీసులను జారీ చేయాలన్నారు. ఇప్పటివరకు రెడ్ నోటీసులు జారీ చేసిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాణిజ్య సముదాయాల అద్దెలు వసూలు చేయాలన్నారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్ లు, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# ఓటు అనేది పట్టభద్రులకు వజ్రాయుధం

## దానిని సరైన వ్యక్తిని ఎన్నుకోవడానికి ఉపయోగించండి

### -స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25 (తెలంగాణ పత్రిక)** :ప్రమాదంలో గాయపడిన పట్టభద్రుడు స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు చివరి రోజు మంగళవారం కరీంనగర్ జిల్లాలోని వివిధ కళాశాలలో పాఠశాలల్లోని పట్టభద్రులను కలిసి ఓట్లన్న అభ్యర్థించారు. సమస్యల పట్ల పోరాడే వ్యక్తిత్వం తనదని, ప్రతి ఒక్కరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే, పట్టబదురులకు ఆరు సంవత్సరాల సేవ చేస్తానని, వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తినని పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని డాక్టర్ల పర్యవేక్షణలోనే వీల్ చైర్ లో ఉండి ప్రచారం కొనసాగిస్తున్నానని, ప్రతి ఒకరు తనకు మద్దతు ఇచ్చి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# ముస్తాబైన శివాలయాలు

## -భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోలీసులను సంప్రదించండి.-ఎసిపి శ్రీనివాస్

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 25,తెలంగాణ పత్రిక.**రాజేంద్రనగర్ హైదర్ గూడ చిన్న అనంత గిరి శివాలయంలో నేడు మహాశివరాత్రి సందర్భంగా 50వేలకు పైగా భక్తులు దర్శించుకుంటారని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులందరికీ ముందస్తున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీస్ బందోబస్తు తో పాటు వాహనాలు ఎటువైపు పెట్టుకోవాలని గైడ్ లైన్స్ కూడా ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ తో పాటు ట్రాఫిక్ సిఐ రాజేందర్ గౌడ్,అత్తాపూర్ సిఐ చిన్న అనంతగిరి శివాలయానికి వచ్చి భక్తులకి ఎలాంటి ఇబ్బంది ఉన్నా పోలీసులను సంప్రదించాలని సూచించారు. భక్తుల రద్దీని పురస్కరించుకొని భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. వాహనాలని పార్కింగ్ స్థలంలోనే పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రణవ భక్త సమాజము హైదర్ గూడ అధ్యక్షులు మోంద్ర నర్సింహా , ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ , ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, కోశాధికారి ఎస్. బీ.హరినాథ్ , ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి ,



ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్, మోంద్ర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్ జయానంద్ రెడ్డి, పెంటల సుధాకర్ రెడ్డి,మ్యాడం రాము, సోమారం సురేందర్, ఎల్ వెంకటేష్ సాబాధ ఆనంద్, రావుల జగన్, ఏం రాజు పాల్గొన్నారు.